



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదివారం 29-6-2025 పేజీలు: 18

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం




# అక్రమార్కుల వలలో రెవెన్యూ భూములు

- బుచ్చిరాజుపాలెంలో భారీగా అక్రమ నిర్మాణంపై చర్యలు నిల్
- గోపాలపట్నం రెవెన్యూ అధికారుల చోద్యం
- ఫిర్యాదులు అందినా పట్టించుకోని వైనం
- బ్రోకర్లను వెనకేసికొస్తున్న రెవెన్యూ అధికారులు
- కొందరు అధికారుల తీరుపై తీవ్ర ఆరోపణలు
- ఈ నిర్మాణం ప్లానింగ్‌పై అనేక అనుమానాలు..!
- ఇదే తరహాలో పెందుర్తిలో భారీ భూ కబ్జా

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

కూటమి ప్రభుత్వం లో కబ్జాల జోరు పెరిగింది.గజం భూమి కనిపిస్తే చాలు రాబందుల లా వాలి ప్రభుత్వం భూములు అప్పనంగా మింగేసి కోట్లాది రూపాయలు గడిస్తున్నారు.ఇటీవలే బుచ్చిరాజుపాలెం సర్వే నెంబర్ 2/1 లో అక్రమ నిర్మాణం జోరుగా కొనసాగుతున్న విషయం స్థానిక తహసిల్దార్ సిహెచ్ వి రమేష్ దృష్టికి వెళ్లినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శలు ఇప్పుడు వెల్లువెత్తుతున్నాయి.మొన్న జరిగిన యోగ డే కార్యక్రమం బూచి చూపించి తప్పించుకునే ప్రయత్నం చేశారు.ఎటువంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తూ అక్రమ నిర్మాణదారుడు కి పూర్తి అండదండలు ఇచ్చారనే బహిరంగ ఆరోపణలు వస్తున్నా రెవెన్యూ అధికారులు తమకు ఏమీ సంబంధం లేని విషయంగా వ్యవహరిస్తున్నారు. అక్రమ నిర్మాణం పై వచ్చిన ఫిర్యాదులపై స్పందించి మళ్లీ సర్వే చేయించగా ఆ నిర్మాణం తప్పుడు సర్వే నంబర్ 2/2లో నిర్మాణం చేపడుతున్నట్లు నిర్ధారణ అయింది. అయినప్పటికీ సంబంధిత నిర్మాణదారుడు పై చర్యలు తీసుకోకుండా మీన మేషాలు లెక్కిస్తున్నారు.జిల్లా కలెక్టర్ స్వయంగా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ కు ఆదేశించినా కలెక్టర్ ఆదేశాలను సైతం తుంగలోకి తొక్కారు. టౌన్ సర్వేయర్ అధికారులు,పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు అక్రమ నిర్మాణం చేపడుతున్న వ్యక్తితో లాలూచీపడి ఆ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. తప్పుడు సర్వే నంబర్ తో ప్రభుత్వ బంజర భూముల్లో భారీగా భవనం బహిరంగంగా నిర్మిస్తున్న విషయం తహసిల్దార్ కు ముందే తెలుసు అని కొందరు రెవెన్యూ అధికారులు (తరువాయి 2వ పేజీలో)

# తాగునీటి సరఫరా పునరుద్ధరణ

## జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ వాటర్ సప్లై విభాగం పొరుగు సేవల సిబ్బంది సమ్మె విరమించారు. శుక్రవారం చేపట్టిన సమ్మె శనివారం మధ్యాహ్నం వరకూ కొనసాగింది. జీవీఎంసీ వాటర్ సప్లై విభాగం పొరుగు సేవల సిబ్బంది శుక్రవారం జీతాల పెంచాలని డిమాండ్ చేస్తూ సమ్మెలో పాల్గొన్నారు. దీంతో నగరంలో తాగునీటి సరఫరా సమస్యలు తలెత్తాయి. నగర మేయర్ పీలా శ్రీనివాసరావు అదే రోజు జివిఎంసీ కాంట్రాక్టర్స్ వర్కర్స్ అసోసియేషన్, లేబర్ యూనియన్ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ప్రజలకు తాగునీటి సరఫరా నిరంతరం కొనసాగేందుకు ప్రత్యామ్నాయ చర్యలుగా శుక్రవారం నుంచే 495 వార్డ్ అమినిటీస్ సెక్రటరీలు, వార్డ్ స్పెషల్ ఆఫీసర్లు మరియు ఇంజినీరింగ్ సిబ్బందిని జోనల్ కమిషనర్లు, వార్డ్ కార్పొరేటర్లు సంయుక్త సమన్వయంతో ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తో రంగంలోకి దింపినా ఆశించిన ఫలితాలు రాలేదు. అదనపు కమిషనర్ పర్యవేక్షణలో జివిఎంసి ప్రధాన కార్యాలయం లో గల సిటీ ఆపరేషన్ సెంటర్ వద్ద 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, హెల్ప్‌లైన్ నంబర్ - 0891-2507225 అందుబాటులో ఉంచారు. యూనియన్ ప్రతినిధులతో చర్చల తరువాత వాటర్ సప్లై విభాగం పొరుగు సేవల సిబ్బంది సమ్మెను విరమించుకోవాలని అధికారులు కోరారు. శనివారం మధ్యాహ్నం 12 గంటల (తరువాయి 2వ పేజీలో)

# మాస్టర్ ప్లాన్ అభ్యంతరాలకు గడువు పెంపు

## వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్



(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

వీఎంఆర్‌డీఏ మాస్టర్ ప్లాన్ 2041 రూపొందిస్తున్న నేపథ్యం లో ప్రజా ప్రతినిధులు, ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించేందుకు గడువును జూల్కై 17 వరకూ పెంచుతున్నట్టు వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. మాస్టర్ ప్లాన్ -2041ని పునః సమీక్షించుటకు గత జనవరిలో సూచనలు జారీ చేసి యున్నారు. అందులో భాగంగా మాస్టర్ ప్లాన్ -2041 పై సూచనలు, అభ్యంతరములు, సలహాలను తగు పత్రములతో రాత పూర్వకముగా వెబ్ అప్లికేషన్ ద్వారా గాని, తపాలా ద్వారా గాని, స్వయముగా గాని మెట్రోపాలిటన్ కమిషనం మే 22 నుంచి జూన్ 21వ తేదీలోగా తెలియజేయాలని కోరారు. అయితే తాజాగా మరో 27 దినములు అదనంగా పెంచుతూ జూలై 17వ తేదీలోగా సూచనలు, అభ్యంతరములు, సలహాలను ప్రజల వద్దనుండి సేకరించుటకు పొడిగించడం జరిగిందని తెలిపారు. అనకాపల్లి, ఎలమంచిలి, పాయకరావుపేట తదితర ప్రాంతం వారి సౌలభ్యం కొరకు అనకాపల్లి ఆర్‌డిఓ కార్యాలయము నందు 30 జూన్ 2025, జూల్కై 3, 4 తేదీల్లో పెందుర్తి, (తరువాయి 2వ పేజీలో)

# కేసులో విషయంలో జాప్యం వద్దు..!




- క్రైమ్ రివ్యూలో సీపీ అధికారులకు దిశ నిర్దేశం
- సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల అదుపునకు చర్యలు
- సిబ్బంది సేవలను ప్రోత్సహిస్తూ 121 మందికి రివార్డులు
- సైబర్ క్రైం పనితీరు భేష్
- సీపీ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

నేరాల నియంత్రణకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు.సాంకేతిక పరిజ్ఞానంతో పోలీసు సిబ్బంది నేరాలను నియంత్రించడంలో మరింతగా పని చేయాలని సూచించారు. శనివారం నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి నిర్వహించిన క్రైమ్ రివ్యూ మీటింగ్‌లో గత నెల ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది సేవలను ప్రోత్సహిస్తూ 121 మందికి (తరువాయి 2వ పేజీలో)

# జూలై 3న వైఎస్సార్సీపీ ప్రత్యేక సమావేశం

## శ్రీకాకుళం జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్



**నరసన్నపేట, జూన్ 28, మేజర్ న్యూస్ :** చంద్రబాబు హామీల పతనాన్ని ప్రజలందరికీ వెల్లడించే లక్ష్యంతో వైఎస్సార్సీపీ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించనున్న 'రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' కార్యక్రమంపై ఆలోచనలు, కార్యాచరణ ఖరారు చేసేందుకు వచ్చే నెల 3వ తేదీన శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి ఉత్తరాంధ్ర పార్టీ సమన్వయకర్త కురసాల కన్నబాబు, జిల్లా పరిశీలకులు కుంభ రవిబాబు ముఖ్యఅతిథులుగా హాజరవుతారు. జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ నేతృత్వంలో జరిగే ఈ కార్యక్రమంలో అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలు, మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు, ఇతర ముఖ్యనాయకులు తప్పకుండా హాజరుకావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదు వారాల పాటు చేపట్టనున్న ఈ ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో శ్రీకాకుళం జిల్లాను మోడల్‌గా మార్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు.

# లక్ష్మీనరసింహ స్వామి సేవలో మంత్రి పార్థసారధి



విశాఖపట్నం జూన్ 28, మేజర్ న్యూస్: రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామివారిని శనివారం ఉదయం దర్శించుకున్నారు. ఆయనకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధా, సహాయ కార్య నిర్వహణ అధికారులు ఆనందకుమార్, రమణమూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు, వేద పండితులు నాదస్వర వేదమంత్రాల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా మంత్రి స్వామివారి కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. తదుపరి నాదస్వరలతో వేదమంత్రాల నడుమ బేడా మండపం ప్రదక్షిణ చేసి స్వామివారి అంతరాలయ దర్శనం చేసుకున్నారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం తీసుకున్నారు. ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి ఆనంద్ కుమార్ మంత్రికి స్వామివారి చిత్రపటాన్ని బహూకరించి, ప్రసాదం అందజేశారు.

(మొదటి పేజీ తరువాయి)

## తాగునీటి సరఫరా పునరుద్ధరణ

వరకు 50 శాతం తాగునీటి సరఫరా పునరుద్ధరించబడిరదని, మిగిలిన 50 శాతం సాయంత్రానికి పూర్తిగా పునరుద్ధరించ బడుతుందని, దీనివల్ల శత శాతం తాగునీటి సరఫరా ప్రజలకు అందించినట్లవుతుందని కమిషనర్ పేర్కొన్నారు. వాటర్ సప్లై సిబ్బంది జీతాల పెంపు కోసం కౌన్సిల్ ఇప్పటికే తీర్మానం ఆమోదించిందని, సంబంధిత ఆదేశాల కోసం ప్రతిపాదన ప్రభుత్వం వద్ద సమర్పించబడిరదని, అది ప్రభుత్వ స్థాయిలో ప్రక్రియ పరిశీలనలో ఉందని ఆయన తెలిపారు.

## గడువు పెంపు

గాజువాక నియోజక వర్గాలకు సంబంధించిన అభ్యంతరాలను వీఎంఆర్డీఏ కార్యాలయంలోనూ, 7,8 తేదీల్లో విశాఖ ఉత్తరం, పశ్చిమ, దక్షిణ నియోజక వర్గాలు అభ్యంతరాలను వీఎంఆర్డీఏ కార్యాలయంలోనూ, 10, 11 తేదీల్లో విశాఖ ఈస్టు, భీమిలి నియోజక వర్గాల అభ్యంతరాలను వీఎంఆర్డీఏ కార్యాలయంలో స్వీకరిస్తారు. అలాగే 14, 15 తేదీల్లో ఎస్. కోట, చీపురుపల్లి, విజయనగరం, గజపతినగరం, నెల్లిమర్ల ప్రాంతం వారి సౌలభ్యం కొరకు విజయనగరం కలెక్టర్ వారి కార్యాలయము లో తమ సూచనలు, అభ్యంతరములు, సలహాలను తెలియచేయవచ్చునని వెల్లడిరచారు. 16, 17 తేదీల్లో నేరుగా వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ అభ్యంతరాలను స్వీకరిస్తారని వెల్లడించారు.

## కేసులో విషయంలో జాప్యం వద్దు..!

రివార్డ్ మంజూరు ఆర్డరును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సంక్షేమంతో పాటుగా వారు అందించిన సేవల యందు ప్రతిభను గుర్తిస్తూ, ఉన్నతాధికారుల సమక్షంలో 121 మందికి రివార్డులను అందజేయడం జరిగిందన్నారు. నగర పోలీసు శాఖ నందు హెూంగార్డు నుండి సిఐ స్థాయి అధికారుల వరకూ వారు నిర్వహిస్తున్న విధులకు తగ్గా గుర్తింపు ఇస్తూ,ప్రతి నెలా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి తగు రివార్డులు అందజేసి, వారు సమర్థవంతముగా విధులు నిర్వహిస్తూ తోటి సిబ్బందికి ప్రేరణ ఇస్తూ అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరం మరింత సురక్షితముగా ఉండే దిశగా తగు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తూ నగరం గుండా రవాణా అవు తున్న గంజాయిని సీజ్ చేసిన పలు కేసులలో, చోరీ కాబడిన సొత్తు,ఇతర వస్తువులను రికవరీ చేసి, నిందితులను అరెస్టు చేసిన పలు కేసులలో, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి పేరుమోసిన నేరస్తులను అరెస్టు చేయ డంలో ముఖ్యపాత్ర పోషించిన కేసులో, సైబర్ క్రైమ్ కేసులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 121 మంది, హెూం గార్డు నుండి సీ.ఐ వరకూ గల సిబ్బందికి రివార్డులు మంజూరు చేసి, సిబ్బంది అందరూ ప్రేరణ చెంది మరింత మెరుగ్గా విధులు నిర్వర్తించేలా ఈ క్రైమ్ మీటింగ్ కు నందు నగర పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో రివార్డు మంజూరు ఆర్డరును ఇవ్వడం జరిగిం దన్నారు. అనంతరం అవార్డులు తీసుకున్న సిబ్బంది మాట్లాడుతూ విశాఖ నగరంలో ముందెన్నడూ లేని విధముగా స్వయంగా సిపి తమ ప్రతిభను గుర్తించి, ఉన్నతాధికారుల సమక్షంలో ఈ రివార్డులు అందజేయడం పట్ల సిబ్బంది అందరూ విధులు మరింత సమర్థవంతముగా నిర్వహించడానికి ఇది ఎంతో ప్రేరణగా ఉందని తెలియజేశారు.ఈ సందర్భంగా సిపి డా.శంఖబ్రత బాగ్చికి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# అక్రమార్కుల వలలో రెవెన్యూ భూములు

(మొదటి పేజీ తరువాయి)

బహిరంగంగా చెప్పుకుంటున్నారు. ఫిర్యాదుల మేరకు అక్రమ నిర్మాణాలు జరుగుతున్న భూమిపై మళ్లీ డిజిటల్ సర్వే కూడా నిర్వహించారు. ఆ సర్వేలో కూడా తప్పుడు అనుమతులతో ఆ భవనం నిర్మిస్తున్నట్లు నిర్ధారణ అయింది.గోపాలపట్నంలోని బుచ్చిరాజుపాలెం లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం విషయమై ఎన్నో ఆరోపణలు మరెన్నో ఫిర్యాదులు ఉన్నప్పటికి కూడా కబ్జా చేసిన స్థలంలో అక్రమ నిర్మాణం ఆపకుండానే పనులు పూర్తి చేసే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేపడుతుంటే అధికారులు చోద్యం చూడటం వెనుక పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారినట్లు తెలుస్తోంది. తప్పుడు సర్వే నంబర్లతో అనుమతులు తీసుకొని ప్రభుత్వ బంజరు భూముల్లో భారీ భవనాన్ని నిర్మిస్తున్న వ్యక్తి చాలామందికి ఈ విషయంలో తనకు అనుకూలంగా వ్యవహరించాలని భారీగా ముడుపులు ఇచ్చినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే తాసిల్దార్ ప్రభుత్వ బంజర భూముల్లో నిర్మిస్తున్న ఈ భవనం పై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఒక్క తహసిల్దార్ మీద మాత్రమే కాకుండా కింద స్థాయి సిబ్బందిపై కూడా పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. ఈ భవన నిర్మాణ విషయంలో కొందరు రాజకీయ నాయకులు మరికొందరు మీడియా ప్రముఖులు కలుగజేసుకొని నిర్మాణదారుడు నుంచి భారీగా లంచం రూపంలో ముడుపులు తీసుకున్నట్లు బహిరంగంగా పలువురు మాట్లాడుకుంటున్నారు. అటు మీడియా అలాగే ఇటు రాజకీయ నేతలు మరోపక్క రెవెన్యూ అధికారులు అనుకూలంగా ఉండటంతో ప్రభుత్వ బంజరు భూమిని అప్పనంగా కాజేసి తప్పుడు సర్వే నంబర్ తో భారీ ఎత్తున భవనాన్ని నిర్మిస్తున్నారు. దొంగ సర్వే నంబర్లతో ప్రభుత్వ బంజరు భూమిని కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వ్యక్తిపై గతంలో పలు ఆరోపణలు ఉన్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి.

**చర్యలు తీసుకోవాలి..**

బుచ్చి రాజుపాలెం లో తప్పుడు సర్వే నంబర్ తో భారీ భవనాన్ని నిర్మిస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని వారిపై కేసులు నమోదు చేసి వారి అరెస్టు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంలో కబ్జాదారుడుకి అనుకూలంగా వ్యవహరించిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని చెబుతున్నారు. ముఖ్యంగా రెవెన్యూ డిపార్ట్మెంట్ ఈ వ్యవహారంపై ప్రేక్షక పాత్ర పోషిస్తూ ఎటువంటి చర్యలు తీసుకోకుండా మెతక వైఖరి ప్రదర్శించడంపై భారీ ఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అలాగే జిల్లా యంత్రాంగం ఈ వ్యవహారంపై స్పందించి కబ్జాదారుడుకు అనుకూలంగా వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులపై సరైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### పెందుర్తి సర్వే నెంబర్ 164లో

## ప్రభుత్వ భూమి కబ్జా

పెందుర్తి రెవెన్యూ డివిజన్ లో ప్రభుత్వ భూములు అప్పనంగా సొంత ఆస్తులలా అమ్మకాలు చేసేస్తున్నారు.నకిలి పట్టాల తో సర్కార్ భూముల కే శఠగోపం పెట్టేస్తున్నారు.నకిలీ పట్టాలు చూపించి ప్రభు త్వ భూముల్లో దర్జాగా కబ్జాలు చేసి అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు.ఇంత జరుగుతున్న పెందుర్తి తహశీల్దార్ చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు. 97వార్డు, 295 సచివాలయం, జోగులమ్మ బస్ స్టాప్ సమీపంలో రెండు రోజుల వ్యవధిలో రెండు షెడ్లు అక్రమంగా వెలిశాయి. ఎటువంటి అనుమతుల లేనప్పటికీ అక్రమ నిర్మాణ పూర్తి చేశారు.దీనిపై స్థానికులు అధికారుల పనితీరు పై నివ్వెర పోతున్నారు.రెవెన్యూ, జీవీఎంసీ అధికారుల అవినీతి పనితీరు పై నేడు విమర్శలు కు వేదికగా మారింది. ఈ నిర్మాణల పై చోటా మోటా నాయకులు రాజు ,మంత్రి పేరు చెప్పుకొని అక్రమ నిర్మాణాలు ఏడా పెడా నిర్మిస్తున్నారు. కూటమి ప్రభుత్వం నాయకుల పెరుచెప్పుకొని దర్జాగా నిర్మాణాలు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.

# కార్యదర్శుల పని భారం తగ్గించాలి.!

- కార్యదర్శులపై కమిషనర్ చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి.!
- కలెక్టరేట్ వద్ద నిరసన ర్యాలీ చేసిన మండల కార్యదర్శులు.!



మెరకముడిదాం, జూన్ 28, మేజర్ న్యూస్: పంచాయితీల కార్యదర్శులపై అదనపు పని భారం మోపడం వలన సమస్యలతో సతమతమవు తున్నామని పంచాయతీ కార్యదర్శులకు విముక్తి కలిగించాలని మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం శనివారం జిల్లా కలెక్టరేట్ వద్ద శాంతి యుత నిరసన ర్యాలీ నిర్వహించింది. ఈ సందర్భంగా సామూహిక సెలవులు పెట్టేందుకు నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ పంచాయితీ కార్యదర్శుల సమాఖ్య వారి ఆదేశాల మేరకు మెరకముడిదాం మండల కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో మండలంలో గల కార్యదర్శులు తమ సమస్యలను మేము రాండం రూపంలో జిల్లా కలెక్టర్ వారికి ఏకరువు పెట్టారు. ఇటీవల ప్రిన్సిపల్ సెక్రెటరీ, పంచాయతీరాజ్ కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ లో చెప్పిన చెత్త సేకరణ, క్లోరినేషన్, చెత్త సేకరణ చేసేటప్పుడు ఉదయం 6 గంటలకు కార్యదర్శులు ఇంటింటికి వెళ్లి నోట్ క్యాబ్ ఫోటోలు దిగాలన్న ఆదేశాలును కార్యదర్శులు పెనుభారంగా భావిస్తున్నామన్నారు. ఈ సందర్భంలో కార్యదర్శులను మోసపూరిత మైన వారిగా, నిజాయితీ లేని వారిగా చేస్తున్న పంచాయతీరాజ్ కమిషనర్ వ్యాఖ్యలు కార్యదర్శుల మనోభావాలను దెబ్బతీసే విధంగానూ, మానవ హక్కులకు మంట కలిపే విధంగా ఉన్నాయని దీంతో కార్యదర్శుల మనోభావాలను దెబ్బ తింటున్నాయని ఆందోళనలో కార్యక్రమం చేపట్టారు.

ఇదిలా ఉండగా పంచాయతీరాజ్ కమిషనర్ ఆధ్వర్యంలో ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకొని పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శులు పనిచేసినట్లు తెలిపారు. రాష్ట్రమంతా ఒకేరోజు గ్రామ సభలు పెట్టి గిన్నిస్ బుక్ రికార్డు సాధించామన్నారు. అలాగే యోగాంధ్ర కార్యక్రమాలను విజయవంతం చేసి మన రాష్ట్రం వరల్డ్ రికార్డు సృష్టించేలా చేయుటలో కార్యదర్శులలో పాత్ర ఎంతైనా ఉందని అన్నారు. 50 నుండి 100 కిలోమీటర్ల పరిధిలో కార్యదర్శులు నివాస ఉంటున్నారన్న పంచాయతీరాజ్ కమిషనర్ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా కోరారు. అధిక పని వారం, పంచాయతీలు ప్రమోషన్లు, పంచాయతీలే ముద్దు డి డి ఓ బాధ్యత వద్దు, బిఎల్ఓ రద్దు వంటి నినాదాలతో ధర్నా కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వానికి తమ నిరసనను వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ మీసాల స్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ మురళి కృష్ణ, పి. రాంబాబు ఆధ్వర్యంలో సుమారు 500 మంది కార్యదర్శి జిల్లా కలెక్టరేట్ వద్ద శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం మానవహారమును నిర్వహించి జిల్లా కలెక్టర్ వారికి జిల్లా పంచాయతీ అధికారి వారికి వినతి పత్రాలు సమర్పించారు.

సూర్య






## బి ఎన్ రోడ్డు గుంతలు యుద్ధ ప్రాతిపదికన పుడ్చాలి

### ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ రాజు



**రావికమతం, జూన్ 28, మేజర్‌న్యూస్:** నిండుగొండ నుంచి వెంకన్నపాలెం వరకు ఉన్న బి ఎన్ రోడ్డు లో ఏర్పడ్డ భారీ గుంతలను తక్షణం పుడ్చాలని ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు ఆర్ అండ్ బి అధికారులకు ఫోనులో ఆదేశించారు. శనివారం ఆయన మేడివాడలోని రోడ్డుపై ఏర్పడ్డ భారీ గుంతలను పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు జాప్యం అవుతున్నాయని ఇటీవల ఆర్ అండ్ బి మంత్రి జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. వర్షాకాలం అయినందున ఈ రహదారిలో ఏర్పడ్డ గుంతలు ప్రమాదాలకు నిలయంగా మారినందున తాత్కాలికంగా క్వారీ రబ్బిష్ తో గుంతలను పుడ్చాలని కోరేమన్నారు . ఈ విషయాన్ని ఆర్ అండ్ బి సూపర్డెంట్ ఇంజనీర్ సుధాకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విద్యాసాగర్ లకు ఫోన్లో తెలియజేశారు . బుధవారం కాంట్రాక్టర్ తో కలిసి రోడ్డుపై ఏర్పడ్డ భారీ గుంతలను పరిశీలించి వీటిని పూడ్చేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఆర్ అండ్ బి అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు రాజన కొండ నాయుడు, మేడివాడ సూపర్ సర్పంచ్ వజ్రపు వెంకట నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి

## మాజీ ప్రధాని నరసింహారావు

### : ఎమ్మెల్యే కొణతాల




**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 28, మేజర్‌న్యూస్:** తెలుగు జాతి గర్వించదగ్గ మహెూర్నత వ్యక్తి, ఆర్థిక సంస్కరణాల పితామహుడు, భారతదేశ మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతి సందర్బన్ని పురస్కరించుకొని విశాఖ సాహితి అలాగే మల్లంపల్లి సోమశేఖర్ శర్మ చారిత్రక అధ్యయన సంస్థ సంయుక్త ఆదర్వర్యం లో శ్రీ శంకర్ నీలు భాగవతుల చే రచింపబడిన పి. వి. నరసింహారావు- భారత జాతి పునరుజీవ శక్తి పుస్తకాన్ని డాక్టర్ కొచ్చర్లకోట వెంకట సత్యనారాయణమూర్తి చే ఆంగ్లం లోకి అనువదించిన పి వి నరసింహారావు దేశం కోసం కు చేసిన పనులపై ఆంగ్లంలో రాసిన పుస్తక ఆవిష్కర్ణ కార్యక్రమానికి విచ్చేసి ఆవిష్కరణ లో పాల్గొని మాజీ మంత్రి , ప్రస్తుత అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సోలబొంగు గ్రామానికి రోడ్డు, పాఠశాల మంజూరు

- అల్లూరి జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలిపిన గిరిజనులు
- గ్రామాన్ని సందర్శించిన ట్రైబల్ వెల్ఫేర్ విద్యాశాఖ అధికారులు
- వీరభద్రపేట నుంచి సోలబొంగు గ్రామానికి రోడ్డు పనులు ప్రారంభం
- ఆనందంలో సోలబొంగు గిరిజనులు



**దేవరాపల్లి, జూన్ 28 మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం పినకోట పంచాయతీ సోలబొంగు ఆదివాసి గిరిజన గ్రామంలో 16 కుటుంబాలు (నూక దొర తెగ)కు చెందిన 76 మంది నివసిస్తున్నారు. అందులో 12 మంది పిల్లలు చదువు కోసం రెండు కిలోమీటర్లు నడుచుకుంటూ మూడు కిలోమీటర్ల రైవాడ జలాశయంలో బోటు ఎక్కి తామరబ్బా ఎంపీపీ స్కూల్ వెళ్తున్నారు. గిరిజన పిల్లలు ఇబ్బందులపై కష్టాలపై మీడియాలో ప్రధాన వార్తలును వారం రోజులగా ప్రచురించడంతో జిల్లా కలెక్టర్ స్పందిస్తూ అరుకు ట్రైబల్ వెల్ఫేర్ ఈ.ఈ వేణుగోపాల్, అల్లూరి జిల్లా సర్వ శిక్ష అభియాన్ అదనపు జిల్లా ప్రాజక్ట్ కో ఆర్డినేటర్ డా ఆర్ స్వామినాయుడు. అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు, దేవరాపల్లి అనంతగిరి ఎంఈఓలు ఉషారాణి, ఉమ డిటిడబ్ల్యుఓ శనివారం గ్రామాన్ని సందర్శించారు. వీరికి గిరిజనులు పూలమాలతో దింషా నృత్యంతో స్వాగతం పలికి పూలదండలు వేసి.



అధికారులను సత్కరించారు. ఈ సందర్భంగా అరకు ట్రైబల్ ఈ.ఈ వేణుగోపాలరావు వీరభద్రపేట నుండి సోల బొంగు గ్రామం వరకు మూడు కోట్ల రూపాయలతో గ్రావెల్ రోడ్డు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. రోడ్డు పనులు స్థానిక గ్రామ పెద్దలు డిప్పల దేముడు కొబ్బరికాయ కొట్టి రోడ్డు పనులు ప్రారంభించారు. అనంతరం సర్వ శిక్ష అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ స్వామి నాయుడు మాట్లాడుతూ సోల బొంగు గ్రామానికి ఒక ప్రత్యేకమైన పాఠశాలను ఏర్పాటు చేసి వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారని అన్నారు. తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశం ప్రకారంగా సోలబొంగు గ్రామస్తులతో మాట్లాడి గ్రామంలో ఒక విద్యా వాలంటీర్ ని ఏర్పాటు చేశారు. 3.4.5 తరగతి చదువుతున్న . ఐదురు పిల్లల్ని పినకోట ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ జాయినింగ్ చేయాలని స్థానిక ఎంఈఓకి ఆదేశించారు. పిల్లలకి బట్టలు, పుస్తకాలు, కంచాలు అన్ని సౌకర్యాలు సమకూర్చిస్తామని చెప్పారు. దీనితో గిరిజనులు ఆనందంగా దింసా నిత్యం చేసుకుంటూ సంబరాలు చేసుకున్నారు. జాతీయ మీడియాలో వచ్చిన కథనాలు. స్థానిక మీడియాలో చేసినటువంటి కృషి వల్ల మా గ్రామానికి కొత్త వెలుగులు వచ్చాయని. నేటికీ సంపూర్ణమైన స్వతంత్రం వచ్చినట్టుగా మేము సంబరాలు చేసుకున్నామని తెలిపారు. జ్వరం వచ్చిన మూడు కిలోమీటర్ల బోటు మీద వెళ్లి అక్కడ నుంచి డోలి కట్టే పరిస్థితి మాది. మా పిల్లలు ఎప్పుడూ ఏమి జరుగుతాయని బతుకుతున్న పరిస్థితి. ఇటువంటి పరిస్థితి లో మాకు మంచి చేసి మా జీవితాల్లో వెలుగులు నింపారని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం స్థానిక సర్పంచ్ గణేష్. గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు 5వ షెడ్యూల్ సాధన కమిటీ కె. గోవిందరావు. స్థానిక గిరిజన సంఘం నాయకులు నందోలి రాజారావు, గెమ్మిలా నేలమ్మ, గమ్మిలి సత్యం, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం పురపాలక సంఘం

## అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

### గత ప్రభుత్వం మెయిన్ రోడ్డు విస్తరణలో కోటి రూపాయల కుంభకోణం- కొత్త టాక్టర్ నడిపిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, జూన్ 28, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తామని రాబోయే ఐదేళ్లలో మున్సిపాలిటీనీ అభివృద్ధి పథంలో నిలబెడతామని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. నర్సీపట్నం తహశీల్దారు కార్యాలయం వద్ద రూ. 82 లక్షలతో కొనుగోలు చేసిన ఆధునిక చెత్త వాహనం, ట్రాక్టర్లను స్పీకర్ అయ్యన్న ప్రారంభించారు. ట్రాక్టర్ నడిపే అనుభవం ఉండడంతో కొత్త ట్రాక్టర్లను స్వయంగా నడిపి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో నర్సీపట్నం మున్సిపాలిటీ 65 వేల జనాభాతో రెండో స్థానంలో ఉందని చెప్పారు. పంచాయతీ నుంచి మున్సిపాల్టీగా మారినప్పటికీ చెత్త నిర్మూలనకు అవసరమైన సదుపాయాలు అప్పటివరకు




అందుబాటులోకి రాలేదని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో నిధులను అనవసర పనులకు వాడుతూ, అవినీతికి పాల్పడిన విషయాలను స్పీకర్ వివరించారు. తహశీల్దారు కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు చేపట్టిన కాలువ పనుల్లో జరిగిన అవినీతిపై విజిలెన్స్ విచారణ కోరగా కోటి రూపాయల అవినీతి బయటపడిందని, సంబంధిత కాంట్రాక్టర్ వద్ద నుంచి రికవరీ చేయాలని ఆదేశించగా ఇంకా పూర్తవలసి ఉందన్నారు. ప్రస్తుతం పెద్దాపురం మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన జంపా సురేంద్రను నర్సీపట్నానికి తీసుకువచ్చి ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. ఉత్తరవాహనిలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేసి చెత్తను తరలించే చర్యలు తీసుకున్నట్లు వివరించారు. జిందాల్ సంస్థకు ఇప్పటివరకు 400 టన్నుల చెత్తను తరలించామని, ఆ సంస్థ విద్యుత్ తయారీలో దీనిని వినియోగిస్తుందని తెలిపారు. తాజాగా రూ. 52 లక్షలతో కొత్త చెత్త వాహనం, రూ. 30 లక్షలతో రెండు ట్రాక్టర్లు, రూ. 8 లక్షలతో తోపుడు బండ్లు, డస్ట్‌బిన్‌లు కొనుగోలు చేసినట్టు తెలిపారు. కాలువల్లో చెత్త తొలగింపుకు జేసీబీ కొనుగోలు చేయనున్నట్లు చెప్పారు. టీడీపీ అధికారంలోకి వచ్చినప్పుడు 60 శాతం వీధి లైట్లు పనిచేయని స్థితిలో ఉండగా, ఇప్పటి వరకు 1,750 వీధి లైట్లు ఏర్పాటు చేశామని వివరించారు. ప్రస్తుతం డంపింగ్ యార్డులో ఉన్న 6,300 టన్నుల చెత్తను జిందాల్‌కు పంపించే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. తాగునీటి సమస్యపై స్పందించిన స్పీకర్ గారు, గతంలో మంజూరు అయిన 142 కోట్ల ప్రాజెక్టు నిర్లక్ష్యం చెందిన నేపథ్యంలో, సీఎం చంద్రబాబు గారి సహకారంతో రూ. 166 కోట్లతో ప్రాజెక్టును కొనసాగించేందుకు ప్రతిపాదనలు మంజూరు చేయించామని తెలిపారు. రెండు సంవత్సరాల్లో ఈ పనులు పూర్తిచేయనున్నట్లు చెప్పారు. మినరల్ గ్రాంట్, 15వ ఆర్థిక సంఘ నిధులు, వుడా నిధులతో కలిపి ఏడాదిలోనే రూ. 14.11 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఇదే సమయంలో గత వైసీపీ పాలకులు మున్సిపాలిటీకి ఎంత నిధులు తీసుకువచ్చారో ప్రజలకు సమాధానం చెప్పాలని స్పష్టంచేశారు. విద్యుత్ లేని సమయంలో 20 సెంటర్లలో సోలార్ లైట్లు ఏర్పాటు చేస్తున్నామని, నర్సీపట్నం మున్సిపాలిటీలో ఉన్న ఏడు స్మశానాలను అభివృద్ధి చేశామని, మిగిలినవాటిని త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, మున్సిపల్ చైర్మన్ బోడపాటి సుబ్బలక్ష్మి, ఆర్డీవో వివి రమణ, ఎమ్మార్వో రామారావు, మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి రమణ వార్డ్ కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరిహారం అందజేసిన ఎమ్మెల్యే మాధవి



**పూసపాటిరేగ, జూన్ 23, మేజర్ న్యూస్:** ఇటీవల అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనుల్లో పూసపాటి రేగ శివారు గ్రామమైన గొల్లపేటకు చెందిన చందక సూర్యనారాయణ కుటుంబానికి కే పి సి సంస్థ ప్రకటించిన లక్షల పరిహారం చెక్కును ఎమ్మెల్యే లోకం నాగ మాధవి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి శనివారం అందజేశారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో సూర్యనారాయణ శ్రామికుడిగా పని చేస్తున్న సమయంలో మూర్ఛ రోగంతో అపస్మార్క స్థితిలో జారుకొని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. ఈ విషయమై బాధ్యత కుటుంబ సభ్యులతో కలిసి పరిహారం అందించాలంటూ జనసేన నాయకుడు మహంతి శివ సంస్థాన్ నిర్వాహకులను డిమాండ్ చేశారు. అయినప్పటికీ హైదరాబాద్ చెందిన కెపిసి సంస్థ స్పందించకపోవడంతో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి దృష్టికి మహంతి శివ తీసుకువెళ్లారు. దీనితో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి సంస్థ నిర్వాహకులతో చర్చలు జరిపారు. సంస్థ నిర్వాహకులు లక్షల పరిహారంతో పాటు, బాధ్యత కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించేందుకు సమ్మతించారు. అందులో భాగంగా సంస్థ నిర్వాహకులు లక్షల పరిహారం చెక్కును జారీ చేయడంతో ఆ చెక్కు ను ఎమ్మెల్యే లోకో నాగ మాధవి చేతులమీదుగా బాధిత కుటుంబానికి జనసేన నాయకుడు మహంతి శివ సమక్షంలో అందజేయడంతో బాధిత కుటుంబం ఒకింత సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## నీటి పైప్‌లైన్ మరమ్మతులు పూర్తి



**బాడంగి, జూన్ 28, మేజర్ న్యూస్:** పూడివలస జంక్షన్ నుండి బాడంగి వరకు ఉన్న 250 మిల్లీమీటర్ల వ్యాసం కలిగిన హెచ్ డి పి ఈ నీటి పైప్‌లైన్ (6 కెజి/సిఎమ్) లో రెండు గ్రామాల మధ్యలో లీకేజ్ ఏర్పడింది. దీనివల్ల వాటర్‌సప్లై వ్యవస్థలో అంతరాయం ఏర్పడకుండా సమస్య ఏర్పడిన వెంటనే రెండు మండలాలకు చెందిన గ్రామీణ త్రాగునీటి సరఫరా విభాగం కాంట్రాక్టర్ ప్రముఖ సివిల్ ఇంజనీర్ పోల మహేశ్వర రావు వెంటనే స్పందించారు. శనివారం సాయంత్రం నాటికి పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టి, లీకేజును పూర్తిగా సరిచేశారు. ఫలితంగా గ్రామానికి మళ్లీ సాధారణంగా నీటి సరఫరా కొనసాగుతున్నదని ఆయన తెలిపారు

## జాబ్ మేళాకు విశేష స్పందన



**బొబ్బిలి, జూన్ 28, మేజర్ న్యూస్:** స్థానిక ఇందిరాగాంధీ డిగ్రీ కళాశాల నందు శనివారం వివిధ కంపెనీలకు సంబంధించిన జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ జాబ్ మేళాకు 198 మంది హాజరు కాగా వీరిలో 112 మందికి నియమాక పత్రాలను ప్రిన్సిపల్ బలగ అప్పలనాయుడు కు కంపెనీ ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమానికి నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొన్నారు.




## రాచేరువలసలో దర్తి అంబా భావగిరి కార్యక్రమం



**బొబ్బిలి జూన్ 28: మేజర్ న్యూస్:** బొబ్బిలి మండలంలో దిబ్బ గుడ్డి వలస సచివాలయ పరిధిలో రాచెరువు వలస గ్రామంలో ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన దర్తి ఆబా భాగిదరి అభియాన్ కార్యక్రమము శనివారం నిర్వహించడమైనది. అందు స్థానిక ఎంపీడీవో పి. రవికుమార్, మెడికల్ ఆఫీసర్ భరద్వాజ్, స్థానిక ఎంపీటీసీ నాగరాజు,మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ, వైస్ సర్పంచి, వెలుగు ఏపీఎం భాగ్యలక్ష్మి, ఏ పీ ఓ రాజు వివిధ రకాల డిపార్ట్మెంట్లు అధికారులు, సచివాలయం సిబ్బంది, మెడికల్ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది హాజరైనారు. ప్రజలకి అన్ని విషయాలు తెలియపరిచి గ్రామ సభ నిర్వహించడమైనది.

## ఇరు రాష్ట్రాల్లో మీడియా కార్యాలయాలపై దాడిని పవన్ ఖండించాలి: రేగాన




**నెల్లిమర్ల, జూన్ 28, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ మీడియా కార్యాలయాలపై దాడిని ఖండిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కి సొంత రాష్ట్రంలో మీడియా కార్యాలయాలపై దాడులు కనబడ లేదా అని వైసిపి ఎస్సీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు అన్నారు. నెల్లిమర్లలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మీడియా కార్యాలయాలపై తెలంగాణలో జరిగితే ఒక న్యాయం ఆంధ్రలో జరిగితే మరో న్యాయమా అని ప్రశ్నించారు. ఆంధ్రాలో మీడియా కార్యాలయాలపై దాడులు చేసిన వారిపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముందు చర్యలు తీసుకోవాలని హితవు పలికారు.

## పంచాయతీలో చురుగ్గా ప్రత్యేక పారిశుద్ధ్య పనులు



**చీపురుపల్లి జూన్ 28 మేజర్ న్యూస్:** చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, ఉప సర్పంచ్ బెల్లాన శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇప్పలవలస సురేష్ పర్యవేక్షణలో మేజర్ పంచాయతీ పరిధిలోని వంగపల్లిపేట, జి అగ్రహారం, మెట్టకాలనీ, పిల్లపేట, కుమ్మరి కాలనీ, కొత్త అగ్రహారం, విజయ కాలనీ, లెక్చరర్స్ కాలనీ, రామాంజనేయ కాలనీ, ఆంజనేయపురం, విజయనగరం రోడ్డు నుండి రాజాం రోడ్ వరకు, మెయిన్ రోడ్డు ఇరువైపులా ఉన్న పెంట కుప్పలు జెసిబి యంత్రంతో ట్రాక్టర్లతో చెత్తను తరలించే కార్యక్రమం చేపట్టారు. చీపురుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అన్ని ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంకర్లలో బ్లీచింగ్ క్లోరినేషన్, వీధులలో కాలువ పూడికలు అదేవిధంగా చీపురుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఇంటింటికి చెత్త సేకరణ తదితర కార్యక్రమాలు నిత్యం నిర్వహించాలని సురేష్ ఆదేశించారు. కార్యదర్శి వై ఝాన్సీ రాణి, శానిటరీ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, జూనియర్ అసిస్టెంట్ రామ్మోహన్ రావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సత్ఫలితాలు ఇస్తున్న సీసీ కెమెరాలు



**నెల్లిమర్ల, జూన్ 28, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల నగరపంచాయతీ పాటు, రూరల్ మండలంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని ఎస్ఐ బి గణేష్ చెప్పారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సీసీ కెమెరాలు నేరాల నియంత్రణకు దోహదపడడంతో పాటు ప్రమాదాలలో గాయపడిన రక్షిస్తున్నాయని చెప్పారు. ఈనెల 24న రాత్రి 7 గంటల సమయంలో గుషిణి, మల్యాడకు చెందిన ఇద్దరు వ్యక్తులు సతివాడ సమీపంలోని కొత్తబంకు వద్ద బైక్ పై నుంచి జారిపడి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారని చెప్పారు. స్థానికుల సాయంతో ఆసుపత్రిలో చేర్పించారని వెల్లడించారు. సీసీ కెమెరాల ఆధారంతో ఒక ఆటో ఢీకొన్నట్లు నిర్ధారించామని చెప్పారు. దీనిపై నెల్లిమర్ల పోలీసు స్టేషన్ లో హిట్ అండ్ రన్ కేసు నమోదు చేసి ఆటో సీజ్ చేసి డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని కోరారు.

## మహా న్యూస్ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై దాడి అమానుషం : అయ్యలు



**విజయనగరం టౌన్, జూన్ 29, మేజర్ న్యూస్:** హైదరాబాద్ లోని మహా న్యూస్ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై చోటు చేసుకున్న దాడి అమానుషమని జనసేన నేత గురాన అయ్యలు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మహా న్యూస్ ఛానెల్ పై జరిగిన దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. మీడియాలో ప్రసారమయ్యే, ప్రచురితమయ్యే వార్తలు, కథనాలపై అభ్యంతరాలు ఉంటే చట్టప్రకారం పోరాటం చేయాలన్నారు..ఇలా దాడులకు పాల్పడటం సమంజసం కాదన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు.

## గుర్తు తెలియని మహిళ రైలు ప్రమాదంలో మృతి



**బాడంగి, జూన్ 28, మేజర్ న్యూస్:** డొంకినవలస – బొబ్బిలి రైల్వే స్టేషన్ల మధ్య గల గొల్లాది గ్రామం సమీపంలో శనివారం ఉదయం సుమారుగా ఉదయం 9:30 గంటలు ముందు గుర్తు తెలియని ఒక మహిళ రైలు ఢీకొనడం వల్ల లేదా రైలు నుండి జారి పడడం వల్ల తీవ్ర గాయాలతో మృతి చెందారని. మృతురాలికి సుమారు 40 నుండి 45 సంవత్సరాల వయస్సు ఉండవచ్చునని రైల్వే పోలీసులు తెలిపారుఆమె ఎరుపు మరియు పసుపు రంగుల చీర ధరించి ఉన్నారు. మృతదేహం వద్ద ఆమెను గుర్తించేందుకు ఎటువంటి ఆధారాలు లభించలేదు.ప్రస్తుతం ఆమె మృతదేహాన్ని విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ రూమ్‌లో భద్రపరచినారు. మృతురాలిని గుర్తించిన వారు లేదా ఆమె వివరాలు తెలిసిన వారు తక్షణమే బొబ్బిలి జి ఆర్ పి హెడ్ కానిస్టేబుల్ బి.ఈశ్వరరావు (సెల్: 8309901038, 9491813163), లేదా విజయనగరం ఆర్ పి ఎస్ ఎస్ ఐ వి.బాలజీరావు (9490617089) ను సంప్రదించలరు అని రైల్వే పోలీసులు కోరారు




## రంగస్థల కళాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

– శాసనసభ్యులు గొండు. శంకర్



**శ్రీకాకుళం, జూన్ 28, మేజర్‌న్యూస్:** రంగస్థల కళాకారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు. శంకర్ అన్నారు. స్థానిక ఎస్పీ బంగ్లా దారిలోగల శ్రీకాకుళం రంగస్థల కళాకారుల సమాఖ్య నూతన భవనం ప్రారంభవోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే గొండు. శంకర్ ముఖ్య అతిధిగా పాల్గొని నటరాజ చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ శ్రీకాకుళంలో కళాకారులకు కొదవలేదని, జిల్లా నుండి సినీ రంగంలోకి అనేకమంది కళాకారులు జిల్లా నుండి వెళ్లి, సుస్థిర స్థానం సంపాదించారన్నారు. కళాకారులు సమాఖ్య ద్వారా నగరంలో జరిగిన అనేక కార్యక్రమాలలో నేను ఇదివరకు పాల్గొన్నానని, శ్రీకాకుళం రంగస్థల కళాకారుల సమాఖ్యకు అన్నివిధాలా నా సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. టీడీపీ ఉపాధ్యక్షులు పీఎంజే బాబు ఇండోర్ స్టేడియం ఉండాలనే అంశాన్ని పరిశీలించామని, అందుకు ఇదివరకే ప్రణాళిక సిద్ధం చేశామని, త్వరలో కార్యాచరణ జరిగే విధంగా చూస్తానన్నారు. అనంతరం కళాకారుల సమాఖ్య సభ్యులందరూ గొండు.శంకర్ ను దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సచివాలయ సిబ్బంది, రంగస్థల కళాకారుల సమైక్య సభ్యులు ఎల్ రామలింగస్వామి, పన్నాల నరసింహమూర్తి, రామచంద్ర దేవ్, పిఎంజె బాబు, చిట్టి నాగభూషణం, రమణారావు, కవ్వాడీ సుశీల, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను అందించడం కూటమి ప్రభుత్వ లక్ష్యం


– ఎమ్మెల్యే రమణమూర్తి...



**పోలాకి, జూన్ 28, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు .శనివారం పోలాకి మండలం మబగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్టులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని అందులో 2000 పాఠశాల అభివృద్ధికి ఖర్చు చేయడం జరుగుతుందని వివరించారు. విద్యార్థులకు పుస్తకాల బరువు తగ్గించడానికి సెమిస్టర్ విధానంలో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనంలో సన్న బియ్యం వినియోగిస్తున్నామని అన్నారు.ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చిదిద్దుతున్నామని, అర్హత గల ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తారని వివరించిన శాసన సభ్యులు డ్రాపావుట్లను గుర్తించి పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భైరి భాస్కరరావు, కాయ రవి, ధర్మాన అమ్మనాయుడు మరియు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , విద్యార్థులు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రూ.265 కోట్లతో ఉద్దానం ఫేస్ -2 మంచినీటి పథకం

## శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



**పాతపట్నం, జూన్ 28, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గ ప్రజలకు మంచి నీరు అందించేందుకు మరో అడుగు పడింది. నియోజకవర్గంలోని బూరగాం గ్రామంలో రూ.265 కోట్ల వ్యయంతో ఏర్పాటు కానున్న ఉద్దానం పేజీ-2 మంచినీటి పథకానికి శనివారం శంకుస్థాపన జరిగింది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శనివారం ఈ కార్యక్రమంలో పాల్గొని భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "పాతపట్నం ప్రజలు అనేక దశాబ్దాలుగా మంచినీటి కొరతతో బాధపడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో తాగునీటి సమస్య పరిష్కారానికి ఈ ప్రాజెక్టు ప్రధాన పరిష్కారంగా మారనుంది," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, అధికారులు, మండల స్థాయి ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కొత్తూరు కేజీబీవీ అదనపు గదులకు శంకుస్థాపన: మండలంలోని వసప గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో రూ.2 కోట్ల 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అదనపు గదులకు కేంద్రమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "బాలికల విద్యను ప్రోత్సహించేందుకు, నాణ్యత కలిగిన భవన వసతులు కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయి. ఈ గదులు విద్యార్థుల భద్రత, అభ్యాసానికి ఎంతో దోహదపడతాయి" అని పేర్కొన్నారు. ఇక అదే కార్యక్రమంలో భాగంగా పశుసంవర్ధక శాఖ ద్వారా రైతులకు దాణా సబ్సిడీ కింద సహాయాన్ని పంపిణీ చేశారు. నూతనంగా అమలవుతున్న కేంద్ర సబ్సిడీ పథకాల ద్వారా రైతులకు తక్కువ ధరకే పశువుల దాణా అందుబాటులోకి రానుందని మంత్రి తెలిపారు. ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని నేతలు స్పష్టం చేశారు.

## వంశధార కరకట్టలు తక్షణమే నిర్మించండి

### మంత్రికి వినతి పత్రం అందజేసిన నివగాం మాజీ సర్పంచ్ వీరబద్రస్వామి





**కొత్తూరు, జూన్ 28, మేజర్‌న్యూస్:** గతంలో నిలిచి పోయిన వంశధార కరకట్టలని తక్షణమే నిర్మించి వరద ముంపు నుండి పంట పొలాలను కాపాడాలని కొత్తూరు మండలానికి పర్యటన కోసం వచ్చిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కు నివగాం మాజీ సర్పంచ్ నూలు వీర భద్ర స్వామి నివగాం లో వినతిపత్రం అందజేశారు. తెలుగుదేశం ప్రభుత్వం లో కరకట్టలు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని, తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం పనులు నిలిపి వేసిందని ఆయన మంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు. కరకట్టలకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభమయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఉన్నత పాఠశాల విద్యార్థులు కోసం సైకిల్ షెడ్, ప్రయానీకుల కోసం బస్ షెల్టర్ మంజూరు చేయాలని కోరారు. మంత్రికి వినతి పత్రం అంద జేసిన సమయంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఉన్నారు.

## సూర్య కథనానికి స్పందన...



**నరసన్నపేట, జూన్ 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో పందుల స్వైర విహారం పై శనివారం సూర్య దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన మేజర్ పంచాయతీ ఈవో పల్లి ద్రాక్షాయిని చర్యల చేపట్టారు. పందుల పెంపకం దారులను పిలిచి నిర్మానుష్య ప్రాంతాలకు పందులను వెంటనే తరలించాలని ఆదేశించారు. లేనియెడల కఠిన చర్యలు తీసుకోవలసి ఉంటుందని హెచ్చరించారు. ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని, ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని పట్టణ ప్రాంతంలో పందుల పెంపకం నిషేధించినట్లు ఆమె అన్నారు. పందుల పెంపకం దారులు పందులను పట్టుకుని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

– ఎమ్మెల్యే గొండు. శంకర్



**శ్రీకాకుళం, జూన్ 28, మేజర్‌న్యూస్:** "మహిళ" ఒక శక్తని, మహిళలు ఎంచుకున్న రంగమేదైనా, అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే గొండు. శంకర్ అన్నారు. స్థానిక మెప్మా కార్యక్రమంలో జరిగిన కార్యక్రమంలో గొండు. శంకర్ పాల్గొని మాట్లాడుతూ ప్రతీ మహిళా నా తోబుట్టువేనని, మహిళలకు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం అండగా ఉంటుందని, పట్టణ ప్రాంతాలలోని పేదరిక నిర్మూలనకు మెప్మా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. స్వయం సహాయక బృందాలు, ఇతర పేద ప్రజలకు ఆర్థిక సహాయం, పలు అంశాలలో శిక్షణ అందిస్తూ సహాయ సహకారాలందిస్తుందని, జిల్లాలో మెప్మా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం, రుణాల మంజూరు, ఇతర సంక్షేమ పథకాలు అందిస్తుందని గుర్తుచేశారు. అనంతరం మెప్మా ప్రధాన కార్యాలయం నుండి వచ్చిన స్యాంసంగ్ ట్యాబ్లు స్కానర్లు డివైసర్లు ఆర్పీలకు గృహలక్ష్మి లకు అందించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ, స్వయం ఉపాధి మహిళలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### – మాజీ నగర మేయర్ గోల గాని



**ఆరిలోవ, జూన్ 28, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,11వ వార్డు లో వైస్సార్సీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి విశాఖ నగర్ మాజీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి శ్రీనివాస్, వైస్సార్సీపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు పాల్గొన్నారు. వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి గొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ మనమందరం తూర్పు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేసి,పార్టీ అభ్యున్నతికి దోహద పడాలని,అదేవిధంగా భవిష్యత్తులో మీ కష్టానికి తగిన ప్రతిఫలం ఉండే విదంగా మేము బాధ్యత తీసుకుంటామని అన్నారు. విశాఖ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు మాట్లాడుతూ విశాఖ తూర్పు నియోజకవర్గంలో కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పని చేసి 2029 ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గంలో పార్టీ జెండా ఎగరావేసి జగన్ మోహన్ రెడ్డి కి గిఫ్ట్ గా ఇవ్వాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో కొరికాన మోహన్ రావు,ఒమ్మి చిన్నారావు, కొల్లి అప్పారావు,మక్బూల్,కాళ్ల సూరిబాబు,సంతోష్,హేమంత్,చంటి,పోలుమూరి శ్రీను, కృష్ణ రెడ్డి,గొలగాని సూరిబాబు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో అక్రమ వసూల్

### – టి సి, సర్టిఫికెట్స్ ఇవ్వాలంటే ముడుపులు చెల్లించవలసిందే

### – విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్న యాజమాన్యం




**ఆరిలోవ, జూన్ 28, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13 వ వార్డు పరిధిలోగల శ్రీ కృష్ణాపురం గురుకుల పాఠశాలలో విద్యార్థులన ఇబ్బందులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని గురుకుల పాఠశాల విద్యార్థులు వాపోయారు. పాఠశాలలో చదివి టి సి అడిగితే ముడుపులు చెల్లించాలని లేకపోతే మీకు టి సి, సర్టిఫికెట్లు ఇవ్వమని బెదిరిస్తున్నట్లు పాఠశాల విద్యార్థు లు చెప్పారు. విద్యార్థులు చదువుకునే గదులలో ఫ్యాన్లు, తలుపులు మీరే వీరి చేశారంటూ వాటికోసం ఒక్కొక్క విద్యార్థి దగ్గర నుంచి 700 వందల రూపాయలు కట్టించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుంటూ గురుకుల పాఠశాలలో చేర్చారని. పేదరికంలో ఉన్న మాతో సిబ్బంది, యాజమాన్యం డబ్బులు కావాలంటూ వేధించడం తో మా తల్లిదండ్రులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వసూలు చేసిన డబ్బులకు ఎటువంటి రసీదు ఇవ్వకుండా వారి జోబీలలో నింపుకుంటున్నారని ఇటువంటి యాజమాన్యంపై సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు.

**పరిశీలన చేసి చర్యలు తీసుకుంటాం......** ఉమ్మడి విశాఖ జిల్లా గురుకులం పాఠశాలల సమన్వయకర్త (ఇంచార్జ్) రామకృష్ణ గురుకులం పాఠశాల సిబ్బంది విద్యార్థుల నుండి సర్టిఫికెట్లు , టీసీలకు గాను 700 రూపాయలు వసూలు చేస్తున్నారని వచ్చిన ఆరోపణలపై పరిశీలన చేసి చర్యలు తీసుకుంటామని, దీని కారణంగా విద్యార్థులు ఇబ్బందులకు గురవుతారని , ఈ విషయంపై విద్యార్థులకు వారి వారి టీసీలు అప్పగిస్తామని తెలిపారు. అయితే గురుకులం సిబ్బంది ఈ విధంగా చేయడం సరికాదని పూర్తి వివరాలు తెలుసుకొని పరిశీలన చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వైకుంఠ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న బీహార్ బీజెపి నాయకులు





**గాజువాక, జూన్ 28, మేజర్‌న్యూస్:** గ్రేటర్ విశాఖ గాజువాక జోన్ 65 వార్డు గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి శనివారం నిర్వహించే అన్న ప్రసాద వితరణ ఈ శనివారం కూడా చేపట్టారు. ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ఆలయ సేవకులు వారి ఆర్థిక సహాయంతో శనివారం పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమానికి బీహార్ స్టేట్ బిజెపి వైస్ ప్రెసిడెంట్ సురేష్ రుమగట్, బిజెపి సైనిక సెల్ కన్వీనర్ అగ్గాల హనుమంతరావు, బిజెపి లీడర్ ఆర్ పి సింగ్, సురేష్ సింగ్, రాజా సింగ్ హాజరయ్యారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉత్తర ద్వారంలో వెలసిన వాంబే కాలనీ వైకుంఠ వెంకటేశ్వర స్వామిని ఏడు వారాలు నిష్ఠతో పూజ చేసి ఏడు ప్రదర్శనలు స్వామి వారి ఆలయం చుట్టూ తిరిగి స్వామివారిని కోరిన కోర్కెలు తీర్చుతారని భక్తులకు ప్రగాఢ నమ్మకమన్నారు. ఈకార్యక్రమంలో పెంటకోట రాజు, కొవిరి జానకి, నాగమణి, సత్యవతి, లక్ష్మమ్మ, బొబ్బిలి స్వాతి, కుమారి, మంగ, శ్రీలక్ష్మి, పద్మ, అనిత, చాముండేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు ఆలయ పోషకులు ఆలయానికి ఆర్థికంగా సహాయం చేసిన భక్తులందరూ పాల్గొన్నారు.

## ఏపీ పీజీ సెట్‌లో గాయత్రి విద్యార్థుల ఉత్తమ ప్రతిభా ఫలితాలు



**విశాఖపట్నం, జూన్ 28, మేజర్‌న్యూస్:** గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ కళాశాలకు చెందిన మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ మరియు బయోకెమిస్ట్రీ విభాగాల విద్యార్థులు ఏ పీ పీ జీ సీ ఈ టీ – 2025 ప్రవేశ పరీక్షలో అసాధారణ విజయాన్ని సాధించారు. ఈ పరీక్షలకు హాజరైన 35 మంది విద్యార్థుల్లో 32 మంది ర్యాంకులు సాదించారు. ర్యాంకులను సాధించిన విద్యార్థులు. కే. మహేశ్వరి – 18వ ర్యాంకు, ఎస్. నవ్య – 18వ ర్యాంకు, ఏ. శర్వాణి – 23వ ర్యాంకు, జి. రాకేష్ – 23వ ర్యాంకు, పి.వినీత–32 వ ర్యాంకు, కే. లక్ష్మీ దీప్తి – 32వ ర్యాంకు, హారిక సుప్రియాంక – 32వ ర్యాంకు, బి. హరి కుమార్ – 32వ ర్యాంకు, లాస్య రత్నం–57 వ ర్యాంకు.. విద్యార్థుల కృషి, పట్టుదల, మరియు ఆత్మవిశ్వాసం వారికి ఈ విజయాన్ని అందించాయని గాయత్రి విద్యా పరిషత్ యూజీ కోర్సెస్ డైరెక్టర్ డి.గిరిధర్ శుభాకాంక్షలు తెలిపారు. విజేతలను అభినందిస్తూ, వారిని ఈ స్థాయికి తీసుకొచ్చిన అధ్యాపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం గాయత్రి విద్యా పరిషత్ కళాశాల విద్యా స్థాయికి నూతన మైలురాయిగా నిలుస్తుంది అన్నారు.

## రూ. 8 కోట్లతో ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ, రోబోటిక్ ల్యాబ్స్

### 25 వేల మంది విద్యార్థులకు ప్రయోగాత్మక శిక్షణ: గంటా



**విశాఖపట్నం జూన్ 28, మేజర్ న్యూస్:** సెయింట్ సాఫ్ట్ వేర్ కంపెనీ చెందిన సైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), రోబోటిక్స్ ల్యాబ్స్ ఏర్పాటు చేయనున్నట్టు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. సైల్ ఫౌండేషన్ ఏఐ ల్యాబ్స్ నిర్వహణ భాగస్వామి గణేష్, సి.ఎస్.ఆర్. ఫౌండేషన్ ఫైనాన్స్ మేనేజర్ పి.వి.ఎస్. శర్మలతో కలిసి శనివారం ఎం.వి.పి. కాలనీలోని ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడారు. రూ.8 కోట్ల ఖర్చుతో జిల్లాలో 50 ప్రభుత్వ పాఠశాలల్లో 25 వేల మంది 7 నుంచి 10 వ తరగతి విద్యార్థులకు ఏఐ, రోబోటిక్స్ లో ప్రయోగాత్మకంగా శిక్షణ ఇవ్వనున్నట్టు చెప్పారు. భీమిలి నియోజకవర్గంలో 28 పాఠశాలల్లో వచ్చే నెల రెండవ వారంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నామని పేర్కొన్నారు. శిక్షణ ఫలితాలు చూసి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని సెయింట్ చైర్మన్ మోహన్ రెడ్డి ఆలోచన చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు జాతీయ స్థాయిలో పోటీ పడే విధంగా విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థ లో అనేక సంస్కరణలు తీసుకువస్తున్నారని చెప్పారు. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేసి, 67 లక్షల మంది విద్యార్థులకు రూ. 10 వేల కోట్లు ఇచ్చామన్నారు. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుకునేలా అకడమిక్ క్యాలెండర్ ప్రకటించామని తెలిపారు.

## చిట్టివలస జ్యూట్ మిల్ బకాయిలపై ఎమ్మెల్యే గంటా సమక్షంలో కార్మికులు, యాజమాన్యం చర్చలు



**భీమునిపట్నం, జూన్ 28, మేజర్‌న్యూస్:** భీమిలి ఏమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆఫీస్ లో చిట్టివలస జ్యూట్ మిల్ కార్మికులకు రావాల్సిన బకాయిలు కోసం సమావేశం ఏర్పాటు చేసి చర్చలు జరిపారు. ఈ చర్చలలో యజమాని బజోరియ, జె సి ఎల్ రామారావు,పి. ఎఫ్. కమిషనర్, ఏసీపీ అప్పలరాజు, భీమిలి సి. ఐ. తిరుమలరావు, ఐక్యకార్యాచరణ కమిటీ నాయకులు పాల్గొని చర్చలు జరిపారు. ఆఖరు సారిగా బకాయిలు రావాల్సిన కార్మికులకు అన్ని గ్రామాలకు కరపత్రాలు మైక్ ద్వారా తెలియచేసి జూలై 2.వ తేదీ నుండి 20వ తేదీ వరకు జ్యూట్ మిల్ వద్ద నాయకులు జ్యూట్ మిల్ యాజమాన్యం ప్రతినిధులు ఎవరైనా అప్పిలికేషన్లు పెట్టకోనివాళ్ళు మరల పెట్టుకోవాలని వారికి చివరి సారిగా అవకాశం కల్పిస్తున్నారని, అలాగే పి. ఎఫ్. గ్రాడ్యూటీ కూడ మొత్తం చెల్లించడానికి యాజమాన్యం ఒప్పుకున్నది. కార్మికులు అందరూ జ్యూట్ మిల్ వద్దకు వచ్చి రెండవ తేదీ నుండి అప్పిలికేషన్లు పెట్టుకోవాలి. బకాయిలు చెల్లించిన తరువాత భూములు మీద ఎటాచ్ మెంట్ తీయడానికి ఏమ్మెల్యే సమక్షంలో ఒప్పందం నాయకులు చేశారు. ఈ సమావేశం లో కాకర్లపూడి వరహాలరాజు, జీరు కైలాస్ రెడ్డి, చిల్ల వెంకట రమణ, జీరు వెంకటరెడ్డి, మునకాల ఆదినారాయణ, దల్లి అప్పలరెడ్డి, కొండపు ఈశ్వరరావు, చిల్ల రామ్ పైడయ్య, మద్దెల దేవుళ్ళు, సాడి అచ్చారావు, నరవ రామారావు పాల్గొన్నారు.

# రూ.219.41 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన



**విశాఖపట్నం జూన్ 28, మేజర్ న్యూస్:** జీవీఎంసీ పరిధిలోని వార్డుల అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన జీవీఎంసీ 8వ జోన్ 93వ వార్డు పరిధిలో జీవీఎంసీ సాధారణ నిధుల నుండి సుమారు రూ.219.41 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, వార్డ్ కార్పొరేటర్ రాపర్తి త్రివేణి వరప్రసాదరావు (కన్నా) లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విశాఖ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నారని తెలిపారు. జీవీఎంసీ పరిధిలోని ప్రతి వార్డులలో అంచెలంచెలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, అందులో భాగంగా 8వ జోన్ 93వ వార్డు పరిధిలోని దుర్గా నగర్, కృష్ణానగర్, సింహాద్రి నగర్, ప్రహ్లాదపురం, విరాట్ నగర్, శంకర్ ఫౌండేషన్ పోస్టల్ కాలనీ, శ్రీనివాస నగర్, వెంకటాద్రి నగర్ తదితర ప్రాంతాలలో సుమారు రూ.219.41 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, సీసీ కాలువలు, ఎస్ డబ్ల్యూ కాలువలు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. సంబంధిత కాంట్రాక్టర్ల చే పనులు వెంటనే ప్రారంభించి నిర్ణీత సమయంలో పూర్తి అయ్యేలా చూడాలని జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను మేయర్ ఆదేశించారు. అనంతరం పెందుర్తి శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం అభివృద్ధి పై దృష్టి కేంద్రీకరించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. జీవీఎంసీ నిధులతో పాటు ఎమ్మెల్యే నిధులను కూడా వార్డుల అభివృద్ధికి ఖర్చు చేస్తామని శాసనసభ్యులు తెలిపారు. పెందుర్తి నియోజకవర్గం లోని 93వ వార్డులో సుమారు రూ.2.19 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నేడు శంకుస్థాపన చేశామని శాసనసభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ బి. హేమావతి, జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు కె . శ్రీనివాసరావు, కార్యనిర్వహక ఇంజనీరు దిలీప్, ఉప కార్య నిర్వహక ఇంజనీరు, జీవీఎంసీ సిబ్బంది, పలువురు టిడిపి, జనసేన పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు .

# వీధి విక్రయదారుల నగర కమిటీ అనధికారుల సభ్యత్వానికి దరఖాస్తులు స్వీకరణ

### 6వ జోన్ జోనల్ కమిషనర్ ప్రసాద్

**విశాఖపట్నం జూన్ 28, మేజర్ న్యూస్:** : వీధి విక్రయ దారుల నగర కమిటీ అనధికారుల సభ్యత్వం కొరకు దరఖాస్తులను ఆహ్వానించడమైనదని జోన్-6 జోనల్ కమిషనర్ బి.ఆర్.ఎస్. ప్రసాద్ శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. వీధి విక్రయదారుల చట్టం 2014 జీవో నెంబర్ 137 ప్రకారం మహా విశాఖపట్నం నగర పాలక సంస్థలో వీధివిక్రయ దారుల నగర కమిటీలో నలుగురు అనధికార సభ్యులను వివిధ వ్యాపార వృత్తికి చెందినవారు మరియు నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ -1, కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్ ఎంపిక/నామినేషన్ విధానం ద్వారా 3 సంవత్సరాల కాల పరిమితి గల కమిటీని ఎంపిక చేయుటకు స్ట్రీట్ వెండర్ అసోసియేషన్స్, మార్కెట్ అండ్ ట్రేడ్ అసోసియేషన్, రిజిస్టర్ నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్, కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్ లైక్ టౌన్ లెవెల్ ఫెడరేషన్ లీడర్, నివాసిత సంక్షేమ సంఘం నుంచి దరఖాస్తులు ఆహ్వానించడమైనదని, ఈ దరఖాస్తులను నోటిఫికేషన్ ఇచ్చిన 02 రోజులలో రిజిస్టర్ పోస్టు ద్వారా గాని నేరుగా యు సి డి విభాగం 6వ జోన్ గాజువాక జీవీఎంసీ కార్యాలయము నందు గల డ్రాప్ట్ బాక్స్ లో తేదీ జూన్ 30, 2025 నుండి జూలై 01, 2025 సాయంత్రం 5 గంటలు లోగా దాఖలు చేయవలెనన్నారు. దరఖాస్తు నమూనా ఇతర వివరాలు జీవీఎంసీ 6వ జోన్ కార్యాలయంలో పొందవచ్చు అన్నారు. పూర్తి వివరాలకు కార్యాలయం పని దినాలలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ (యు.సి.డి) గంగాధర్ లేక దుర్గాప్రసాద్ ను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

# నీటి సరఫరా, యు.జి.డి పొరుగు సేవల సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి: మేయర్ పీలా



**విశాఖపట్నం జూన్ 28, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ నీటి సరఫరా, యు.జి.డి విభాగం పొరుగు సేవల సిబ్బంది యొక్క సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ మరియు లేబర్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎం. ఆనందరావు పెందుర్తి లోని మేయర్ క్యాంప కార్యాలయంలో కలిసి ఆయనకు కార్మిక సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ మరియు లేబర్ యూనియన్ ప్రతినిధులు జీవీఎంసీ నీటి సరఫరా, యు.జి.డి విభాగం పొరుగు సేవల సిబ్బంది పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందించారని, వారి సమస్యలను పరిశీలించి సాధ్యమైనంత వరకు సిబ్బందికి మేలు జరిగేలా చర్యలు చేపట్టి పరిష్కారానికి కృషి చేస్తానని యూనియన్ నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ మరియు లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆర్. సత్యం, ఇతర నాయకులు, జీవీఎంసీ పొరుగు సేవల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

### మంత్రి పార్థసారథికి జర్నలిస్టు సంఘాలు వినతి



**విశాఖపట్నం జూన్ 28, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధుల బృందం సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి వినతి పత్రం అందజేశారు.విశాఖపట్నం నగరంలోని రామనగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఆయనను కలిసి సమస్యలపై చర్చించారు.కూటమి ఎన్నికల మేనిఫెస్టో హామీ మేరకు జర్నలిస్టులకు నాలుగు సెంట్లు చొప్పున ఉచితంగా ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. ఇతర రాష్ట్రాలలో మాదిరిగా 58 ఏళ్ళు దాటిన జర్నలిస్టులకు పదివేల పెన్షన్ సదుపాయం కల్పించాలని,అక్రిడేషన్లు సత్వరమే జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.నిలిపివేసిన ప్రమాద బీమా సౌకర్యాన్ని 10 లక్షలకు పెంచి అమలు చేయాలని, జర్నలిస్టులపై దాడుల నివారణకు నివారణ కమిటీలు తక్షణమే ఏర్పాటు చేయాలని ఆయన దృష్టికి తెచ్చారు. కోవిడ్ తో చనిపోయిన జర్నలిస్టులకు 5లక్షల పరిహారం జీవోను అమలు చేయాలని ఆయనకు కోరారు. ఎంప్యానల్డ్ దిన పత్రికలతో పాటు నాన్ ఎంప్యానల్డ్ దిన పత్రికలు, పిరియాడికల్స్ కు తగినన్ని ప్రభుత్వ ప్రకటనలు విడుదల చేసి చేయూతనివ్వాలన్నారు. దీనిపై స్పందించిన పార్థసారథి జర్నలిస్టుల సమస్యలను పరిశీలిస్తున్నామని తెలిపారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.సత్యనారాయణ,ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. రామచంద్రరావు,ఉపాధ్యక్షుడు కె. చంద్రమోహన్, కొయిలాడ పరుశు రాం,ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చందు యాదవ్,జాప్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ఎం.కీర్తనరావు,ఆర్. అబ్బాస్, ఎం. శ్రీహరి, నాయుడు,పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రిని సత్కరించారు.

# విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వ ప్రాధాన్యం: గంటా



**విశాఖపట్నం జూన్ 28, మేజర్ న్యూస్:** విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆనందపురంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి శనివారం భూమి పూజ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. 2014 - 19 మధ్యలో తాను విద్యా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం నుంచి పీఎం ఉషా పథకం కింద రూ.4.5 కోట్లు మంజూరు చేయించానని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయంలో కాలేజీ నిర్మాణం దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. డిగ్రీ కాలేజీ భవన నిర్మాణం ఏడాదిలోగా పూర్తి చేసుకుని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి అందులో తరగతులు జరగాలని ఆకాంక్షించారు. రాజకీయాలకు అతీతంగా ఆనందపురం ప్రజలు కాలేజీని నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టాలన్నారు. కాలేజీ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని సూచిస్తూ.. నిర్మాణంలో అదనపు నిధులు అవసరమైతే దాతలు, పరిశ్రమల సి.ఎస్.ఆర్. నుంచి సమకూర్చుతానని హామీ ఇచ్చారు. విద్యా శాఖ మంత్రిగా నారా లోకేష్ చేపడుతున్న విద్యా సంస్కరణలను మేధావులు సైతం ప్రశంసిస్తున్నారని తెలిపారు. కేజీ నుంచి పీజీ వరకూ విద్యా సంవత్సర క్యాలెండర్ ముందుగానే ఇవ్వడం వల్ల విద్యార్థులు, టీచర్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవడానికి వీలుగా ఉంటుందన్నారు. టీచింగ్ వ్యవస్థను పటిష్టం చేయడానికి మెగా డీఎస్సీ ద్వారా 16,437 పోస్టులు భర్తీ చేస్తున్నామని చెప్పారు. యోగాంధ్ర గిన్నీస్ రికార్డుతో విశాఖపట్నం ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని.. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పాఠ్యాంశాల్లో యోగాను ఒక సబ్జెక్టుగా ప్రవేశపెట్టాలని భావిస్తున్నామని వెల్లడించారు. డిగ్రీ కాలేజీ నిధులు మురిగిపోయే ప్రమాదముందని చెప్పిన వెంటనే ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పందించి జిల్లా కలెక్టర్, రెవిన్యూ అధికారులతో మాట్లాడి కేవలం రెండు నెలల్లో 5 ఎకరాల భూమిని మంజూరు చేయించారని డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి.శ్రీవాణి కృతజ్ఞతలు తెలియజేశారు. గంటా నారాయణమ్మ పేరిట డిగ్రీ కాలేజీలో లైబ్రెరీ భవనాన్ని నిర్మిస్తానని స్థానిక నాయకుడు ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ ప్రకటించారు. కార్యక్రమంలో తర్లువాడ సర్పంచ్ బి.ఆర్.బి. నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు తాత్రాజు అప్పారావు, ఎంపీపీ మజ్జి శారద, మీసాల సత్యనారాయణ, గాడు వెంకటప్పడు, కోరాడ రమణ, కాళ్ల నగేష్ కుమార్, డి.ఎ.ఎన్. రాజు, లొడగల అప్పారావు, గంటా నూకరాజు, బమ్మిడి ఉమ, మొల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 1న 3వ జోన్‌లో బహిరంగ వేలం ప్రకటన

**విశాఖపట్నం జూన్ 28, మేజర్ న్యూస్:**మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 3వ జోన్ (ఆశీలు మెట్ట) పరిధిలోని పలు దుకాణాలకు జూలై 1న ఉదయం 11 గంటలకు బహిరంగబలం నిర్వహించబడునని 3వ జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. 3వ జోన్ పరిధిలో హెచ్.బి కాలనీ లో వారాంతపు సంత, ఖాళీగా ఉన్న పలు దుకాణాలకు తేది: 01-07-2025 (మంగళవారం) న జీవీఎంసీ జోన్-3 ఆశీలు మెట్ట కార్యాలయంలో ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహించబడునని, ఆసక్తి గల పాటదారులు పూర్తి వివరాలకు 3వ జోనల్ కమిషనర్ కార్యాలయం లోని పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

# మహా టీవీ కార్యాలయంపై దాడిని ఖండించిన ప్రణవ్ గోపాల్



**విశాఖపట్నం, జూన్ 28, మేజర్ న్యూస్:** హైదరాబాద్ లోని మహా టీవీ కార్యాలయంపై దాడిని ప్రజాస్వామ్యం పై దాడేనని దానిని తీవ్రంగా ఖండిస్తున్నామని వీ ఎం ఆర్ డి ఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మీడియాలో ప్రసారమయ్యే, వార్తలు, కథనాలపై అభ్యంతరాలు ఉంటే ఇలాంటి దాడులకు పాల్పడతారా అని ప్రశ్నించారు. మీడియా కార్యాలయలపై దాడులకు పాల్పడటం సమంజసం కాదని హితవు పలికారు. మహా టీవీ న్యూస్ ఛానెల్ పై జరిగిన దాడిని ప్రజాస్వామ్యవాదులు అందరూ ఖండించాలని, ఈ దాడికి కారకులైనవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

## ఈవీఎం గొదాముల వద్ద పటిష్ట భద్రత ఉండాలి

### త్రైమాసిక తనిఖీలో ఆదేశించిన కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



పార్వతీపురం, జూన్ 28, మేజర్ న్యూస్ : ఈవీఎం గొదాముల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. త్రైమాసిక తనిఖీలో భాగంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద గల ఈవిఎం గొదామును ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పక్షాల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ శనివారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎం గొదాము భద్రతకు చేపడుతున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, వీవీప్యాట్స్ భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎంల గొదామును పరిశీలించి నివేదిక పంపిస్తున్నట్లు రాజకీయ పక్షాల ప్రతినిధులకు తెలిపారు. అదేవిధంగా ప్రతి మూడు మాసాలకు (త్రైమాసిక) ఒకసారి జిల్లాలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులతో కలిసి గొదామును పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. ఈవీఎం గోడౌన్ వద్ద లాగ్ బుక్ లను పరిశీలించి, లాగ్ బుక్ లో అందరికీ అర్థమయ్యేలా వివరాలు నమోదు చేయాలని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను, భద్రతా సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. హేమలత,కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు, వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీపురం,గౌరీపురం నైట్ హాల్ట్ బస్సు పునరుద్ధరణ



గరుగుబిల్లి, జూన్ 28, మేజర్ న్యూస్: పార్వతీపురం ఆర్ టి సి కాంప్లెక్స్ నుండి గరుగుబిల్లి మీదుగా బలిజిపేట మండలం గౌరీ పురం వరకు నైట్ హాల్ట్ బస్సును కురుపాం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి చొరవతో నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించా రు.గతంలో పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి గౌరీపురం వరకు తిరిగిన నైట్ హాల్ట్ బస్సును అర్ధాం తరంగా ఆర్ టి సి బస్ ను నిలుపు దల చేశారు.నైట్ హాల్ట్ బస్ ను నిలు పుదల చేయడంతో తులసిరామి నాయుడువలస, గొల్లవానివలస, గొట్టివలస, గరుగుబిల్లి, రావుపల్లి, కొత్తపల్లి,తదితర గ్రామాలకు చెందిన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతుండేవారు. ఈవిషయంను ఆయా గ్రామాలకు చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు కురుపాం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి దృష్టికి తీసుకు వెళ్ళిన మీదట సంబంధిత ఆర్ టి సి అధికారులతో మాట్లాడి పార్వతీపు రం గౌరీపురం నైట్ హాల్ట్ వస్తున్న పునరుద్ధరించడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ద పేరెంట్స్ అసోసియేషన్ మన్యం జిల్లా కార్యదర్శిగా రంజిత్ కుమార్



గుమ్మలక్ష్మీపురం, జూన్ 28 (మేజర్ న్యూస్): ద పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పార్వ తీపురం మన్యం జిల్లా కార్యదర్శిగా పాలక రంజిత్ కుమార్ నియమితు లయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్య క్షులు శికరం నరహరి నియామకపు ఉత్తర్వులు విడుదల చేసారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లా డుతూ, పార్వతీపురం మన్యం జిల్లాకు రెగ్యులర్ జిల్లా విద్యా శాఖ అధికారి(డీ ఈ ఓ)ని, పార్వతీపురం ఐ టీ డి ఏ కు రెగ్యులర్ డిప్యూటీ డైరెక్టర్ (డి డి )ను, గుమ్మలక్ష్మిపురం కు రెగ్యులర్ సహాయ గిరిజన సంక్షేమ అధికారి(ఏ టి డబ్ల్యు ఓ)ని నియమించాలని డిమాండ్ చేసారు. పేరెంట్స్ ను సంఘటితం చేసి కనీస వసతుల కోసం, ఫీజుల దోపిడీ పై పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.




## ప్రజా సమస్యలపై స్పందిస్తూ విశ్వాసం కలిగించేలా కార్యకర్తలు పని చేయాలి

### మంత్రి గుమ్మడి సంధ్యారాణి



పాచిపెంట/ సాలూరు, జూన్ 28, మేజర్ న్యూస్: ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రజల యొక్క మనసు లలో విశ్వాసం కలిగించేలా పార్టీ కార్యకర్తలు పనిచేయాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి సూచించారు. శనివారం సాలూరు టిడిపి పార్టీ కార్యాలయంలో క్లస్టర్ ఇన్చార్జిలు యూనిట్ ఇన్చార్జిలు బూత్ ఇన్చార్జిలతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి గిరిజన మంత్రి గుమ్మడి సంధ్యారాణి మరియు సాలూరు నియోజకవర్గం పరిశీలకులు కిమిడి నాగార్జున ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సమావేశంలో సాలూరు నియోజకవర్గ పరిశీలకులు కిమిడి నాగార్జున, అరకు పార్లమెంటరీ నియోజకవర్గ కోఆర్డినేటర్ సత్తిబాబు పాల్గొని పార్టీ బలోపేతం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై మార్గదర్శకాలు అందించారు.

**ముఖ్యాంశాలు:** పార్టీ శ్రేణులు గ్రామ స్థాయి నుంచే సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని మంత్రివర్యులు వివరించారు. ప్రజల సమస్యలపై సానుభూతితో స్పందిస్తూ, వారి మనసులలో విశ్వాసం కలిగించేలా పార్టీ కార్యకర్తలు పనిచేయాలన్నారు.బూత్ స్థాయిలో పార్టీ స్థిరత కోసం ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మమేకమవాలని సూచించారు. మునుపటి ఎన్నికలలో వచ్చిన లోపాలను విశ్లేషించి, భవిష్యత్తులో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యువతను పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వామ్యులను చేయాలన్నది సమావేశంలో ప్రధాన చర్చాంశంగా నిలిచింది. ఈ సమావేశం ద్వారా పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం, స్పష్టత, ఏకతాటిపై ముందుకెళ్లే సంకల్పం ఏర్పడినదిగా మంత్రివర్యులు పేర్కొన్నారు. పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త తన వంతు బాధ్యతను గుర్తించుకొని కార్యాచరణను ముమ్మరం చేయాలన్న ఆకాంక్షను మంత్రి వ్యక్తం చేశారు.

## కురుపాం ఎమ్మెల్యేని కలసిన జిల్లా రవాణాశాఖాధికారి



గుమ్మలక్ష్మీపురం, జూన్ 28 (మేజర్ న్యూస్): గుమ్మలక్ష్మీపురంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరిని జిల్లా నూతన రవాణాశాఖ అధికారి దుర్గాప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో ప్రమాదాలను తగ్గించేలా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆర్టీవో కు ఎమ్మెల్యే జగదీశ్వరి సూచించారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో వాహన చోదకులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అలాగే వాహనాలు నడిపే 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు లైసెన్సులు తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



పార్వతీపురం, జూన్ 28, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలు పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, సమస్య విన్నవించిన వెంటనే పరిష్కరించడమే మా లక్ష్యం అని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజాదర్బార్లో ఆయన ప్రజల సమస్యలను వినతుల రూపంలో స్వీకరించారు. ఈ మేరకు రోడ్లు, కాలువలు, పింఛన్లు, గృహాలు, బదిలీలు,భూ సమస్యలతోపాటు పలు రకాల వినతులను ప్రజల ద్వారా ఆయన స్వీకరించారు. వీటిపై ఆయన స్పందిస్తూ ఆయా సమస్యలకు సంబంధిత అధికారులతో తక్షణమే మాట్లాడుతూ కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే సూచించారు.

## రక్తహీనతను నివారించాలి: ఐటీడీఏ పీవో



పార్వతీపురం,జూన్ 28, మేజర్ న్యూస్ : పార్వతీపురం ఐటీడీఏ పరిధిలో ఏ ఒక్కరూ రక్తహీనతతో బాధపడరాదని ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ మహిళలు, గర్భిణీలకు పిలుపు నిచ్చారు. అనీమియా ముక్త్ భారత్ లో భాగంగా గర్భిణీలు, మహిళలకు బలవర్ధకమైన ఆహారం కలిగిన కిట్ల పంపిణీ కార్యక్రమం లీ ఫార్మా లిమిటెడ్, నాబార్డ్ బ్యాంక్ సౌజన్యంతో కొమరాడలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి పీఓ ముఖ్యఅతిధిగా పాల్గొని దీక్ష మహిళా సంక్షేమ సంఘంలోని సభ్యులకు కిట్లను పంపిణీ చేశారు. పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోక పోవడం వలన రక్తహీనత ఉంటుందని, కావున ఈ కిట్ ద్వారా అందించిన వస్తువులను క్రమం తప్పకుండా తీసుకోవడం వలన రక్తహీనతను నివారించవచ్చని సూచించారు. అనంతరం కొమరాడ లోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించారు. అక్కడి విద్యార్థులతో సంభాషించిన ఆయన వంటగది సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత పరిమాణాలను తనిఖీ చేశారు. అలాగే అనారోగ్య గదిని తనిఖీ చేసి, అందుబాటులో ఉన్న వైద్య సహాయక సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో ఐసీడీఎస్ పథక సంచాలకులు డా. టి.కనకదుర్గ, నాబార్డ్ ఏజీఎం దినేష్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.


జనం కోసమే
సూర్య
www.suryaa.com
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..
బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594

# పీఎం సూర్యఘర్ లక్ష్యాలు సాధించాలి

## జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, జూన్ 28, మేజర్ న్యూస్ :** జిల్లాలో పీఎం సూర్యఘర్ కింద నిర్దేశించిన లక్ష్యాలను సాదించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఎం.పి.డి.ఓలు, విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. సూర్యఘర్, జుగా, పారిశుధ్య నిర్వహణపై సంబంధిత అధికారులతో కలెక్టర్ ఆయన ఛాంబరులో శనివారం సమీక్షించారు. సూర్యఘర్ కొరకు చాలావరకు దరఖాస్తులు అందాయని, అయితే ఆ దిశగా యూనిట్లు స్థాపన జరగడం లేదన్నారు. కావున సంబంధిత అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉందని తెలిపారు. ఈ నెలాఖరులోగా 1,000 యూనిట్లను స్థాపించాలని లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని, ఇప్పటివరకు 289 యూనిట్ల స్థాపన జరిగినట్లు చెప్పారు. గతంలో లబ్దిదారుడు నగదు చెల్లించిన తదుపరి సబ్సిడీ వచ్చేదని, ప్రస్తుతం ఆ సబ్సిడీ మినహాయించి యూనిట్ ధరను చెల్లిస్తే సరిపోతుందని కలెక్టర్ వివరించారు. లబ్దిదారుడు చెల్లించాల్సిన మొత్తాన్ని బ్యాంకుల ద్వారా రుణంగా పొందవచ్చని లేదా స్త్రీనిధి నుంచి రుణాన్ని పొందే సౌలభ్యం ఉందని అన్నారు. ఈ వివరాలను దరఖాస్తుదారులకు తెలియజేసి ముందుకు వచ్చేలా ప్రోత్సహించాలని చెప్పారు. ప్రతీ ఎంపీడిఓ వద్ద దరఖాస్తుదారుల జాబితాతో పాటు రుణాల కొరకు దరఖాస్తు చేసే బ్యాంకుల వివరాలు ఉండాలని, ఆ బ్యాంకు మేనేజర్లతో మాట్లాడి రుణాలు త్వరగా మంజురయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సాధ్యమైనంత వరకు గృహ యజమాని పేరుతో ఉన్న దరఖాస్తుదారులు త్వరగా యూనిట్లను ఏర్పాటు చేసుకునేలా చూడాలని సూచించారు. చాలా గ్రామాల్లో దరఖాస్తులు వచ్చినప్పటికీ గృహ యజమానిగా డాక్యుమెంట్లు లేనందున సమస్యలు వస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అటువంటి వాటికి ఫ్యామిలీ సర్టిఫికేట్ ద్వారా ఆ పంచాయతీ కార్యాలయంలో అసెస్మెంట్ నెంబరును తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. సమస్యలన్నీ అధిగమించి సూర్యఘర్ యూనిట్లు త్వరగా ఏర్పాటుచేసుకునేలా అదికారులు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ ఆదేశించారు.గ్రామాల్లోని చెత్తను ప్రతీ ఇంటి నుంచి కలెక్ట్ చేయడమే కాకుండా, అదే రోజు ఉదయం 7.00గం.ల్లోగా మొబైల్ యాప్ నందు పారిశుధ్య వివరాలను నమోదుచేయాల్సి ఉందన్నారు. కాని చాలా గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టినప్పటికీ యాప్ నందు వివరాలు నమోదుచేయడం లేదని, దీనివలన వారు పనిచేయనట్లు అవుతుందనే విషయాన్ని గుర్తించాలన్నారు. ఇకపై ప్రతి గ్రామంలో పారిశుధ్య వివరాలు నమోదయ్యేలా జిల్లా గ్రామ పంచాయతీ అధికారి పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశుధ్య కార్మికులు మాస్ లీవ్ పెట్టకుండా చూడాలన్నారు.జూన్ 16 నుంచి 30వ తేదీ వరకు డిఎ జుగా అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, తద్వారా ప్రజలు లబ్దిపొందాలని పేర్కొన్నారు. అలాగే కుటుంబ సభ్యులందరూ ఈ కార్యక్రమం ద్వారా లబ్ది పొంది ఉంటే, అటువంటి వారి విజయగాథలను సేకరించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పదక సంధాలకులు యం, సుధారాణి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మలక్ష్మీపురం మండల టిడిపి కన్వీనర్‌గా నరేష్ ఏకగ్రీవంగా ఎన్నిక



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 28 (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం మండల టిడిపి కన్వీనర్ గా అడ్డాకుల నరేష్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.ఈ ఎన్నికను సంస్థాగత ఎన్నికల పరిశీలికలుగా వచ్చిన బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే, బుడా చైర్మన్ తెంటూ లక్ష్మణనాయుడు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.ఈ నేపథ్యంలో అడ్డాకుల నరేష్ ను మండల కన్వీనర్ గా ముందుగా మాజీ కన్వీనర్ పాడి సుదర్శన్ రావు ప్రతిపాదించారు. మిగతా నాయకులు, క్లస్టర్ ఇంచార్జులు అడ్డాకుల నరేష్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# గొర్రెల పెంపకం దారులు నట్టల నివారణ టీకాలను వేయించాలి



**గరుగుబిల్లి, జూన్ 28,మేజర్ న్యూస్:** గొర్రెలు మరియు మేకల పెంపకం దారులు ప్రస్తుత వర్షాకాలం సీజన్ లో పలు రకాల వ్యాధులు ఆశించకుండా ఉండేందుకు గాను విధిగా నట్టల నివారణ మందును వేయించాలని మండల పరిధిలోని నాగూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి కేతిరెడ్డి అచ్యుతరావు అన్నారు.మండల పరిధిలోని నాగూ రు గ్రామంలో శనివారం పశు సంవ ర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నట్టల నివారణ శిబిరంలో గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ మందును వేశారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి అచ్యుతరావు ప్రస్తుత వర్షాకాలం సీజన్ లో గొర్రెలు మరియు మేకలకు పలు రకాల వ్యాధులు ఆశించకుండా ఉండేం దుకుగాను ఉచితంగా టీకాలను వేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈమేరకు గొర్రెల పెంపకం విధిగా టీకాలను వేయించాలని పేర్కొన్నారు.నాగూరు పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ అలజంగి స్రవంతి మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం పలు పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు.గొర్రెలు మరి యు మేకలకు నట్టల నివారణ మందును వేయించడం వల్ల ఏలిక పాములు,నులిపురుగులు నివారణ అవుతాయని పేర్కొన్నారు.తద్వారా గొర్రెలు మేకలు ఆరోగ్యంగా ఉంటా యని పేర్కొన్నారు.ఈమేరకు విధిగా నట్టల నివారణ మందును వేయిం చాలని తెలిపారు.ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కేన వెంకటనాయుడు, బొత్స అప్పలనాయుడు,పశు వైద్య సిబ్బం ది మంత్రబుడ్డి శ్రీరాములునాయు డు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలి



**రామభద్రపురం, జూన్ 28( మేజర్ న్యూస్):** పురుగు మందుల షాపులోల రైతులు కొనుగోలు చేస్తున్న ఎరువులు, పురుగు మందులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని మండల వ్యవసా యాధికారి వి.వెంకటయ్య తెలిపారు. మండల కేంద్రంలో శనివారం ఆయన పురుగు మందుల షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నకిలి విత్తనాలు విక్రయించిన షాపుల లైసెన స్సేలు రద్దు చేస్తామని హెచ్చరించారు. అలాగే కాలం చెల్లిన పురుగు మందులు విక్రయించినా చర్యలు చేపడతామన్నారు. స్టాకు రిజిస్టర్ పరిశీలించి స్టాకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే మండలంలో వరి విత్తనాలు కొరత లేదని తెలిపారు. యూరియా కూడా మండలంలోని 3 పీఏసీఎస్లలో పంపిణీకి సిద్ధంగా ఉందని తెలిపారు. రైతు సేవా కేంద్రాల్లో కూడా వ సూరియా, డీఏపీ నిల్వాలు సమృద్ధిగా ఉన్నాయని, దీనిపై రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

# బాడంగి గురుకుల ఇంటర్ కాలేజీలో చేరికలకు ఆహ్వానం

**బాడంగి, జూన్ 28, మేజర్ న్యూస్:** బాడంగి ఎపి ఎస్ డబ్ల్యూ ఆర్ జెసి (బోయ్స్) లో ఎంపీసీ మరియు బైపీసీ గ్రూపులలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాట్లు ప్రిన్సిపాల్ జి. వరప్రసాద్ తెలిపారు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రవేశానికి అర్హతలు: అభ్యర్థులు ఈ ఏడాది ఏప్రిల్ – జూన్ లో ఎస్ ఎస్ సి పరీక్షను ఉత్తీర్ణతతో పూర్తిచేసి ఉండాలని కుటుంబ వార్షిక ఆదాయం లక్ష రూపాయల లోపు ఉండాలని అభ్యర్థుల వయస్సు 14 నుండి 16 సంవత్సరాల మధ్య ఉండాలని ఆయన తెలిపారు. ఆసక్తి గల అర్హత ఉన్న అభ్యర్థులు కులం ఆదాయం సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు, మరియు విద్యాసంబంధిత తదితర పత్రాలను వెంట తీసుకువచ్చి, బాడంగి గురుకుల ప్రిన్సిపాల్ గారిని (తనను)సంప్రదించాలని ఆయన కోరారు సందేహాలు కోసం సంప్రదించవలసిన ఫోన్ నంబర్89195 98872 కు ఫోన్ చేయాలని తెలిపారు రెండు గ్రూపులలో కలిపి 30 మంది వరకు మాత్రమే ఎంపిక చేయబడతారు కనుక వెంటనే దరఖాస్తు చేయాలని ఆయన కోరారు వచ్చే నెల 1వ తేదీ చివరి తేదీని ఆయన తెలిపారు

# ఎమ్మెల్యే జగదీశ్వరి నేటి నుంచి మూడు రోజులు అందుబాటులో ఉండరు



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 28 (మేజర్ న్యూస్):** కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి నేటి నుండి 30 తేదీ వరకు మూడు రోజులపాటు అందుబాటులో ఉండరని ఎమ్మెల్యే కార్యాలయపు సిబ్బంది తెలిపారు. జులై రెండవ తారీకు నుండి జరగబోయే ఇంటింటికి కార్యక్రమానికి సంబంధించి అమరావతిలో మంత్రులు, ఎమ్మెల్యేలతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహిస్తారు. ఆ కార్యక్రమంలో పాల్గొనడానికి ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి విజయవాడ వెళ్తున్నారు. కావున 28 నుండి 30 వరకు నియోజకవర్గంలో అందుబాటులో ఉండరని తెలిపారు. ఈ మేరకు నియోజకవర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు గమనించగలరు.

# స్వంత ఖర్చులతో విద్యార్థులకు భోజనం ప్లేట్‌లు, పుస్తకాలు



**బొబ్బిలి, జూన్ 28, మేజర్ న్యూస్:** బొబ్బిలి నియోజక వర్గ శాసన సభ్యులు బేబీ నాయున జన్మ దినోత్సవం శుభ సందర్భంగా శనివారం 29వ వార్డు ఇంచార్జ్ తీగల వెంకటేశ్వర రావు సొంత ఖర్చులతో విద్యార్థులు కు సామాగ్రి అందజేశారు.ఈ మేరకు పొట్టి శ్రీరాములు మున్సిపల్ హై స్కూల్ నందు 330 మంది పిల్లలకు మధ్యాహ్నం భోజనంనకు అవసరమైన కంచాలు మరియు కాపీ రైటింగ్ పుస్తకములు, పెన్నులు పెన్సిళ్లు, ఎరేజర్లును మున్సిపల్ చైర్మన్ ఆర్ శరత్ బాబు చేతుల మీదుగా సదరు పాఠశాల విద్యార్థులకి పంపిణీ చేశారు. అనంతరం చైర్ పర్సన్ సదరు పాఠశాల నందు మధ్యాహ్న భోజన పథకం అమలుచేస్తున్న పరిసరములను పరిశీలించారు. అనంతరం మెనూ ప్రకారం వండిన ఆహార పదార్థముల నాణ్యతలు పరిశీలించి సంతృప్తి చెంది సదరు పథకంను ఖచ్చితంగా అమలుకు పర్యవేక్షణ చేసిన పాఠశాల ప్రిన్సిపాల్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్ చార్జ్ లు, వార్డు పెద్దలు, టిడిపి నాయకులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

# మహా న్యూస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య : ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట, జూన్ 28 మేజర్ న్యూస్:** తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ మీడియా ఛానల్ మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని, దుండగులు దాడి చేసి విధ్వంసం సృష్టించడం దారుణమని ఎస్.కోట శాసనసభ్యులు కోళ్ల లలిత కుమారి అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి దాడులకు తావు లేదు,అని ప్రజలు, సమాజం ఇలాంటివి ఎప్పటికి ఆమోదించరన్నారు.. మహా టీవీపై దాడి చేసినవారిపై తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు . మహా న్యూస్ యాజమాన్యానికి సంఘీభావం తెలుపుతున్నట్లు ఆమె తెలిపారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

### ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



**లక్కవరపుకోట, జూన్ 28 మేజర్ న్యూస్:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు శనివారం ఎల్ కోట తెలుగుదేశం పార్టీ కార్యాలయం లోనియోజకవర్గం లోని అన్ని మండలాల కార్యకర్తలు నాయకుల తో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం కూటమి ప్రభుత్వ గెలుపు కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు రాష్ట్రంలో గల అన్ని నియోజకవర్గాల కంటే క్రమశిక్షణ కలిగిన నియోజకవర్గం గా ఎస్ కోట కి పేరు ఉందని ఈ క్రమశిక్షణ ఇలాగే కొనసాగాలని కోరారు భారతదేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా,ఎన్నికల కమిషన్ నిబంధనలు మేరకు క్రమం తప్పకుండా సంస్థాగత ఎన్నికలు నిర్వహించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ.గా ఆమె పేర్కొన్నారు సంస్థాగత ఎన్నికలలో భాగంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తి చేసుకొని,కుటుంబ సాధికార సారథులను, భూత్ కమిటీ కన్వీనర్లు, కో కన్వీనర్ నియామకాలు కూడా పూర్తి చేసుకోవడం జరిగిందని ఇప్పుడు గ్రామ కమిటీలు,గ్రామ అనుభంద కమిటీల ఎన్నికల కోసం మండలానికి ఒకరిని పరిశీలకులుగా నియమించడం జరిగిందని,ఈ పరిశీలకులు ఆధ్వర్యంలో రెండు రోజులల్లో మిగిలిన గ్రామ కమిటీ ఎన్నికలు పూర్తి చేయాలి అని సూచించారు తదనంతరం నియోజకవర్గ పరిశీలకులు ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని.తదుపరి నియోజకవర్గ అనుబంధ కమిటీల ఎంపిక జరుగుతుంది.తెలిపారు రానున్న రోజులల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ఎదుర్కోవలసి ఉన్నందున సమర్థులను పార్టీ కమిటీలకు ఎన్నుకోవాలని కోరారు. అదేవిధంగా ఈనెల 30 వ తేది లోపు సంస్థాగత ఎన్నికలు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేసారు ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ,విశాఖ డీసీఎంఎస్ చైర్మన్ మరియు నియోజకవర్గ పరిశీలకులు కోట్ని బాలాజీ,ఎన్నికల పరిశీలకులు రవి కుమార్, రాం మోహన్ రావు,మండల పరిశీలకులు గోలగాని వీరా రావు,శరగడం రాజ శేఖర్,వల్లా శ్రీనివాసరావు,గల్లా పోలిపల్లి,పిసిని వరాహ నరసింహం,రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, ఏపీ టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ ఇందుకూరి సుధారాణి, మండల పార్టీ అధ్యక్షులు గోరపల్లి రాము, జివిస్ నాయుడు,చొక్కాకుల మల్లు నాయుడు, గొంప వెంకటరావు మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ చికిత్సకు అవసరమయ్యే మందులు, వైద్య పరీక్షలు సిద్ధంగా ఉంచాలి




**సీతానగరం, జూన్ 28, మేజర్ న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అత్యవసర సమయాల్లో ప్రథమ చికిత్సకు అవసరమయ్యే మందులు, వైద్య పరీక్షలు సిద్ధంగా ఉంచాలని ఎన్సీడీ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. ఈ మేరకు సీతానగరం పిహెచ్సీని శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా సాయంత్రం రాత్రివేళలో ఎటువంటి ఆరోగ్య సమస్యలతో ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారు వారికి అందజేస్తున్న చికిత్సా వివరాలు ఓపి రికార్డుల్లో పరిశీలించారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఉన్నందున అవసరమైన నిర్ధారణ పరీక్షలు పరీక్షలు,మందులు తో పాటుగా కుక్కకాటు,పాముకాటు ఇంజక్షన్ల లభ్యత పై పరిశీలించారు. ప్రధాన రహదారికి సమీపాన పిహెచ్సీ ఉన్నందున ఆర్టీఏ కేసులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రథమ చికిత్స కిట్టు ను ఆస్పత్రిలో సిద్ధంగా ఉంచాలన్నారు పీహెచ్సీలో ఇన్వెర్టర్ బ్యాటరీ పనితీరును గమనించారు. ఆసుపత్రిలో సిబ్బంది అన్నివేళలా అందుబాటులో ఉంటూ వైద్యం దృష్ట్యా రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## 30న గరివిడి ఎస్‌డిఎస్ కళాశాలలో మెగా జాబ్ మేళా

**చీపురుపల్లి జూన్ 28 మేజర్ న్యూస్:** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, గరివిడి ఎస్ డి ఎస్ అటానమస్ కళాశాల సంయుక్తంగా ఉపాధికల్పనలో భాగంగా 30న మెగా జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జి ప్రశాంత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్.ఎస్.సి, ఇంటర్మీడియట్ , ఐ.టి.ఐ, డిప్లొమా, డిగ్రీ, బి టెక్, ఏదైన పి.జి లలో ఉత్తీర్ణత సాధించి వయస్సు 18 నుండి 35 ఏళ్ల మధ్య ఉన్న నిరుద్యోగ యువతి యువకులకు సోమవారం ఉదయం 9 గం. నుంచి ఎస్ డి ఎస్ అటానమస్ కళాశాలలో మెగా ఉద్యోగ మేళా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ జాబ్ మేళా కు 13 బహుళ జాతి కంపెనీలు వస్తాయని, అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీలో ఎంపిక చేసుకోవటం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిని నిరుద్యోగ యువతి యువకులు తమ వివరములను https:naipunyam.ap.gov.in వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, అడ్మిట్ కార్డు తో పాటుగా బయోడేటా, ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్, జెరాక్స్, 1 పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9 గంటలకు జాబ్ మేళా జరుగు ప్రదేశంలో హాజరు కావాలని ప్రశాంత్ కుమార్ కోరారు. మరిన్ని వివరములకు నెంబర్ 8106923623 లేదా టోల్ ఫ్రీ 9988853335 నందు సంప్రదించాలని ఆయన చెప్పారు.

### శంబరలో ఎరువు షాప్‌పై

# విజిలెన్స్ దాడులు

**రెండు వేల 399 బస్తాల ఎరువులు సీజ్**

**లిస్టాక్ రిజిస్టర్, గుడౌన్ తాళాలు,**

**ఈపాస్ యంత్రం ఏవో భారతికి అప్పగింత**



**మక్కువ జూన్ 28 (మేజర్ న్యూస్) :** పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ మండలం శంబరలో గల శ్రీ సత్య సాయి ట్రేడర్స్ పై శనివారం ఉదయం విజిలెన్స్ దాడులు జరిగాయి. ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తున్నారన్న సమాచారం పై మక్కువ మండలం, శంబర గ్రామం కొత్త వీధిలో గల శ్రీ సత్య సాయి ట్రేడర్ ను విజిలెన్స్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులతో కలసి తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో శ్రీ సత్య సాయి ట్రేడర్ వారు రైతులకు అధిక ధరలకు ఎరువులు అమ్మకం చేసినట్లు గుర్తించినట్లు తెలిపారు. శ్రీ సత్య సాయి ట్రేడర్ యాజమాని గ్రంధి సురేష్ కుమార్ యొక్క షాప్ యొక్క రికార్డ్స్ ను పరిశీలించగా ఎరువుల భౌతిక నిల్వల కు స్టాక్ రిజిస్టర్ నకు వ్యత్యాసం ను గుర్తించామన్నారు. ఎరువులు అధిక ధరలకు అమ్మకం నేరమని సదర వ్యాపారికి తెలియజేసి అందుకుగాను ఎఫ్ సి ఓ 1985 మరియు 28(1%a%) ఈసీ ఆక్ట్ 1955 ప్రకారం కేసు నమోదు చేస్తున్న విలేకరులకు అందించిన సమాచారం లో తెలియపరిచారు. తదుపరి చర్యల నిమిత్తం 28 లక్షల,77వేల 422 రూపాయల విలువ గల 119.925 టన్నుల కల్గిన 2399 బస్తాల ఎరువులను సీజ్ చేయడం జరిగింది . స్టాక్ రిజిస్టర్ తో పాటు ఎరువుల గౌడౌన్ తాళాలు స్వాధీనం చేసుకొని మక్కువ వ్యవసాయ అధికారి చింతల భారతికి అప్పగించారు. వీటిని ఆమె సోమవారం నాడు జాయింట్ కలెక్టర్కు అప్పగించుకున్నట్లు తెలిపారు. పై తనిఖిలలో విజిలెన్స్ అధికారులు రామారావు సబ్ ఇన్స్పెక్టర్, పురుషోత్తం, పోలీస్ కానిస్టేబుల్ మరియు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## హౌసింగ్ లబ్ధిదారులకు ప్రభుత్వం ప్రోత్సాహకం

### ఏఈ మత్స వెంకటేష్



**రామభద్రపురం, జూన్ 28 (మేజర్ న్యూస్):** గత ప్రభుత్వంలో మంజూరైన పక్కా ఇళ్లకు కూటమి ప్రభుత్వం అదనంగా నిధులు విడుదల చేసిందని హౌసింగ్ ఏఈ మత్స వెంకటేష్ తెలి పారు. మండల హౌసింగ్ కార్యాలయంలో శనివారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఎస్సీ, బీసీ లబ్దిదారులకు రూ.50వేలు, ఎస్టీ లబ్దిదారులకు రూ.70 వేల వంతున మంజూరు చేసిం దని తెలిపారు. దీనికి సంబంధించి మండలంలో 141 మందికి లబ్ది చేకూరిందని, ఇప్పటికే కొంతమంది వారి బ్యాంకు ఖాతాలకు నగదు జమచేశారని తెలిపారు. కావున లబ్దిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. అలాగే కొత్త ఇళ్ల మంజూరుకు ఇప్పటివరకు మండలంలో 1360 దరఖాస్తులు వచ్చాయని, మిగిలిన వారు ఈ నెలాఖరులోగా సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పంపిణీ




**రామభద్రపురం, జూన్ 28 (మేజర్ న్యూస్):** విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని, ప్రభుత్వ సమకూర్చుతున్న సౌకర్యాలను వినియోగించుకోవాలని నాయుడువలస ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు జె సి.రాజు తెలిపారు. శనివారం పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం నోటుపుస్తకాలు, పాఠ్యపుస్తకాలతోపాటు ఏకరూప దుస్తులు కూడా సరఫరా చేసిందని తెలిపారు. ప్రణాళిక ద్వారా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణంనాయుడు, రాజమ్మ, రమణా తదితరులు పాల్గొన్నారు

## పిఎసిఎస్‌లకు నూతన చైర్ పర్సన్‌లు నియామకం



**రామభద్రపురం, జూన్ 28, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ఉన్న 4 పిఏసియస్ లకు నూతన చైర్ పర్సన్ లను ప్రభుత్వం నియామకం చేసింది. రామభద్రపురంకు చొక్కాపు విజయలక్ష్మి,ఆరిక తోటకు జాగాన ప్రసాదరావు, కొత్తరేగకు రెడ్డి పారం నాయుడు,కొట్టక్కికి ముల్లు రాంబాబు లు ఎంపికయ్యారు. వీరి ఎంపికపై జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మడక తిరుపతి రావు, బీసీ సెల్ ఉపాధ్యక్షులు కర్రోతు తిరుపతిరావు, డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కాపు రామారావు హర్షం వ్యక్తం చేశారు.

# మోడల్ స్కూల్ లో రిజల్ట్ పడిపోవడం దారుణం.!

- **10వ తరగతి ఫలితాలతో నేను అప్సెట్ అయ్యాను.!**
- **ఇకపై అలా జరిగితే ఊరుకునేది లేదు.!**
- **విద్యార్థుల హాజరు శాతం పడిపోవడం పైనా ఆందోళన.!**
- **విద్యా వ్యవస్థ ప్రమాదకర పరిస్థితిలోకి వెళ్లిపోయింది.**
- **విద్యా వ్యవస్థ పై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన జిల్లా పరిషత్ చైర్మన్.!**




**మెరకముడిదాం, జూన్ 28, మేజర్ న్యూస్:** మండలంలో విద్యావ్యవస్థ దారుణమైన పరిస్థితిలోకి వెళ్లిపోయిందని విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మజ్జి. శ్రీనివాసరావు తీవ్ర అసహనం, ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిషత్ అధ్యక్షురాలు తాడ్డి. కృష్ణవేణి అందుబాటులో లేకపోవడంతో మెరకముడిదాం మండల సర్వసభ్య సమావేశం ఇంచార్జ్ మండల అధ్యక్షుడు తరచుట్ల.హరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ పై చర్చను మండల విద్యాశాఖ అధికారి 2 నిర్వహించారు. ఈ సందర్భం గా గర్భాం మోడల్ స్కూల్ పై ఆసక్తి కరమైన చర్చ జరిగింది. ప్రిన్స్ పాల్ డి వి ఎస్ అరుణ మోడల్ స్కూల్ ప్రగతిని వివరిస్తుండగా, చైర్మన్ కలుగుజేసుకొని ముందు మీ మోడల్ స్కూల్ రిజల్టును తెలుపమని ప్రిన్స్ పాల్ డి వి యస్ అరుణను చైర్మన్ ప్రశ్నించారు. చైర్మన్ ప్రశ్నకు సమాధానం గా ప్రిన్సిపాల్ బదులిస్తూ తమ పాఠశాల నుండి 98 మంది హాజరవ్వగా 90 మంది పాసైనట్లు 6 గురు ఫెయిల్ అయినట్లు సమాధానం ఇస్తూ 91.5 శాతం పాస్ అయ్యారని తెలిపే సరికి చైర్మన్ ఒక్క సారిగా అసహనానికి, ఆగ్రహానికి గురయ్యారు. ప్రిన్స్ పాల్ నిలదొక్కుకుని అది లాటరీ బ్యాచ్ అని చెప్పబోగా, 6,7,8,9,10 తరగతుల్లో మీరు వారికి చదువు చెప్పలేదా! వారు మీ పాఠశాలలో చదవ లేదా! ఏమి మాట్లాడుతున్నారు అని ప్రిన్సిపాల్ ను ప్రశ్నించగా ప్రిన్స్ పాల్ ఖంగు తిన్నారు.. ఏది ఏమైనా పదవ తరగతి ఫలితాలు నన్ను ఆఫ్ సెట్ చేశాయి. తరవాత ఏడాది ఇలాంటి పలితాలు రాకూడదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడల్ స్కూల్ కు ఉన్న పేరును చెదగొట్టవద్దని హితవు పలికారు. ఉన్నత విలువలు గల మోడల్ పాఠశాలను ఇకపై ఉన్నతంగా ఉంచాలని సభాముఖంగా తెలిపారు. ఇక సీట్లు భర్తీ విషయంలో ప్రిన్స్ పాల్ అంకెలు లెక్కలు చెబుతుండగా, మీ సర్వీస్ ఎన్నాలని ఛైర్మన్ ప్రశ్నించారు. 13 సంవత్సరాలని ప్రిన్స్ పాల్ బదులిచ్చారు. అనంతరం ఎం ఈ ఓ 2 వివరాలు చెభుతుండ గా, ఎంఈఓ ఒన్ చంద్రశేఖర్ ఏమయ్యారని చైర్మన్ శ్రీను వాసరావు ఎంపీడీఓ ను అడిగారు. లీవ్ పై వెళ్లారని బదులివ్వగా లీవుపై ఈరోజే వెళ్లాలా! ఆయన ఎక్కడున్నా రప్పించండని ఎంపీడీవోకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం చర్చను కొనసాగించిన ఎంఈఓ 2 గత ఏడాది కంటే ఈ ఏడాది 1124 మంది విద్యార్థులు హాజరు శాతం తగ్గిందని తెలిపారు. గత ఏడాది మండలం మొత్తం మీద 53 ప్రాథమిక పాఠశాలలో 6 ప్రాథమికోన్నత పాఠశాలలు 9 ఉన్నత పాఠశాలలో 5164 మంది విద్యార్థులు ఉండగా, ఈ ఏడాది ఆ సంఖ్య గణనీయంగా 4040 కు తగ్గిపోయిందని అన్నారు. గత ఏడాదికి ఈ ఏడాదికి తగ్గిపోయిన వారి సంఖ్య 1124 గా ఉందని గణాంకాలు చూపించి ఎంఈఓ 2 వివ రించగా, విద్యా వ్యవస్థ ఇంత నిర్వీర్యం అయిపోయిందా! అని చైర్మన్ ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లలవలస, గరుగుబిల్లి సర్పంచ్, ఎంపీటీసీలు లేచి మా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వెంటాడుతోందని చైర్మన్ కు ఫిర్యాదు చేశారు. ఇదే సమయంలో సర్పంచ్ రెడ్డి శాంతమ్మ కలుగు చేసుకుని ఆ పాఠశాలకు బ్యాగులు ఇంత వరకూ రాలేదని సభ దృష్టికి తెచ్చారు. అలాగే గరుగుబిల్లి సర్పంచ్ అప్పలనాయుడు లేచి తనను ప్రజాప్రతినిధిగా గౌరవించడం లేదని చైర్మన్, చైర్మన్ దృష్టికి తేగా, ఆయన తీవ్రంగా స్పందించారు. గౌరవ సర్పంచులకు, ఎంపీటీసీలకు గౌరవం, విలువ దక్కేటట్లు అధికారులు పనిచేయాలని సూచించారు. మోడల్ స్కూల్ ఉత్తీర్ణత శాతం తగ్గుదల , మండలం లోని పాఠశాలల హాజరు శాతం తగ్గుదల చూస్తుంటే విద్యా వ్యవస్థ ఇంత నిర్వీర్యం అయిందా! అని ఆవేదన చెందారు. వ్యవసాయ శాఖ సంబంధించి ఏవో శ్రావణి తేజ మాట్లాడుతూ, ఏడాది మండలంలో వరి విత్తనాలు డిమాండ్ 1860 కుంటలు కాగా 1776 కుంటాళ్లు ఆర్.బి కేల ద్వారా సరఫరా చేసినట్లు తెలియజేశారు. ఇక అన్నదాత సుఖీభవ విషయానికి వస్తే గత ఏడాది వర్తించిన 10600 మంది రైతులకు మాత్రమే ఈ ఏడాది అన్నదాత సుఖీభవ వస్తోందని కొత్త పేర్లు ఈఏడాది నమోదు కాలేదన్నారు. కేజీబీవీ ప్రిన్సిపాల్ గౌస్య బేగం మాట్లాడుతూ తమ పాఠశాలలో 36 మంది 10వ తరగతి పరీక్షలు రాయిగా 36 మంది ఉత్తీర్ణులైనట్లు సభాముఖంగా తెలియజేశారు. కస్తూర్బా లో ఒక ఫిజిక్స్ లెక్చరర్, కంప్యూటర్ ఆపరేటర్ ఖాళీగా ఉన్నాయని అవి భర్తీ చేస్తే పిల్లలకు మంచి జరుగుతుందని చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం విద్యుత్ శాఖ దివాకర్ మాట్లాడారు. విద్యుత్ సరఫరా పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. వైద్య ఆరోగ్యశాఖ తరపున డాక్టర్ అజయ్ కుమార్, డాక్టర్ అజిత్ బాబు మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇది ఇలా ఉండగా, కొత్తగా బాధ్యతలు స్వీకరించిన మండల రెవెన్యూ అధికారిని ఎ. చులోచనా రాణి ని ఉద్దేశించి చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మార్వో గారూ, ప్రజల యొక్క వినతులు పట్టుకొని ప్రజా ప్రతినిధులు మీవద్దకు వస్తారు. వచ్చిన సర్పంచులకు, ఎంపీటీసీలకు పనులు చేసి పలువురకు ఉపయోగపడేటట్లు, మీరు ఆదర్శంగా నిలవాలని నేను కోరుకుంటున్నానని ఎమ్మార్వో సులోచనా రాణి కి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసరావు , మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి భాస్కరరావు, మండల రెవెన్యూ అధికారిని ఎ.సులోచనా రాణి, ఇంచార్జ్ మండల అధ్యక్షుడు హరిబాబు, వైస్ ఎంపీపీ కందుల. పార్వతి, అన్ని శాఖల ఇంజనీరింగ్ అధికారులు, అధికారులు ఏవో సుధాకర్ పట్నాయక్, పాల్గొన్నారు.

# పునర్వ్యవస్తీకరణలో పోలింగ్ బూత్‌లు పెరిగే అవకాశం: ఆర్డీఓ

**చీపురుపల్లి జూన్ 28 మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో పోలింగ్ బూత్ ల పునర్వ్యవస్థీకరణలో పోలింగ్ బూత్ లు పెరిగే అవకాశం ఉందని నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీఓ బి ఆసయ్య తెలిపారు. కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల పునర్వ్యవస్థీకరణ, ఓటరు నమోదులు సరిచేయడం, ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించడం సంబంధించి అన్ని రాజకీయ పార్టీల సమావేశం తహశీల్దార్ కార్యాలయంలో చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి శనివారం ఆర్డీఓ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1200 మంది ఓటర్లకు ఒక పోలింగ్ బూత్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. సదరు సమావేశంలో 1200 కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలలో కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయుట గూర్చి, పోలింగ్ కేంద్రాల పేర్లు, చిరునామా మార్పులు తదితర అంశాలపై చర్చించారు. చీపురుపల్లి పట్టణంలో గవిడి వీధి, అగ్రహారంలో మరో మూడు బూత్ లు, పికె పాలవలసలో ఒకటి అదనంగా రానున్నాయి. విశ్వనాదపురంలో ప్రైవేట్ భవనంలో నిర్వహిస్తున్న పోలింగ్ బూత్ ని మార్పు చెయ్యాలని టీడీపీ పట్టణ అధ్యక్షుడు గవిడి నాగరాజు సూచించారు. అలాగే బిజెపి మాజీ మండల అధ్యక్షుడు ఇప్పిలి నీలకంఠం మాట్లాడుతూ అన్ని పథకాలకు లబ్ధిదారుని వేలి



ముద్రలు తీసుకుంటున్నారు కానీ ఓటు వినియోగానికి ఎందుకు వేలి ముద్రలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సమావేశంలో జనసేన పార్టీ ఇంచార్జి వి శ్రీనివాసరావు, వైయస్ఆర్ సిపి నుంచి పీతల మురళి హాజరయ్యారు. తహశీల్దారు డి ధర్మ రాజు, ఎన్నికల ఉప తహశీల్దారు ఎం హర్షవర్ధిని, సిబ్బంది పాల్గొన్నారు

# అందరి ఏకాభిప్రాయంతో మండల టీడీపీ అధ్యక్షుని ఎంపిక

## రాష్ట్ర టీడీపీ పరిశీలకులు తెంటు లక్ష్మంనాయుడు





**గరుగుబిల్లి, జూన్ 28, మేజర్ న్యూస్:** అందరి ఏకాభిప్రాయంతో మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షులుతో పాటు మిగిలిన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పరిశీలకులు మరి యు బొబ్బిలి బుడా చైర్మన్ తెంటు లక్ష్మంనాయుడు అన్నారు. మండల కేంద్రంలో శనివారం మండల తెలుగు దేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం ను మండల తెలుగుదేశం పార్టీ అడ్ హాక్ కన్వీనర్ అక్కేన మధుసూధన రావు అధ్యక్షతన జరిగింది. ఈసంద ర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పరిశీలకులు లక్ష్మంనాయుడు మాట్లాడుతూ క్రమశిక్షణ మారు పేరు తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. అదే విధంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు పదవి ఎంపికకు సంబంధించి ఆశావాహులు నలుగు రు పేర్లను అధిష్టాన వర్గానికి పంపిం చడం జరుగుతుందని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలతో పాటు ,బూత్ ఇంచా ర్జీలు, గ్రామ కమిటీలు, యూనిట్ ఇన్చార్జీలు నియామకం త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంకు పరిశీలకులుగా విచ్చేసిన రాష్ట్ర తూర్పు కాపు కార్పొ రేషన్ డైరెక్టర్ గండి రామినాయుడు, గుంట్రేడ్డి రవికుమార్ లు విస్తృత స్థాయి సమావేశంకు హాజరైన నాయ కులు,కార్యకర్తలను ఉద్దేశించి మాట్లా డారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కొప్ప ల వెలమ సంక్షేమం మరియు అభి వృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రాపు పురుషో త్తమునాయుడు,మరడాన తవిటి నాయుడు, అంబటి తవిటినాయు డు (రాంబాబు),ద్వారపురెడ్డి సత్య న్నారాయణ(సత్తిబాబు), కోట భరత్ కుమార్ (సుమన్), ముదిలిబాబు విజయవాంకుసం, ఎంపీటీసీ సభ్యు లు మరడాన సింహాచలంనాయు డు,రౌతు గోవిందనాయుడు,ఎడ్ల శ్రీనువాసరావు,నల్ల తిరుపతినాయు డు,పల్ల పాపినాయుడు, మరడాన నారాయణస్వామి, బోళ్ళ సత్యన్నా రాయణ, బొంగు నారా యణస్వామి, పెద్దింటి శ్రీధర్, ఏగిరెడ్డి సింహాచలం నాయుడు, అంబటి రామక్రిష్ణ, మార్కొండ పకీరునాయుడు,నగిరెడ్డి సింహాచలంనాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## పరిశీలకులు లక్ష్మంనాయుడుకు ఘన సన్మానం



**గరుగుబిల్లి, జూన్ 28, మేజర్ న్యూస్:** రాష్ట్ర తెలుగు దేశం పార్టీ పరిశీలకులు మరియు బొబ్బిలి బుడా చైర్మన్ తెంటు లక్ష్మంనాయుడును తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం ఘనంగా సన్మానిం చారు. మండల కేంద్రంలోని శనివారం నిర్వ హించిన మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంకు పరిశీల కులుగా విచ్చేసిన తెంటు లక్ష్మము నాయుడును రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొ రేషన్ డైరెక్టర్ మరియు మండల తెలుగుదేశం పార్టీ అడ్ హాక్ కన్వీ నర్ అక్కేన మధుసూధనరావుతో పాటు, తెలుగుదేశం పార్టీ నాయకు లు మర్రాపు పురుషోత్తమునాయు డు,మరడాన తవిటినాయుడు, అంబటి తవిటినాయుడు (రాంబా బు),ద్వారపురెడ్డి సత్యన్నారాయణ (సత్తిబాబు), ముదిలిబాబు విజయ వాంకుసం,కోట భరత్ కుమార్ (సుమన్), యడ్ల శ్రీనువాసరావు, నల్ల తిరుపతినాయుడు, పల్ల పాపి నాయుడు,తదితరులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ పరిశీల కులు గండి రామినాయుడు గుంట్రెడ్డి రవికుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు మరడాన సింహాచలం నాయుడు, రౌతు గోవిందనాయుడు, బొత్స జగదీష్,గుంట్రెడ్డి అప్పల నాయుడు,మరడాన కృష్ణంనాయు డు, పెద్దింటి శ్రీధర్, అంబటి రామకృష్ణ, పాల్గొన్నారు.

## టీబి క్షయ వ్యాధి గ్రహస్తులకు లూపెన్ ఫార్మా సహాయంతో పోషకాహార కిట్లు పంపని



**అచ్చుతాపురం, జూన్ 28, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం టీబీ యూనిట్ పరిధిలో ఏడు పీహెచ్సీ నందు గల సుమారుగా 40మంది టీబీ క్షయ వ్యాధి గ్రాస్తులు కు లూపిన్ ఫార్మా పరవాడ వారు పోశాఖహర కిట్లను పంపిణి చేసారు ప్రధానమంత్రి టీబి ముక్తి భారత్ అభియాన్ లో భాగంగా క్షయ వ్యాధి గ్రస్తులకు పోషకాహార కిట్లు ఫార్మా కంపెనీ సహకారంతో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎం డాక్టర్ బాలాజీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ క్షయ వ్యాధి ప్రమాదకరం కాదని ప్రభుత్వం ఉచితంగా ఆరు నెలలు మందుల ద్వారా ఏం చేసుకోవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎంఎస్ పీకే బాలాజీ లూపెన్ కంపెనీ సైడ్ హెడ్ పిక్ హౌస్ విక్టోరి డి ఎం హెచ్ డి డాక్టర్ బాలాజీ డాక్టర్ కె శ్రావ్య టీబి సూపర్వైజర్ వెంకటరమణ ఆరోగ్య సహాయకులు లంబ అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం

### ముఖ్యఅతిథిగా ప్రగడ నాగేశ్వరరావు



**అచ్చుతాపురం, జూన్ 28, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గంలో ఎలమంచిలి పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎలమంచిలి పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యకర్త సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు , రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు మంచి రోజులు రాబోతున్నాయని, పార్టీ పదవుల్లో మరియు ప్రభుత్వ నామినేటటువంటి పదవుల్లో కష్టపడిన నాయకులు అందరికి సముచితమైన స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎలమంచిలి పట్టణ కమిటీని ప్రకటించారు. పట్టణ అధ్యక్షులుగా గొర్లి నానాజీ, ప్రధాన కార్యదర్శిగా ఆడారి ఆదిమూర్తి, ఉపాధ్యక్షులుగా దంట్ల వెంకటస్వామి, కార్యనిర్వాహక కార్యదర్శిలుగా కోన చిరంజీవి, పాలరౌతు గణేష్, బొడ్డేడ సంతోష్ కుమార్, కార్యదర్శులుగా పాతాళ రామ దుర్గాప్రసాద్, దుప్పట్ల శంకర్రావు, కర్రీ వెంకటస్వామి, కోశాధికారిగా తంగేటి అప్పలరాజు ను ప్రకటించారు. క్లస్టర్ 2 కన్వీనర్ గా బొద్దపు శ్రీనివాసరావు, కో కన్వీనర్ గా కరణం రవికుమార్, క్లస్టర్ 3 కో కన్వినర్ గా మల్ల మురళి ను నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రాజాన సూర్య నాగేశ్వరరావు, వార్డు అధ్యక్షులు, యూనిటీ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమర్జెన్సీ తో నాడు దేశంలో చీకటి రోజులు



**మునగపాక, జూన్ 28, మేజర్‌న్యూస్:** దేశంలో ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లు పూర్తి అయిన సందర్భముగా మునగపాక నేషనల్ డిగ్రీ కళాశాలలో సెమినార్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీవీకే కళాశాల పూర్వపు ప్రిన్సిపాల్ వై సత్య రావు మాస్టర్, ద్వారపరెడ్డి పరమేశ్వర రావు మాట్లాడుతూ నాటి చీకటి రోజులకు కారణాలను వివరించారు. సత్య రావు మాస్టర్ మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలో ఎమర్జెన్సీ రోజుల్లో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, ఎమర్జెన్సీని వ్యతిరేకించిన స్టూడెంట్స్ పైన వారిపై కేసులు పెట్టి హింసలకు గురిచేసారన్నారు. పత్రికా విలేకరులను బెదిరించి ప్రింటింగ్ ప్రెస్ కి కరెంటు ఆపించి హింసకు గురి చేశారని అప్పటి పరిస్థితులను కళాశాల విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఈశ్వరరావు మాస్టారు,, మల్ల కాళేశ్వరరావు,బద్దం సూర్యనారాయణ, ఎల్లపు రాజేశ్వరరావు, బొడ్డేడ భాస్కరరావు, మల్ల మల్లయ్య నాయుడు, మద్దాల నర్సింగ్ రావు, కన్నప్పరావు, పలమరిశెట్టి నాగభూషణం, గల్లా రాజేశ్వరరావు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ భీమిలి నియోజకవర్గ పరిశీలకుడిగా కర్రి సాయికృష్ణ



**మునగపాక, జూన్ 28, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు , ముఖ్యమంత్రి,నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ ఆదేశానుసారం , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ భీమిలి నియోజకవర్గ పరిశీలకునిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ నియమితులయ్యారు. శనివారం తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా కార్యాలయం లో మాజీ మంత్రివర్యులు, భీమిలి నియోజ కవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు ని మర్యాదపూర్వకంగా కలిసారు. భీమిలి నియోజకవర్గ పరిశీలకుడిగా నియమితులైన సాయికృష్ణకు రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి విశాఖ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి,అనకాపల్లి జిల్లా అధ్యక్షులు , హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీకూర్మావతారంలో దర్శనమిచ్చిన జగన్నాథుడు



**కశింకోట, జూన్ 28, మేజర్‌న్యూస్:** శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర మహెూత్సవ భాగంగా శనివారం శ్రీ జగన్నాథ స్వామి భక్తులకు మొదటి రోజు అవతారంలో దర్శనమిచ్చారు. శనివారం ఉదయం నుండి భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో రేజేటి చరణ్, భక్తులు పాల్గొన్నారు.

## కాళీ మద్యం సీసాలు పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయాలి

### డిప్యూటీ ఎండిఓ స్వామి



**రావికమతం, జూన్ 28, మేజర్‌న్యూస్:** మండలంలో ప్రభుత్వ మద్యం దుకాణ యజమానులు ఖాళీ మద్యం సీసాలను ఆయా గ్రామాల పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని డిప్యూటీ ఎండిఓ స్వామి ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి సందీప్ ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మద్యం దుకాణల యజమాను లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం దుకాణాలు వద్ద పెద్ద సంఖ్యలో కాళీ గాజు సీసాలు, ప్లాస్టిక్ బాటిల్ పోగులుగా ఉంటున్నట్లు గుర్తించమన్నారు. ఈ సీసాలు రహదారులపై కి దొర్లి పగిలిపోయి పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని కూడ గుర్తించమన్నారు. ఈ కారణంగా యజమానులు ఖాళీ సీసాలు ను దుకాణాల్లోనే భద్రపరిచి గోని సంచులలో వుంచి పంచాయతీ క్లాప్ మిత్రలకు అందజేయాలని సూచించారు. దీనికి విరుద్ధంగా వ్యవహరించిన దుకాణాల యజమానులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతకు ముందు ఎండిఓ కే వెంకన్న బాబుతో కలిసి రావికమతం, టి. అర్జాపురం పంచాయతీలలో నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. త్రాగునీటి వనరులను విధిగా క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు. టి. అర్జాపురం పంచాయతీకి సంబంధించి రికార్డులు తనిఖీ చేశారు.

## ప్రతి గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలి

### ఎంపీడీవో వివి రవికుమార్



**కశింకోట, జూన్ 28, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉండాలని కశింకోట ఎంపీడీవో వివి రవికుమార్ అన్నారు. శనివారం ఉదయం 6 గంటలకు మండలంలోని బయ్యవరం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను కలిసి గ్రామంలో పారిశుద్ధ్య పనులు ఏ విధంగా చేస్తున్నారో ఆకస్మిక తనిఖీ చేశారు. పంచాయతీ కార్మికులకు గ్రామాల్లో పారిశుధ్యం పై పలు సూచనలు చేశారు. అనంతరం ఉపాధి హామీ కూలీలను కలిసి ఉపాధి పనులు ఏ విధంగా జరుగుతున్నాయో అడిగి తెలుసుకున్నారు.

## జడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో బడి బాట ర్యాలీ



**భీమునిపట్నం, జూన్ 28, మేజర్‌న్యూస్:** మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగమారిపేట జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో బడిబాట ర్యాలీ ప్రతి ఒక్క పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పిల్లల చేత పనికి ఎందుకు తొందర చదువుకో ముందర, ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు, ఇలాంటి మంచి మంచి శ్లోకాలు చెప్తూ గ్రామంలో ప్రతి ఒక్కరికి పేరెంట్స్ కు యువతకు పిల్లలకు అర్థమయ్యే రీతిలో ర్యాలీ చేయడం జరిగింది. గవర్నమెంట్ స్కూల్లో ప్రభుత్వం ఎలాంటి ఉచిత వసతులు ఉచిత యూనిఫాం, ఉచిత పుస్తకాలు బ్యాగ్, మధ్యాహ్నం భోజనం, నాణ్యమైన బోధన, క్రీడాంశాలు, మొదలైనవన్నీ భవిష్యత్తులో పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన స్థాయిలో అందుతాయని అనేది కూడా తెలియజేయడం జరిగింది. ఇందుకు మంగమారిపేట ప్రధానోపాధ్యాయులు పద్మావతి, స్కూల్ ఇన్చార్జ్ భాను, స్కూల్ పీడీ భాష, స్కూల్ స్టాప్ మరియు మ్యాజిక్ బస్ ట్రైనింగ్ కమ్ మోనిటరింగ్ ఆఫీసర్ దూడ రమేష్ యూత్ మెంటర్స్ శారద, రమ్య, కమ్యూనిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

## పీజీ ఫలితాల్లో ఎం.ఎల్.ఆర్ కాలేజ్ విద్యార్థి ప్రతిభ

### - తెలుగు విభాగంలో రాష్ట్రస్థాయి నాలుగో ర్యాంక్..



**నరసన్నపేట, జనవరి 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని ఎంఎల్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థిని రావాడ గాయత్రి, పీజీ ఎంట్రన్స్ ఫలితాల్లో తెలుగు విభాగంలో రాష్ట్రస్థాయి నాలుగో ర్యాంకు సాధించడం పట్ల కళాశాల యాజమాన్యం ఆ విద్యార్థికి అభినందన తెలియజేశారు. ఎం.ఎల్.ఆర్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసిన రావాడ గాయత్రి రాష్ట్ర స్థాయిలో నాలుగో ర్యాంకు తన సత్తా చాటడం పట్ల కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ సత్యదాస్, కాలేజీ సిబ్బంది అభినందనలు తెలిపారు. నరసన్నపేట మండలంలో డిగ్రీ స్పెషల్ తెలుగు ఉన్న ఏకైక కాలేజీ ఎం.ఎల్.ఆర్ కళాశాల మాత్రమే అని ప్రిన్సిపల్ తెలియజేశారు.

## సేవలకు చిరునామా లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్

### - జిల్లా ఎస్పీ మహేశ్వర రెడ్డి



**శ్రీకాకుళం, జూన్ 28, మేజర్‌న్యూస్:** సేవకు చిరునామ లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అని శ్రీకాకుళం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె. మహేశ్వర రెడ్డి అన్నారు. యోగాంధ్రా విజయోత్సవాలలో భాగముగా స్థానిక ఎస్పీ కార్యాలయంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రశంసాపత్రాన్ని, జోన్ చైర్మన్ లయన్ పొన్నాడ.రవి కుమార్, నూతన అధ్యక్షురాలు లయన్ డా. పైడి సింధూర అందించి మాట్లాడుతూ యోగాంధ్ర విజయయోత్సవాలలో ఎస్పీ మహేశ్వర రెడ్డి ముఖ్య పాత్ర పోషించి పోలీస్ విభాగంలో అడుగడుగునా సహాయ, సహకారాలు అందించారని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో యోగాంధ్ర విజయోత్సవాలకు విశాఖపట్టణం వేదిక కాగా, శ్రీకాకుళం జిల్లా నుండి అన్నీ తానై నడిపించారన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యోగాంధ్ర విజయంలో బాగమవ్వటం మాటలకందని ఆనందంగా ఉందని, శ్రీకాకుళం ప్రజలు విజయతీరాలకు చేర్చి, శ్రీకాకుళం జిల్లాను ప్రపంచ స్థాయి గిన్నిస్ బుక్ లో స్థానాన్ని నిలిపారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, శ్రీకాకుళం యువ కేంద్రమంత్రి, రాష్ట్ర మంత్రి కృషిఫలితమే యోగాంధ్ర విజయోత్సవమని, ముఖ్యంగా జిల్లా అధికార బృందం, ఆయుష్ విభాగం, యోగా గురువులు,యోగా సాధకులు, ప్రజలు అందించిన సహకారం మరువలేనిదని, స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ అహర్నిశలు కష్టపడ్డారన్నారు. లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ప్రతీ ఒక్కరినీ గుర్తించి, ప్రతీ కార్యక్రమానికి సహకారం అందిస్తున్నారని, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్ష బృందానికి ప్రత్యేక అభినందనలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ నూతన కార్యదర్శి టెక్కం. రామ్ గోపాల్, నూతన ఉపాధ్యక్షులు ఉర్లం. శివతేజ పట్నాయక్ పొడుగు చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైగా పదోన్నతి పొందిన జగన్నాథం



**పోలాకి, జూన్ 28, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం పోలాకి పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా మూడు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న కోటిపాత్రుని జగన్నాథం కు ఎస్సైగా పదోన్నతి లభించింది. శనివారం ఆయన మాట్లాడుతూ... త్వరలోనే డిఐజి కి రిపోర్ట్ చేయనున్నానని చెప్పారు. 1989వ సంవత్సరంలో కానిస్టేబుల్ గా నియమకం పొందిన తనుకు నేడు ఎస్సైగా పదోన్నతి లభించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. పోలాకి పోలీస్ స్టేషన్ ఎస్సై జి.రంజిత్ తో పాటు స్థానిక సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

## మూడవ రోజుకు చేరుకున్న పారిశుధ్య కార్మికుల సమ్మె




**పలాస, జూన్ 28, మేజర్‌న్యూస్:** పారిశుధ్య కార్మికులు ఎదుర్కొంటున్న తమ సమస్యలు పరిష్కారం కోసం చేపట్టిన సమ్మె శనివారం నాటికి మూడవ రోజుకు చేరుకుంది.నిరసనలో భాగంగా కాశీబుగ్గ పాత బస్టాండ్ వద్ద గల గాంధీ విగ్రహం వద్దకు కార్మికులు అందరూ చేరుకొని తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భగవతి థియేటర్ రోడ్,ఓల్డ్ యన్ హెచ్ 5 రోడ్, మూడు రోడ్ల కూడలి,పాత బస్టాండ్ మీదుగా ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి యన్ గణపతి, యూనియన్ నాయకులు సి హెచ్ మురగన్, కె వెంకట్,మాట్లాడుతూ బకాయి పి యఫ్ డబ్బులు కార్మికులకు చెల్లించాలని, చనిపోయిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని, పని ముట్లు ఇవ్వాలని, కోవిడ్ లో పని చేసిన కార్మికులకు 14 నెలల బకాయి జీతాలు చెల్లించాలని, డిమాండ్ చేశారు. శనివారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఈ సమస్యలు పరిష్కారం కోసం చర్చించాలని కోరినా ఎటువంటి పరిష్కారం పై చర్చ చేయకపోవడం శోచనీయమని అన్నారు.తమ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు,రాతపూర్వకంగా హామీ ఇచ్చే వరకు ఆందోళన కొనసాగుతుందని తెలిపారు. బి కూర్మారావు, యం రవి, పి బాలకృష్ణ, కె ఈశ్వరరావు, యస్ తిరుపతి, ఢిల్లీ, ప్రకాష్ ముఖి, యస్ శంకర్, యస్ లక్ష్మి, ఉషా, గులాబీ, యస్ రమేష్, తదితరులు తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో అన్నప్రసాదం



**కొత్తూరు, జూన్ 28, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కొత్తూరు కు సమీపంలో మహాసింగి గ్రామంలో వెలసిన వరహ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం లో ధర్మ కర్త గోగుల వర ప్రసాద నాయుడు పుట్టిన రోజు సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రసాద నాయుడు ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు.స్వామి వారికి నిత్యం జరిగే పూజా కార్యక్రము హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు, అనంతరం భక్తులు కోసం ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమంలో వివిధ గ్రామాలు నుండి దైవ దర్శనం కోసం వచ్చిన భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి సుమారు వెయ్యి మంది భక్తులు హాజరయ్యారు. దర్శనం కోసం వచ్చిన భక్తుడు టంకాల సింహాచలం దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కార్యక్రమాన్ని రిటైర్డ్ ఉద్యోగులు సంఘం మాజీ అధ్యక్షులు శెట్టి భానోజీరావు పర్యవేక్షించారు.

## మాజీ మంత్రి అప్పలరాజుకు నూతన కమిటీ ధన్యవాదాలు



**పలాస, జూన్ 28, మేజర్‌న్యూస్:** వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు,మాజీ మంత్రి డాక్టర్ సీదిరి.అప్పలరాజు ఆశీస్సులతో పలాస-కాశీబుగ్గ పట్టణ వైస్సార్ కాంగ్రెస్ పార్ట్ కమిటీలో ఉపాధ్యక్షులుగా గుజ్జు.జోగరావు మరియు నర్తు.వెంకటరమణ,ప్రధాన కార్యదర్శులుగా కర్రి.మాధవరావు, మళ్ళా. సురేష్, బిరాటి.వల్లభరావు,పప్పల.ప్రసాదరావు, కార్యదర్శులు రంది. రాజారావు, మార్పు.రాము,సిందిరి.నరేష్ మరియు అట్టడా ప్రసన్నకుమార్ లు నియమించబడిన సందర్భంగా పట్టణ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో పట్టణ కమిటీకి అభినందించారు.అలాగే నూతన పట్టణ కమిటీ మాజీ మంత్రి డాక్టర్ సీదిరి.అప్పలారాజు కు దుశ్శాలువతో సత్కరించి కృత్ఞతలు తెలిపారు. పట్టణ అధ్యక్షులు శిష్టు.గోపీ, మునిసిపల్ వైస్ చైర్మన్ బోర.బుజ్జి, మాజీ ఏఎంసి చైర్మన్ పీవీ సతీష్, మునిసిపల్ విప్ దుర్గా శంకర్ పండా, యూత్ అధ్యక్షుడు పోతనపల్లి.హరిప్రసాద్,సీనియర్ కౌన్సిలర్ దున్న.సత్యం, కో-ఆప్షన్ సభ్యుడు బమ్మిడి.సంతోష్, సుజాత పండా,తూముల.శ్రీనివాసరావు, ఎస్.సి సెల్ అధ్యక్షుడు వాయలపల్లి.లక్ష్మణ్, ఉద్యోగులు మరియు పింఛను దార్లు అధ్యక్షుడు కంచరాన.చినబాబు మాస్టర్, రాంబాబు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో అంచలంచెలుగా అభివృద్ధి



**కొత్తూరు, జూన్ 28, మేజర్‌న్యూస్:** నాణ్యమైన విద్య అందించేందుకు కూటమి ప్రభుత్వం అంచలంచేల గా అభివృద్ధి చేయాడానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్నా యుడు అన్నారు. కొత్తూరు మండలం వసప లో 2.12 కోట్ల రూపాయల వ్యయం తో నిర్మించనున్న కేజీబివి పాఠశాల అదనపు భవనాలకు శనివారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన వారసత్వ సంపద అంటే మన పిల్లలేనని, వారికి సుఖ వంతమైన జీవితం ఇవ్వడమంటే నాణ్యమైన విద్య , వారు చదువుకొనే పరిసరాలు శుభ్రం గా ఉంచడం, పాఠశాల భవనాలు నిర్మించి ఉన్నత విద్య అందించడమే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ పనిచేస్తున్నారని, కష్టించి అభివృద్ధి చెందడం కంటె, తెలివితేటలతో అభివృద్ధి చెందడమే అవసరమని , అందుకు విశేష కృషి చేస్తున్న నారా లోకేష్ కు శ్రీకాకుళం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. భవిష్యత్ లో మన పిల్లలకు మంచి ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో మంచి విద్య ఇచ్చేందుకు ప్రోత్సహి స్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో తల్లికి వందనం అందరికి ఇస్తామని చెప్పి ఒక్కరికే ఇచ్చిందని, కూటమి ఇచ్చిన హామీ మేరకు అందరికీ తల్లికి వందనం ఇచ్చిందన్నారు. గత ఐదు సంవత్సరాలు ప్రజలను భయపెట్టి ఇసుక, మద్యం దందాలు, భూకబ్జాలు చేసిందని, ఒక్క గ్రామంలో సిసి రోడ్డు వేయలేక పోయిందని మంత్రి ఆరోపించారు. ఈ ప్రాంతమంతా విద్యతో ఉన్నట్లయితే ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. కూటమి ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15 నుండి మహిళలకు జిల్లా అంతటా ఉచిత బస్సు ప్రయాణం కల్పిసందని అన్నారు. మహిళలు జిల్లాలో ఎక్కడికైనా ఉచితంగా ప్రయానించవచ్చునని అన్నారు. రాష్ట్రం లో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామిక వేత్తలు చంద్రబాబు పై నమ్మకంతో ముందుకు వస్తున్నారని అన్నారు. ఎంత కష్టమైన సరే ఇచ్చిన హామీలు నెర వెర్చేందుకు కృషి చేస్తున్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా ప్రభుత్వం సబ్సిడీ పై అందిస్తున్న పశువులు దాణా మంత్రి, ఎమ్మెల్యే గోవిందరావు సంయుక్తంగా రైతులకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గోవిందరావు వివిధ శాఖల అధికారులు, మండల తెలుగుదేశం నాయకులు, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

**– జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు**



**దేవరాపల్లి, జూన్ 28, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయులు సకాలంలో సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు హెచ్చరించారు. దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆయన శనివారం ఉపాధ్యాయులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు ఉత్తమ విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలన్నారు .ప్రతి ఉపాధ్యాయుడు విధులకు హాజరు అవ్వాలని ఆయన అన్నారు .మండలంలోని పలు పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంఈఓ ఉమ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు .

## మెరుగైన వైద్య సేవలు అందించాలి



**దేవరాపల్లి, జూన్ 28, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మాడుగుల నియోజకవర్గం తెలుగు రైతు ఆర్గనైజింగ్ సెక్రెటరీ కడిమి నాగేశ్వరరావు కోరారు. ఇటీవల వేచలం పి హెచ్ సి లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన వైద్యాధికారులు శకుంతల, రమేష్ బాబులను శనివారం ఆయన మర్యాదపూర్వకంగా కలిసి ఇరువురిని శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ పి.హెచ్.సి పరిధిలో ఉన్న ప్రజలందరికీ చక్కని వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్త గోరపల్లి చిన్న రామ, కడిమి కృష్ణ, వైద్య సిబ్బంది రామ తదితరులు ఉన్నారు.

## సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ భాస్కరరావు



**రావికమతం, జూన్ 28, మేజర్‌న్యూస్:** సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దారుగా జి.భాస్కరరావు నియమితులయ్యారు. కసింకోట తాసిల్దార్ కార్యాలయంలో రీ సర్వే డీటీగా పనిచేస్తున్న ఆయన సివిల్ సప్లై శాఖకు ప్రభుత్వం తీసుకుంది. ఈ మేరకు అతనని రావికమతం బుచ్చయ్యపేట చోడవరం మండలాలకు సివిల్ సప్లై శాఖకు సంబంధించి పనులను పర్యవేక్షణకు డీటీగా నియమించింది. ఇంతవరకు ఇక్కడ పనిచేస్తున్న డిటి ఈశ్వరరావుకు మాకవరపాలెం రోలుగుంట కోటవరట్ల సివిల్ సప్లై డిటి గా బదిలీ అయింది.

## పదివ తరగతి, ఇంటర్ మెరిట్ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు



**కశింకోట, జూన్ 28, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లాలో ఉన్న యాదవ కుటుంబాలకు చెందిన 2025 సంవత్సరంలో పది, ఇంటర్ మెరిట్ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అనకాపల్లి సత్యాస్ లక్ష్మీ గ్రాండ్ ఫంక్షన్ హాల్ నూకాలమ్మ గుడి వద్ద నేడు ఆదివారం ఉదయం పది గంటలకు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా యాదవ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కరక సోమి నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న యాదవ్ కుటుంబానికి చెందిన మెరిట్ విద్యార్థి, విద్యార్థులు పదో తరగతిలో550 మార్కులు, ఇంటర్ లో 900 మార్కులు సాధించిన మెరిట్ విద్యార్థులకు ప్రతి ఏటా ప్రతిభ పురుష్కరాలు అందించి విద్యార్థులకు మరింత ఉత్సాహ పరిచే విధంగా ఈ కార్యక్రమాన్ని జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు, బర్నికాన బాబురావు, ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమానికి వివిధ పార్టీ నాయకులు, ప్రతినిధులు, జిల్లాలో ఉన్న యాదవ కుటుంబ సభ్యులు, యాదవ ప్రతినిధులు, తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి యాదవ్ కుటుంబ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని సోమినాయుడు కోరారు.

## ఐపిఎల్ ప్లేయర్ విజయ్‌ను అభినందించిన మంత్రి



**కోటబొమ్మాళి, జూన్ 28, మేజర్‌న్యూస్:** ఇటీవల జరిగిన ఇండియన్ ప్రీమియం లీగ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన శ్రీకాకుళం జిల్లా టెక్కలికి చెందిన వర్ధమాన ఆటగాడు త్రిపురాణ విజయ్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభినందించారు. శనివారం నిమ్మాడ మంత్రి క్యాంపు కార్యాలయంలో త్రిపురాన విజయ్ తన కుటుంబ సభ్యులతో కలిసి మంత్రిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో క్రికెట్ క్రీడలో మరింతగా ప్రతిభకనబరచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని, దేశం తరపున ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షించారు. నిరంతర కఠోర సాధన తో మరింత ఉన్నతంగా రాణించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో విజయ్ తల్లిదండ్రులు త్రిపురాన కృష్ణంరాజు, లావణ్య, వినయ్ తదితరులున్నారు.

## మిరాజ్ యాజమాన్యంపై చర్యలు తీసుకోలేదని పోలీసులపై ఆరోపణలు చేయడం సరికాదు..

**ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి**



**అక్కయ్యపాలెం, జూన్ 28, మేజర్‌న్యూస్:** విశాఖ స్థానిక దొండపర్తి లోని మిరాజ్ యాజమాన్యంపై ఇచ్చిన రిపోర్టు మీద చర్యలు తీసుకోలేదని పోలీసులపై ఆరోపణలు చేయడం సరి కాదని, ఇది పూర్తిగా లేబర్ డిపార్ట్మెంట్ కి చెందినదని ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి తెలిపారు. ఈ మేరకు శనివారం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల 28న మిరాజ్ థియేటర్ యాజమాన్యంపై తమకు ఫిర్యాదు చేశారని, అయితే ఫిర్యాదుపై చర్యలు వద్దని 31న ఫిర్యాదును బాధితులు వెనక్కి తీసుకున్నారని తెలిపారు. అయినా సరే తాము ఉద్యోగాల తొలగింపుపై లేబర్ కమిషనర్ కు తెలియజేశామన్నారు. కులం పేరుతో దూషించారని పోలీసులు చర్యలు తీసుకోలేదని ఆరోపణలు చేస్తున్నారని, అయితే ఆరోపణలు ఎదుర్కొంటున్న మహిళ కూడా ఎస్సీ యువతి అని చెప్పారు. చర్యలు ఎందుకు తీసుకోలేదని తమను అడుగుతే చెప్తామని, అదేమీ లేకుండా మీడియాలో తప్పుడు కథనాలు రాసి, ప్రజల్లో అపోహలు సృష్టించడం సరికాదన్నారు. వాస్తవానికి ఇది లేబర్ డిపార్ట్మెంట్ పరిష్కరించాలని, ఇందులో కులం ప్రసక్తి లేదని, అనవసరంగా తమపై ఆరోపణలు చేయడం సరికాదని ఏసిపి చెప్పారు. ఉద్యోగాలు తొలగించారని ఫిర్యాదు, లేబర్ డిపార్ట్మెంట్ కి సంబంధించిందని ఏసిపి వివరణ ఇచ్చారు. పదిమంది సంతకాలు పెట్టి తమకు ఇచ్చిన ఫిర్యాదును వెనక్కి తీసుకున్నారని సంతకాలతో ఉన్న ఫిర్యాదు కాపీని ఏసిపి మీడియాకు చూపించారు. ఇరువురు ఎస్సీ ఎస్టీకి చెందిన వారు కాబట్టి అట్రాసిటీ కేసు వర్తించదని వివరణ ఇచ్చారు. వాలంటీర్ గా ఉద్యోగం ఇస్తామని మిరాజ్ యాజమాన్యం చెప్పిందని, చేరడానికి వారు అయిష్టత చూపిస్తున్నారని ఏసీపీ చెప్పారు. తమపై అపవాదులు అబండాలు వేయడం సరికాదని మీడియా ప్రతినిధులకు సూచన చేశారు. సమావేశంలో నాలుగో పట్టణ సిఐ సత్యనారాయణ కూడా పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి

**– కె.కె.రాజు**



**అక్కయ్యపాలెం, జూన్ 28, మేజర్‌న్యూస్:** జి.వి.ఎం.సి తాగునీటి విభాగంలో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాలు పెంపు అమలు చేయాలంటూ కార్మికులు ఎప్పటికప్పుడు సమ్మెబాట పడుతున్నారు. దీంతో విశాఖ నగరంలో తాగునీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది విశాఖ నగరంలో ప్రజలు తాగు నీటి కోసం చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఇలా ధర్నాలు చేస్తున్న ప్రతిసారి కొన్ని ప్రాంతాల్లో పర్మినెంట్ ఉద్యోగులతో కొంతమేర నీటి సరఫరా జరుగుతున్నప్పటికీ, అది అరకొర గానే ఉండటంతో అనేక ప్రాంతాల్లో ప్రజలు తాగునీటి కోసం రోడ్ల మీదకు వచ్చి నిరసనలు, ఆందోళనలు చేస్తున్నారు. ముఖ్యంగా కొండవాలు ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు.జీవీఎంసీ తాగునీటి విభాగంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలకు శాశ్వత పరిష్కారం అయ్యే విధముగా పూర్తి స్థాయిలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అదే విధముగా నగర ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుచున్నాను..

# సభ్యులు అడిగిన వివరాలు అందజేయాలి

## జిల్లా పరిషత్ అధ్యక్షులు పిరియా విజయలి




**శ్రీకాకుళం, జూన్ 28, మేజర్‌న్యూస్:** సభ్యులు అడిగిన వివరాలను అందజేయాలని జిల్లా పరిషత్ అధ్యక్షులు పిరియా విజయ జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సభ్యులు 15వ ఆర్థిక సంఘం నిధులు వివరాలను అడుగగా పై విధంగా స్పందించారు. జిల్లా పంచాయతీల అధికారి కె. భారతి సౌజన్య పంచాయతీల ద్వారా చేపడుతున్న పనుల గూర్చి సభ్యులకు తెలియజేయగా టెక్కలి జడ్పీటీసీ దువ్వాడ వాణి మాట్లాడుతూ టెక్కలి పట్టణంలో శానిటేషన్ లేదని, లైట్లు వెలగడం లేదని జడ్పీటీసీకి ఉన్న నిధులతో అభివృద్ధి చేయాలని చెప్పగా జడ్పీటీసీ నిధులతో అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని జడ్పీ సీఈవో చెప్పారు. రణస్థలం జడ్పీటీసీ సీతారాం మాట్లాడుతూ కొత్త పంచాయతీలకు నిధుల గూర్చి అడుగగా అన్ని పంచాయతీలకు నిధులు వచ్చాయని ఆ జాబితా ఇస్తామని డిపిఓ భారతి సౌజన్య చెప్పారు. సరియైన సమయానికి నిధులు వచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని చెప్పారు. గత ప్రభుత్వం హయాంలో పంచాయతీలకు వచ్చిన నిధులు ఏమయ్యాయని ఎచ్చెర్ల శాసన సభ్యులు నడికుదిటి ఈశ్వరరావు నిలదీశారు. వంగర మండలంలో 29 పంచాయతీలతో శానిటేషన్ పై సమావేశం నిర్వహించామని, శానిటేషన్ కార్యక్రమాలు చేసేందుకు నిధులు లేవని వంగర ఎంపిపి ఉత్తరావల్లి సురేష్ ముఖర్జీ చెప్పారు. అందుకు 15వ ఫైనాన్స్ నిధులు విడుదల గూర్చి చెప్పగా నిధులు విడుదల జాబితా పంపనున్నట్లు డిపిఓ చెప్పారు. సభ్యులు అడిగిన వివరాలకు సంబంధించి కాపీలు అందజేయాలని జడ్పీ ఛైర్మన్ డిపిఓ ను ఆదేశించారు. చెత్త తరలింపు పై మేజర్ పంచాయతీల నుండి సేకరించి తగు చర్యలు తీసుకుంటున్నట్లు డిపిఓ చెప్పారు. సీజనల్ డిసీజ్ కాలం వస్తున్నందు వలన పారిశుధ్యం పై దృష్టి సారించాలని డిపిఓను జడ్పీ ఛైర్మన్ పిరియా విజయ ఆదేశించారు. డ్వామా పిడి సుధాకర్ ఉపాధి హామీలో జరుగుతున్న పనులపై సభ్యులకు వివరించారు. లావేరు జడ్పీటీసీ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు సరియైన పనులు కల్పించేందుకు ఉపాధి సిబ్బందికి ఆదేశాలు జారీ చేయాలని కోరారు. రైతులకు మేలు జరిగే పనులు చేయాలని కోరారు. మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని జడ్పీ ఛైర్మన్ చెప్పగా ఫీల్డ్ స్టాఫ్ కు మొక్కలు నాటే విధంగా ఆదేశాలు జారీ చేయనున్నట్లు పిడి వివరించారు. రణస్థలం జడ్పీటీసీ సీతారాం మాట్లాడుతూ బిటీ రోడ్లు ప్రక్కన చెరువులు ఉంటున్నాయని మట్టి వేయడం వలన నీరు నిలబడి పోతుందని చెప్పగా తొలగించేందుకు ఫీల్డ్ స్టాఫ్ కు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. గోకులాలకు సంబంధించి బిల్లులు అందలేదని సభ్యులు అడుగగా బిల్లులు అప్ లోడ్ చేసి బిల్లులు నేరుగా లబ్దిదారుల అకౌంట్లకు చేరుకునే విధంగా చర్యలు తీసుంటామని పిడి తెలిపారు. రాజాం నియోజకవర్గం సంతకవిటి మండలంలో ఫీల్డ్ ఆఫీసర్ ను ఎందుకు సస్పెండ్ చేశారని సంతకవిటి మండలం జడ్పీటీసీ, జడ్పీ ఉపాధ్యక్షులు సిరిపురపు జగన్ మోహనరావు అడుగగా విజయనగరం జిల్లా డ్వామా పిడి మాట్లాడుతూ ఫీల్డ్ ఆఫీసర్ సస్పెండ్ విషయం తనకు తెలియదని చెప్పారు. వంగర మండలంలో ఫీల్డ్ ఆఫీసర్ ను సస్పెండ్ చేశారని, ఎవరూ లేరని ఎవరినైనా వేయాలని వంగర ఎంపిపి ఉత్తరావల్లి సురేష్ ముఖర్జీ చెప్పగా విజయనగరం డ్వామా పిడిని అడుగగా ఫీల్డ్ ఆఫీసర్ కు చార్జింగ్ ఇవ్వనున్నట్లు పిడి చెప్పారు. ఖరీఫ్ సీజన్ లో సరఫరా చేసిన విత్తనాలు, పచ్చి రొట్ట విత్తనాలు, ఎరువులు, తదితర వాటిపై వ్యవసాయ శాఖ జెడి త్రినాధ స్వామి సభ్యులకు వివరించారు. తక్కువ భూమి ఉన్న రైతులకు, 'డి' పట్టా భూములకు అన్నదాత సుఖీభవ వర్తించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని సభ్యులు చెప్పగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని జెడి వివరించారు. రైతులు ఇప్పటికీ ఈకేవైసి చేసుకోలేదని చెప్పారు. డ్రోప్స్ వాడకం పై రైతులకు అవగాహన కల్పించాలని జడ్పీ ఛైర్మన్ జేడికి సూచించారు. రణస్థలం మండలంలో అభివృద్ధి పనులు మంజూరు చేశారని ఆ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎచ్చెర్ల శాసన సభ్యులు నడికుదిటి ఈశ్వరరావు చెప్పారు. మండలంలో రహదారులు, లావేరు మండలంలో కొన్ని రహదారులు బాగోలేవని చెప్పగా ఆ జాబితా అందజేయాలని జడ్పీ సీఈవో చెప్పారు. తోటపాలెం, కుషాలపురం గ్రామాలను మున్సిపల్ కార్పొరేషన్ లో చేర్చినందు వలన ఉపాధి హామీ పనులు, తదితరమైనవి రావడం లేదని దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టిలో పెట్టడమైనదని శాసన సభ్యులు ఈశ్వరరావు చెప్పారు. దీనిపై గజిట్ రావలసి ఉందని జడ్పీ సీఈవో తెలిపారు. కంచిలి మండలంలో డయాలసిస్ కేంద్రం ఉందని అక్కడ 3 ఫీడర్లు ఉన్నప్పటికి చెప్పగా విద్యుత్ సరఫరా సరిగా రావడం లేదని జడ్పీ ఛైర్మన్ చెప్పగా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుంటామని ఈపిడీసియల్ అధికారులు చెప్పారు. హుద్ హుద్ కాలనీకి విద్యుత్ సరఫరాకు అమౌంట్ పే చేస్తామన్నా పవర్ సప్లయ్ చేయడం లేదని కాలనీ వాసులు చాలా ఇబ్బందులు పడుతున్నారని టెక్కలి జడ్పీటీసీ దువ్వాడ వాణీ చెప్పగా అమౌంట్ పే చేస్తే పవర్ సప్లై చేస్తామని ఈపిడీసియల్ అధికారులు చెప్పారు. జల వనరుల శాఖ పై ఎస్ఈ సుధాకర్ చేపడుతున్న పనులు గూర్చి వివరించారు. రణస్థలం మండలంలో ఉన్న సాగునీటి సమస్యల పై జడ్పీటీసీ సీతారాం అడుగగా సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. నారాయణపురం కాలువల వద్ద షట్టర్లు ఎప్పుడు ఏర్పాటు చేస్తారని, ఇప్పటికే నీరు సరఫరా అవుతుందని శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్ అడుగగా 15 రోజుల్లో షట్టర్లు వేస్తామని ఎస్ఈ సుధాకర్ చెప్పారు. నాగావళి కుడి, ఎడమ కాలువలు ఆధునికీకరణ ప్రతిపాదనలు చేయగా గత ప్రభుత్వంలో మంజూరైనదని, కానీ అది కార్య రూపం దాల్చలేదని ఆ పనులు పునరుద్ధరించాలని, ఈ కాలువల ద్వారా సుమారు 70 ఎకరాలకు సాగునీరు అందుతోందని, ఆధునికీకరణ పనులు జరిగితే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని శాసన మండలి సభ్యులు చెప్పారు. శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ నారాయణపురం కాలువ నుండి సాగునీరు ఎప్పుడు విడిచిపెడతారని, అలాగే కళింగపట్నానికి నీరు ఎప్పుడు విడిచిపెడతారని ఎస్ఈ ని అడుగగా జూలై 15లోగా సాగునీరు విడిచిపెడతామని చెప్పారు. ఆర్డబ్ల్యూఎస్, వైద్య ఆరోగ్య శాఖ, తదితర శాఖలపై సభ్యులు మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్, జడ్పీ సీఈవో ఎల్ఎన్ వి శ్రీధర్ రాజ, జడ్పీటీసీ, ఎంపీపీలు, శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టుకు ఐతమ్ సన్మానం



**టెక్కలి, జూన్ 28, మేజర్‌న్యూస్:** ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజనీరింగ్ కాలేజీలో ప్రెస్ కోఆర్డినేటర్ గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన సీనియర్ పాత్రికేయుడు సంపతిరావు విశ్వనాథంకు కళాశాల యాజమాన్యం శని వారం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ వి. వి.నాగేశ్వరరావు, సెక్రటరీ ఎల్.ఎల్. నాయుడు, కోశాధికారి టి. నాగరాజులు మాట్లాడుతూ అంకిత భావంతో విధులు నిర్వహించిన విశ్వనాథంను ప్రశంసించారు. కళాశాల అభివృద్ధినీ, విద్యార్థుల విజయాలను సమాజానికి చేరవేస్తూ ఒక వారధిగా తనవంతు పాత్రను పోషించారన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో యాజమాన్యంతో పాటు ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. యస్. శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ టి. నాగాశేషు, ఎస్టేట్ మేనేజర్ పిరియా రమేష్ కుమార్, చీఫ్ అకౌంట్ ఆఫీసర్ నరసింహ రాజు, అడ్మిషన్ విభాగం అధికారి బి. వి. జి. మురళీ కృష్ణ, హెచ్ ఆర్ శ్రీ ధ ర్, వెల్ఫేర్ ఆఫీసర్ సుధీర్, హెడ్ క్యాషియర్ చంద్రశేఖర్, గ్రంధాలయ అధికారి డాక్టర్ ఎం.వి.సుబ్బారావు, పిరియా సురేష్ కుమార్, పరిపాలన విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల సమ్మెతో పారిశుధ్య లోపం



**పలాస, జూన్ 28, మేజర్‌న్యూస్:** ఉద్దాన ప్రాంత ప్రజానీకానికి ప్రధాన కూడలిగా ఉన్న పలాస –కాశీబుగ్గ పురపాలక సంఘంలో గత మూడు రోజుల నుంచి పారిశుధ్య కార్మికులు చేపట్టిన సమ్మె వల్ల మున్సిపాలిటీలో పారిశుధ్య లోపం ఏర్పడింది.ఎక్కడ చెత్త అక్కడే పోగుపడి ఉండటం వల్ల ప్రజారోగ్యం దెబ్బతిన్నమే కాక కలరా,మలేరియా,డయేరియా,డెంగ్యూ వంటి అనేక రోగాలు ప్రబలిపోయే ప్రమాదం ఉందని కో ఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్ ఆందోళన వ్యక్తం చేశారు.శనివారం పలాస –కాశీబుగ్గ పురపాలక సంఘం సర్వసభ్య సమావేశం స్థానిక చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో పారిశుధ్య కార్మికులు సమ్మె వల్ల పారిశుధ్యం లోపిస్తే జరిగే ప్రమాదాన్ని ముందస్తుగా కో ఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్ సభ దృష్టి తీసుకొని రాగా.. చైర్మన్ బల్ల గిరిబాబు జోక్యం చేసుకొని దాదాపు పది సంవత్సరాల నుంచి పారిశుధ్య కార్మికులకు రావలసిన పిఎఫ్ ఖాతా విషయంలో గత పాలకవర్గం హయంలో జరిగిన నిర్లక్ష్యం వల్ల కొంతమేర పారిశుధ్య కార్మికులు నష్టపోయినప్పటికీ, ప్రస్తుతం వారికి న్యాయంగా దక్కవలసిన పిఎఫ్ విషయంలో మున్సిపల్ కమిషనర్ సంబంధిత పిఎఫ్ అధికారులతో మాట్లాడి కొద్ది రోజుల్లో సమస్య పరిష్కరించే అవకాశం ఉందని ఆయన వివరించారు.అదేవిధంగా మున్సిపాలిటీలో పెరుగుతున్న జనాభా అవసరాలకు తగ్గట్టుగా పారిశుధ్య కార్మికులను దాదాపు 25 మందిని అదనంగా నియమించేందుకు తగిన చర్యలు తీసుకోనున్నట్లు బల్ల గిరిబాబు స్పష్టం చేశారు.కౌన్సిలర్ కర్రి.మాధవరావు మాట్లాడుతూ..తమ వార్డు పరిధి తాళభద్ర లో వేలాదిమంది నిత్యం రాకపోకలు సాగించే రహదారి మరమ్మతు విషయంలో ఒక దశాబ్ద కాలం నుంచి సమస్య అలాగే ఉందని,కనీసం మున్సిపల్ సాధారణ నిధుల నుంచి ఈ రహదారికి మరమ్మతులు చేపట్టాలని ఆయన కోరారు.ఈ అంశంపై చైర్మన్ బల్ల గిరిబాబు మాట్లాడుతూ.. తాళభద్ర రహదారి విషయంలో ఇది ఆర్ అండ్ బి పరిధిలో ఉందని,దాదాపు వజ్రపుకొత్తూరు నుంచి కాశీబుగ్గ వరకు 32 కోట్ల రూపాయలు ఖర్చుతో నిర్మిస్తున్న ఈ రహదారి పనులు కాంట్రాక్టరు నిర్లక్ష్యం వల్ల కొంతమేర ఆగిపోయిందని,కాబట్టి ఆర్ అండ్ బి అధికారులకు ఒక లెటర్ పెట్టి మున్సిపల్ నిధులతో కొంత మేరకైనా ఈ పనులు జరిగేటట్లు చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.గడపగడప కార్యక్రమం కింద కొన్ని అభివృద్ధి పనులు పూర్తయినప్పటికీ, ఇంతవరకు కాంట్రాక్టర్ కు నీలాపురం కాలనీ, తాళభద్ర కాలనీ లలో చేపట్టిన అభివృద్ధి పనులకు సకాలంలో బిల్లులు చెల్లించాలని కౌన్సిలర్ కర్రి.మాధవరావు కోరారు.మున్సిపాలిటీలో బ్యూటిఫికేషన్ కింద కొన్ని ప్రధాన ప్రభుత్వ స్థలాల్లో మొక్కలు నాటేందుకు కొన్ని ప్రాంతాలను ఎంపిక చేయాలంటూ..సీనియర్ కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ సభ దృష్టికి తీసుకువచ్చారు.మున్సిపాలిటీకి తలమానికంగా ఉన్న కేటి రోడ్డు డివైడర్ మధ్య మొక్కలను నాటాలని కోరారు.చైర్మన్ బల్ల గిరిబాబు మాట్లాడుతూ.. కేటి రోడ్డు తో పాటు పురుషోత్తపురం,ఆంధ్ర బ్యాంకు రోడ్డు, ఎర్ర చెరువు,ముత్యాలమ్మ కోనేరు,ప్రభుత్వ కళాశాల గ్రౌండ్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్, కోసంగిపురం జంక్షన్ నుంచి మూడు రోడ్లు జంక్షన్ తదితర ప్రాంతాల్లో బ్యూటిఫికేషన్ లో భాగంగా విరివిగా మొక్కలు నాటాలని ఆయన సూచించారు. చాలా రోజుల నుంచి తిలక్ నగర్ లో పవర్ బోరు మరమ్మత్తులకు గురి కావడంతో స్థానిక వార్డు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని,తక్షణం అక్కడ పవర్ బోర్ మరమ్మతు చేయాలని కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ కోరారు.అలాగే వార్డులో జంగిల్ క్లియరెన్స్ చేపట్టాలని కోరారు.సమావేశంలో వైస్ చైర్మన్ మీసాల సురేష్ బాబు మాట్లాడుతూ అజెండాలో 16 వ అంశం విషయానికి వస్తే అంబుసోలి,ప్రకాష్ నగర్, ఇందిరా కాలనీ,ముత్యాలమ్మ కోనేరు వద్ద హెచ్ డీ పి ఈ పైప్ లైన్ పనులు వేసేందుకు నామినేషన్ పద్ధతి ద్వారా కాంట్రాక్టర్ కు ఇవ్వద్దని టెండర్ పిలవాలని ఆయన సభ దృష్టిని తీసుకువచ్చారు.ఈ సమావేశంలో చైర్మన్ బల్ల గిరిబాబు మాట్లాడుతూ.. పురపాలక సంఘంలో మౌలిక రంగ సౌకర్యాలతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో పెద్దపీట వేస్తున్నామని,సీసీ రోడ్లతోపాటు మంచినీటి సౌకర్యం,వీధి దీపాల నిర్వహణ,పారిశుధ్యం మెరుగుదల,ఆరోగ్య విషయంలో అర్బన్ హెల్త్ సెంటర్ల అభివృద్ధికి మౌలిక రంగ సౌకర్యాలు కల్పన తదితర అంశాలతో పాటు అత్యవసర పరిస్థితుల్లో కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయిస్తున్నామన్నారు. పాలకవర్గంలో కౌన్సిలర్ తోపాటు అధికారులు సహకరిస్తే..మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుగలమని అందుకు అందరూ తోడ్పాటు ఇవ్వాలన్నారు.ఈ సమావేశంలో ఇన్చార్జి కమీషనర్ డిఇ కనకరాజు,మున్సిపల్ వైస్ చైర్మన్ బోర.కృష్ణారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు రోణంకి శ్రీనివాస్,కౌన్సిలర్లు దుర్గా శంకర్ పండా,బెల్లాల శ్రీనివాస్,బోర. చంద్రకళ,బడగల సుజాత,శిష్టు బృందావతి గోపి,దున్న నిర్మల,గురిటి సూర్యనారాయణ, డిక్కల ఆనంద్,పప్పల ప్రసాద్,జోగ.త్రివేణి, బళ్ళ రేవతి,తంగుడు ఆశారాణి,సప్ప అమ్మోజి, సవర సోమేశ్, పురపాలక సంఘ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కంద్రూంలో జాతీయ గౌరవ వర్స్ వేడుక



**డుంబ్రిగుడ, జూన్ 28, మేజర్‌న్యూస్:** మండలంలోని కంద్రుం పంచాయతీలో స్థానిక సర్పంచ్ కె, హరి ఆధ్వర్యంలో శనివారం జన్ జాతీయ గౌరవ వర్స్ వేడుక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మమ్మల్ని చేస్తున్న సీఎం జన్మన్ గృహ నిర్మాణ పథకం జలజీవన్ మిషన్, ఈ శ్రమ్ ఆయుష్మాన్ భారత్ ,ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన కార్యక్రమాలపై గిరిజనులకు అధికారులు అవగాహన పరిచారు. ఈ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని సర్పంచ్ హరి కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎస్ ఆనంద్, వైద్య సిబ్బంది, సచివాలయ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



**చింతపల్లి, జూన్ 28, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటా మని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అన్నారు. శనివారం చింతపల్లి వచ్చిన ఆయన స్థానిక రెవెన్యూ కార్యాలయం లో తనిఖీలు నిర్వహించా రు.అనంతరం ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మన్య ప్రాంతం లో పర్యాటక అభివృద్ధి కూడా త్వరిత గతిన అభివృద్ధి చెందుతుంద న్నారు.జిల్లాలోని మేజర్ పంచాయతీ లలో చింతపల్లి పంచాయతీ ముఖ్యమైనదని అన్నారు. ఈ ప్రాంతంలో రహదారికి ఇరువైపుల మురుగు కాలువలు నిర్మాణం, ప్రధాన రహదారి కి మధ్యలో డివైడర్ తదితర అభివృద్ధి అవసరమన్నారు.డివైడర్ ,కాలువలతో కలిపి సుమారు 70 అడుగుల వరకు రహదారి విస్తరణ చేపడతామన్నారు. మన్య ప్రాంత పర్యటనకు వచ్చే పర్యాటకులకు ఇబ్బం దులులేకుండా ,ప్రమాదాలు సంభవించకుండా చర్యలు తీసుకుంటామన్నారు. స్థానిక వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలకు ముందు భాగం గా ఏర్పాటు చేసుకున్న పోర్టికో లను తొలగించుకోవడం జరిగిందన్నారు.అదే క్రమంలో రెవెన్యూ శాఖ ఇచ్చిన మార్కింగ్ ప్రకారం దుకాణాల ను తొలగించి, అధికారులతో సహకరించారని ఆయన అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సిబ్బంది చర్యలు తీసు కోవాలని, గతం లో కొనుగోలు చేసిన భూముల రిజిస్ట్రేషన్ లకు అవసరమైతే సివిల్ కోర్టు ల ద్వారా పరిష్కారం పొందాల న్నారు. రహదారి విస్తరణ లో దుకాణాలు కోల్పోయిన గిరిజనులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామన్నారు. అనంతరం రెవెన్యూ కార్యాల య సిబ్బంది హాజరును ఆయన పరిశీలించారు.భూ సమస్యల పై సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చిరంజీవి నాగ వెంకటసాహిత్, స్థానిక తహ సీల్దార్ రామకృష్ణ,ఎం పి డి ఓ శ్రీనివాసరావు, డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్ రావు, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ కృష్ణమూర్తి సర్వేయర్ సుభాకర్,కూటమి నాయకులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి పట్ల అంకిత భావంతో సేవలు అందించిన వ్యక్తి సత్యబాబు

### ఎం ఈ ఓ ప్రసాద్, ఎం పి డి ఓ శ్రీనివాసరావు



**చింతపల్లి, జూన్ 28, మేజర్‌న్యూస్:** విద్యార్థులు ను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దేందుకు, అదే క్రమంలో ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లే విషయంలో ఉపాధ్యాయులదే గురుతర బాధ్యతని మండల విద్యా శాఖాధికారి పనసల ప్రసాద్ , ఎం పి డి ఓ యు ఎస్ వి శ్రీనివాసరావు లు అన్నారు. స్థానిక గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహ ఆశ్రమ పాఠశాల -1 (సి ఏ హెచ్ స్కూల్) ఆవరణ లో ఏర్పాటుచేసిన ఆ పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ బౌర్తి గ్రామ పాఠశాల ఉపాధ్యాయుడు గొర్లె సత్యబాబు ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి సభాధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాగిన రామరాజు పడాల్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ 39 ఏళ్ల పాటు వివిధ పాఠశాలలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు గా పనిచేసి ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దార ని అన్నారు. ఆయన సర్వీసులో ఎక్కడ మచ్చలేని విధంగా, సమయపాలన పాటిస్తూ విధులు నిర్వర్తించా రని వక్తలు కొనియాడారు. అంకిత భావంతో పనిచేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు అధికారుల మన్ననలు పొందారన్నారు. ఆయన సేవలను మన్యప్రాంత ప్రజలు మరువలేరని అన్నారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సత్యబాబు, కళావతి దంపతులను గజమాలతో సత్కరించారు. ఈ కార్య క్రమంలో స్కూల్ కాంప్లెక్స్ పీ జీ., హెచ్ఎం రామరాజు పడాల్, ఎస్ టి ఓ. శంకర రావు, ఏపీజిఇఎ విశాఖ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి అసోసియేటెడ్ ప్రెసిడెంట్ గసాడి పద్మనాభం, పి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షుడు యు వి గిరి, ఏపీ సిపి ఎస్ ఈ ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుముల వెంకటరమణ, ఏపీ టి ఎఫ్ నాయకులు దేపూరి శశి కుమార్, లోతుగడ్డ జెర్రెల పీజీ హెచ్ ఎం లు, ఎస్ వి రమణ సింహాచలం అధిక సంఖ్యలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయునిలు, సత్య బాబు కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## పీజీ సెట్ పరీక్షల్లో 186వ ర్యాంక్

### మన్యం ఆణిముత్యం కొర్ర. సంజనా



**డుంబ్రిగుడ, జూన్ 28, మేజర్‌న్యూస్:** మండలంలోని అరకు సంత బయలు గ్రామానికి చెందిన కొర్ర. భూపాల్, అన్నపూర్ణ దంపతుల కుమార్తె కొర్ర. సంజనా విద్యార్థిని పీజీ సెట్ పరీక్షల్లో సైకాలజీ సబ్జెక్టులో 186వ ర్యాంక్ సాధించడంతో తల్లిదండ్రులతో పాటు కుటుంబీకులు విద్యార్థినికు అభినందించారు. దీంతో పలువురు మాట్లాడుతూ మన్య ప్రాంతంలో మట్టిలో మాణిక్యం లాంటి అనేకమంది విద్యార్థులు ఉన్నారని ఇటువంటి విద్యార్థులను ప్రభుత్వం సహకరిస్తే వారి విద్యను మరింత మెరుగు పరుస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ పథకాలపై అవగాహన



**డుంబ్రిగుడ, జూన్ 28, మేజర్‌న్యూస్:** కొల్లాపూటు గ్రామపంచాయతీ సచివాలయం కేంద్రంలో వై.కొల్లాపూటు రెవెన్యూకు సంబంధించి గ్రామాల గిరిజనులకు స్థానిక సర్పంచ్ పి. రామ్మూర్తి అధ్యక్షతన సెక్రటరీ గురుమూర్తి పర్యవేక్షణలోభాగంగా శనివారం దర్తి అబజన్ భగీరథి అభియాన్ కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటరీ సర్పంచ్ పలువురు మాట్లా డుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు అమలు చేస్తున్న పథకాలపై గిరిజనులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈశ్రమం కార్డులు 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జి సుందర్రావు, పెసా కమిటీ సభ్యులు చిరంజీవి, భీమరాజు, వార్డు సభ్యులు, గ్రామ పెద్ద నూకన్న, నేచర్ సంస్థ కోఆర్డినేటర్ చలం, సచివాలయం సిబ్బంది గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## లోతేరులో ఈకెవైసి రిజిస్ట్రేషన్



(ఈకెవైసి రిజిస్ట్రేషన్ చేస్తున్న దృశ్యం)

**అరకులోయ, జూన్ 28, మేజర్‌న్యూస్:** మండలంలోని మారుమూల గిరిజన గ్రామం లోతేరులో సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం (ఐసిడిఎస్) అరకులోయ ప్రాజెక్టు అధికారిణి కె.శారద ఈకెవైసి రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అంగన్వాడీ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు, లోతేరు అంగన్వాడీ కార్యకర్త దురియా.నాగమ్మ సహకారంతో ఈకెవైసి నమోదు ప్రక్రియ కొనసాగింది. లోతేరు అంగన్వాడీ కేంద్రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శిబిరంలో తోడుబంధ,ఆడారి, కాగువలస,పెదవలస,బొర్రా కాలువలస,కికిట్ గుడ తదితర గ్రామాలకు చెందిన లబ్ధిదారులు హాజరై ఈకెవైసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.గత కొంతకాలం నుంచి నిలిచిపోయిన ఈకెవైసి రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొంతమేర పూర్తి కావడంతో అరకులోయ ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారిణి కె. శారద సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు లక్ష్మి,పులమతి, నరసమ్మ,బినోని,సిడిపిఓ టెక్నికల్,ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 28, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తూరు మేజర్ పంచాయితీ పరిధిలోని 33/11 కేవీ కసింకోట సబ్‌స్టేషన్ మరమ్మతులు, హెచ్ టి/ ఎల్ టి లైన్లు కింద ఉన్న చెట్టుకొమ్మలు తొలగింపు కారణంగా కొత్తూరు సెక్షన్ కార్యాలయం పరిధిలో గల సంపతిపురం, సత్తమ్మ కాలనీ, టి.వెంకుపాలెం, విస్సన్నపేట గ్రామాలకు సోమవారం అనగా తేది: 30-06-2025, ఉదయం 9 నుండి మధ్యాహ్నం వరకు గృహ అవసరాల విద్యుత్, వ్యవసాయ విద్యుత్ సరాఫరా నిలిపివేయడం జరుగుతుందని కశింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ తెలిపారు. కావున వినియోగదారులు అందరూ సహరించాలని కోరుతున్నామన్నారు.

## బోయిన కుటుంబాన్ని పరామర్శించిన కిల్లి రామ్మోహన్



**కోటబొమ్మాళి, జూన్ 28, మేజర్‌న్యూస్:** టిడిపి రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర కళింగ కోమటి సంఘం అధ్యక్షులు బోయిన గోవిందరాజులు, టీడీపీ మండల పార్టీ అద్యక్షుడు బోయిన రమేష్‌ల మాతృమూర్తి ప్రేమకుమారి ఇటీవల మృతి చెందడంతో శనివారం డాక్టర్ కిల్లి రామోహనరావు, టెంకాల గుప్తలు పరామర్శించి ఓదార్చారు. అమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాడ సంతాపం వ్యక్తం చేశారు. అలాగే పలువురు నాయకుడు బోయిన కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి బిజెపి నాయకులు నిత్యవసర సరుకులు పంపిణీ



**టెక్కలి, జూన్ 28, మేజర్‌న్యూస్:** ఆది ఆంధ్ర వీధికి చెందినటువంటి బిజెపి మండల ఉపాధ్యక్షులు పెనిమింటి ఉమాబాబు యొక్క సంబంధికులు ఇటీవలి నిరుపేద కుటుంబానికి చెందిన పెనిమింటి జగదీష్ హఠాత్ మరణం చెందడం జరిగింది. దీనికి టెక్కలి బిజెపి నాయకులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అతను భార్య పినిమింటి దన లక్ష్మికి నిత్యవసర సరుకులు అందజేసి తమవంతు సహకారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ, బీజేపీ మోర్చా జిల్లా అధ్యక్షులు జన్ని పరమేశ్వరరావు,మాజీ మండల అధ్యక్షులు గునామీన కుమార్, నియోజకవర్గ కోబికన్వీనర్ నడిపూరి లక్ష్మీనారాయణ, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ధవళ వెంకటేష్,మండల ఉపాధ్యక్షులు పిట్ట రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

## ఖరీఫ్ రైతులకి పూర్తస్థాయిలో సాగునీరు అందించాలి



**కోటబొమ్మాళి, జూన్ 28, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఖరీఫ్ రైతాంగానికి అవసరమైన పూర్తస్థాయిలో సాగునీరు అందించడానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో శనివారం ఖరీఫ్ కు రైతులకు సాగునీరు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నీటిపారుదల శాఖ అధికారుతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక సాగు వచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులకు అవసరైన సూచనలు సలహాలు అందించాలని అన్నారు. రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో వంశధార కుడి ఎడమ కాలువా ఆయకట్టు నుంచి సాగునీరు రైతులకు వచ్చే నెల 2న నీరు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ముందుగా రిజర్వాయర్లల్లో నీటి నిల్వలు పెంచి శివారు ప్రాంతాలకు సైతం నీరు చేరేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముందుగా చెరువులను నీటితో నింపాలని సూచించారు. వ్యవసాయ పనులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన చోట అత్యవసర మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. కాలువాల ద్వారా నీటి సరఫరా ఇబ్బందులు ఉన్న ప్రదేశాల్లో ఉంటే వాటిని తక్షణమే తొలగించి సజావుగా సాగునీరు అందేలాచర్యలు తీసుకోవాలని అన్నారు. గొట్టాబ్యారేజీలో ఇబ్బటి వరకు 1400క్యూసెక్కులు నీరు నిల్వలు చేయడం జరిగిందని మంత్రికు నీటిపారుదల శాఖ అధికారులు వివరించారు. అవసరమున్న ప్రాంతాల్లో తాక్కాలిక సిబ్బందిని నియమించు కోని వారు కాలువాల్లో ప్రవహిస్తున్న నీరు వృదాకాకుండా పర్యవేక్షణ చేసేందుకు అవకాశం ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు స్వర్ణకుమార్, శేఖర్‌రావు, శ్రీధర్ తదితరులు పాల్లొన్నారు.

## జీవాలకు ఉచిత నట్టల నివారణ మందులు



**కోటబొమ్మాళి, జూన్ 28, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం గొర్రెలకు. మేకలకు ఉచితంగా అందిస్తున్న నట్టల నివారణ మందులను యాదవులు, గొర్రెల కాపర్లు సద్వినియోగం చేసుకోవాలని టెక్కలి ఉప సంచాలకులు డా.చందక నరసింహులు అన్నారు. శనివారం మండలంలో గల చిట్టివలస , గంగరాం పంచాయతీలో ఉచితంగా సన్న జీవాలలో (గొర్రెలు/మేకలు) నట్టల నిర్మూలన మందులను పంపిణీ చేశారు. కోటబొమ్మాళి మండలంలో.. మొత్తం 69868 సన్నజీవాలు లక్ష్యం కాగా.. ఇప్పటివరకు సుమారు 14000 పైచిలుకు పూర్తి చేయటం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యకమ్రంలో కోటబొమ్మాలి సహాయ సంచాలకులు డా.మందా లోకనాథం, పశు వైద్యులు డా.కిరణ్ కుమార్ లఖినేని, పశువైద్య సహాయకులు వెంకటేష్, తరుణమ్మలు, సత్య రాజ్ కుమార్, గణపతి మొదలగు ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు..

## కోటబొమ్మాళికి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా

### – వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, జూన్ 28, మేజర్‌న్యూస్:** కోటబొమ్మాళిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా అని రాష్ట్ర వ్యవసాయ, మత్యకార, పాడిపరిశ్రమ, పశుసంవర్ధక శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన శనివారం మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను శంఖుస్థాపన, ప్రారంబోత్సవం చేశారు. రూ. 1.8 కోట్లుతో నిర్మించిన ఉప ఖజాన భవనాన్ని, రూ. 194.21లక్షలు నిర్మించిన జిల్లా పరిషత్ బాలికల అనుబంధ వసతి గృహాన్ని, రూ. 9లక్షలతో నిర్మించి సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. అలాగే తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా రూ. 61 లక్షలతో నిర్మాణం చేపడుతున్న అన్నాక్యాంటీన్ భవనానికి, ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుర గా 60 లక్షలతో నిర్మించబోతున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిణానికి, పాత పిష్ మార్కెట్ దగ్గర రూ. 20లక్షలతో నిర్మించనున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిణానికి, పాత పట్నం అవ కమ్మవారి గుడి పక్కనుంచి ఊరమ్మతల్లి ఆలయం వరకు రూ. 30లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త పేటకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు వెళ్ళిపోవడంతో కోటబొమ్మాళి బోసిపోయిందని, అందుకే డిసిసిబి బ్యాంకు, సబ్ రిజిష్టర్ కార్యాలయం నిర్మించి, షాపులను నిర్మించి, టెక్కలి నుంచి శ్రీకాకుళం వెళ్ళే బస్సులను కోటబొమ్మాళి మీదుగా వెళ్ళేవిధంగా చేసి కోటబొమ్మాళికి పూర్వపు వైభవం తీసుకువస్తానన్నారు. అలాగే రూ. 80లక్షల వ్యయంతో కొత్త పేట నుంచి కోటబొమ్మాళి పెద్ద చెరువు వరకు రోడ్డుకు మధ్యలో సెంటర్ ల్కెటింగ్ ఏర్పాటు చేయటం



జరుగుతుందని, కోటబొమ్మాళి మండల కేంద్రంలో గల అన్ని వీధులకు సీసీరోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో కోటబొమ్మాళికి డిగ్రీ కళాశాల మంజూరు చేసినా ప అవసరం లేదని గత వైసీపీ రిపోర్టు ఇవ్వడంతో అది రద్దు అయిందని, మళ్ళి డిగ్రీ కళాశాల మంజూరుకు చర్యలు చేపడుతున్నానని త్వరలో మంజూరు అవుతుందని వ ఎంత్రి తెలిపారు. కోటబొమ్మాళిలో బాలికల పాఠశాలకు నేనే అనుమంతులు తీసుకువచ్చి భవనాలు నిర్మించి ప్రారంభించానని, బాలికల పాఠశాలకు కాంపౌడ్ వాల్ నిర్మాణా నికి, దానిపైన పించింగు నిధులు మంజూరు చేయటం జరిగిందని అవి త్వరలో నిర్మాణం జరుగుతుందన్నారు. అలాగే జిల్లా విద్యాశాఖ అధికారితో ఫోన్లో మాట్లాడి బాలికలంతా బాలికల పాఠశాలలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుబంధ వసతి గృహానికి వార్డెన్ను నియమించాలని, బాలికలు వసతి గృహంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహనరావు, సంచాలకులు ఖజాన, లెక్కలు, జిల్లా ట్రెజరి అధికారి సీహెచ్. రవికుమార్, టెక్కలి ఆర్‌డీవో క్రిష్ణమూర్తి, స్థానిక తహసీల్ధార్‌అప్పలరాజు, ఎంపీడీవో ఫణీంద్రకుమార్, కింజరాపు హరివరప్రసాద్, బోయిన గోవిందరాజులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రావుపల్లిలో భజన కార్యక్రమం

## తొలిదశమి నుంచి ఆవిటివరకు కార్యక్రమం



**గరుగుబిల్లి, జూన్ 28, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో జగన్నాథ స్వామి రథయాత్ర కార్యక్రమంలో భాగంగా తొలిదశమి నుంచి ఆవిటి వరకు ప్రతిరోజు సాయంకాలం శ్రీ ఉమా రామలింగేశ్వర భజన బృందం గురువు అయిన బంకుపల్లి సూర్య నారా యణశర్మ, గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్)ల ఆధ్వర్యంలో భజన కార్యక్రమమును నిర్వహిస్తున్నారు. శ్రీబలబద్ర, సుభద్రదేవి, జగన్నాథ స్వామి రథయాత్ర పర్వదినాలను పురస్కరించుకుని ఈభజన కార్య క్రమమును నిర్వహిస్తున్నామని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి భజన బృందం గురువు అయినటువంటి బంకుపల్లి సూర్యనారాయణ శర్మ తెలిపారు. అదే విధముగా గ్రామం లోని ఆయా వీధుల్లోని రామాలయా లతో పాటు,శ్రీసంతోషిమాత అమ్మ వారి ఆలయం, శ్రీ ఉమా రామలింగే శ్వర స్వామి ఆలయం, శ్రీఅయ్యప్ప స్వామి ఆలయాల్లో భజన కార్యక్ర మమును నిర్వహించడం జరుగు తుందని ఈసందర్భంగా సూర్యనారా యణశర్మ తెలిపారు. ఈకార్యక్రమం లో భజన బృందం సభ్యులు రమేష్ , చింతాడ తవిటాచారి, త్రినాథ స్వామి, శంకర్రావు, జి సత్యనారా యణ, ఎం శివున్నాయుడు,వై శివున్నాయుడు, శంకరమ్మ, పరశు రాం, బలరాంనాయుడు దాలి నాయుడు, డి సత్యనారాయణ,ఏ పోలి,చింతాడ రుద్రకోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్పీ ధరలకే ఎరువులు విక్రయించాలి

## అధిక ధరలకు విక్రయిస్తే షాప్‌లు సీజ్: ఏవో చింతల భారతి



**మక్కువ, జూన్ 28,(మేజర్ న్యూస్) :** ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ రేట్లకే ఎరువులు విక్రయించాలని , అధిక ధరలకు విక్రయిస్తే షాపులు సీజ్ చేస్తామని మక్కువ మండల వ్యవసాయ అధికారిణి చింతల భారతి హెచ్చరించారు. శనివారం నాడు తమ కార్యాలయంలో మండలంలో గల ఎరువుల షాపుల డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎరువులు ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఎరువులు ఎమ్మార్పీ రేట్లు కే రైతులు విక్రయించాలని తెలిపారు. అధిక ధరలకు విక్రయిస్తే షాపులు సీజ్ చేసి, లైసెన్స్. లు రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రత్యేకించి యూరియా అమ్మకాలపై లింకులు పెట్టరాదని సూచించారు. యూరియా రైతులకు మరింత అందుబాటులో ఉంచేందుకు పిఎసిఎస్ లలో , రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంచడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. మక్కువ మండలం నుండి ఒరిస్సాకు ఎరువులు సరఫరా అవుతున్నట్టు వచ్చిన ఆరోపణలో వాస్తవం లేదని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల కాలంలో ఎరువులు అమ్మకాలకు సంబంధించి డీలర్ల బిల్లు బుక్కుల తో పాటు స్టాక్ రిజిస్టర్లు ఆమె పరిశీలించగా , ఏ ఒక్క డీలర్ నుంచి కూడా ఎరువులు ఒరిస్సా రైతులకు విక్రయించినట్లు ఆధారాలు కనిపించలేదు. సరిహద్దు గ్రామాల్లో నివాసం ఉంటున్న ఒడిస్సా రైతులకు , ఇక్కడ వారికి బంధువులను ఉండటంతో , వారి ఆధార్ కార్డులు ద్వారా వారిచేత తంబ్ వేయించుకొని కొంతమంది ఎరువులు తీసుకు వెళ్తున్నారు. మన మండల రైతులే వచ్చి ఎరువులు కొనుగోలు చేయడం వల్ల అటువంటి వారికి అభ్యంతరం తెలపలేకపోతున్నామని ఈ సందర్భంగా తెలిపారు. గడిచిన రెండు మూడు రోజులుగా మక్కువ మండలంలో గల ఏ ఎరువులు దుకాణం నుండి కూడా యూరియా ఒరిస్సా రాష్ట్ర రైతులకు విక్రయించలేదని బిల్లు బుక్ , స్టాక్ రిజిస్టర్ పరిశీలించి నిర్ధారించారు. ఇక ముందు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన రైతులకు ఎరువులు అమ్మకాలు సాగించరాదని ఈ సందర్భంగా ఎరువుల డీలర్లకు ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో మండలం ఎరువుల డీలర్లు హాజరైనారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

## గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి



**పాచిపెంట/ సాలూరు, జూన్ 28, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన మూడు లక్షల రూపాయల చెక్కులను మంత్రి గుమ్మిడి సంధ్యారాణి లబ్ధిదారులకు అందజేశారు. నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ ఉంటారని ఆమె అన్నారు. ఈ సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రతి పాటి రాజారావుకి రూ.45,751 (సాలూరు), గుల్లిపల్లి రియానిషి శ్రీనిధికి రూ.1,85,701 (పిట్టాడ ,మెంటాడ), ఎర్ర మురళి కృష్ణకి రూ.85,000 ( పిట్టాడ , మెంటాడ ), మంజూరు చేయబడింది. మొత్తం రూ.3,00,503 విలువైన చెక్కులు లబ్దిదారుల చేతికి మంత్రి అందచేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మరియు మంత్రి గుమ్మిడీ సంధ్యారాణి కి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఆనారోగ్య సమస్యల సమయంలో అందిన ఈ ఆర్థిక సహాయం తమ కుటుంబానికి ఎంతో దోహదపడిందని వారు పేర్కొన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా ప్రజలకు సకాలంలో ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం అన్నిరకాలుగా కృషి చేస్తుందని మంత్రి గుమ్మిడీ సంధ్యారాణి అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రతి వ్యక్తికి మద్దతు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు.

# ఏయూలో ఘనంగా రాజా విక్రమ్ దేవ్ జయంతి వేడుకలు



**విశాఖపట్నం, జూన్ 28, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం కి భూములు దానం చేసిన మహారాజా విక్రమ్ దేవ్ వర్మ బహదూర్ 156 వ జయంతి వేడుకలు శనివారం వర్సిటీలో ఘనంగా నిర్వహించారు. ఆ మహాసంస్థాన్ యువరాజు విశ్వేశ్వర చంద్రచూడ్ దేవ్ రాజా ఈ సందర్భంగా ఆంధ్రా యూనివర్సిటీకి చెందిన జయపూర్ విక్రమ్ దేవ్ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీకి లక్ష రూపాయల వార్షిక స్కాలర్‌షిప్‌ను ప్రకటించారు. ఈ మేరకు ఆ మొత్తాన్ని చెక్కు రూపేనా ఏయూ వైస్ ఛాన్స లర్ ఆచార్య జిపి రాజశేఖర్ కు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో మహారాజా విక్రం దేవ్ వర్మ ప్రతి ఏటా లక్ష రూపాయలు విరాళం ఇచ్చేవారని,దాన్ని కొనసాగింపుగా ఈ ఏడాది నుంచి ప్రతి సంవత్సరం లక్ష రూపాయలు సైన్స్ అండ్ టెక్నాలజీ కాలేజీకి విరాళం ఇస్తామని చెప్పారు. దాన్ని ఉత్తమ విద్యార్థులకు లేదా ఫెలోషిప్ కి వినియోగిస్తారని తెలిపారు. విద్యను ప్రజలకు అందించేందుకు, అభివృద్ధి కావడానికి గొప్ప సాధనంగా భావించిన దివంగత మహారాజు ఒక దార్శనికుడు అని చెప్పారు. మహారాజు ఒడిశా మరియు ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల లోనూ విద్యారంగ అభివృద్ధికి ఎన్నో దానాలు చేశారని, పెట్టుబడులు పెట్టారని తెలిపారు. పూర్వీకులు చూపిన గొప్ప మార్గంలో నడవడానికి తాను ప్రయత్నిస్తానని, వివిధ రంగాలలో విద్యను ప్రోత్సహించడంలో, అనేక మంది యువ ఔత్సాహికుల జీవితాలను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆంధ్ర యూనివర్సిటీ కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న వర్సిటీ రెక్టర్ ఆచార్య ఎం కిషోర్ బాబు, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్ వి ఆర్ రాజు మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయానికి మహారాజా విక్రమ్ దేవ్ వర్మ ఎంతో భూమిని త్యాగం చేశారన్నారు. ప్రతిష్టాత్మక విద్యా సంస్థను నిర్వహించడానికి భూమి నగదు రూపంలో మిగులు సంపదను విరాళంగా ఇచ్చిన నిస్వార్థ రాజు దివంగత రాజాధిరాజ మహారాజు విక్రమ్ దేవ్ వర్మ బహదూర్ అని కొనియాడారు. ఆయన వారసత్వానికి నివాళిగా మహారాజు కళింగ ఛారిటబుల్ ఫౌండేషన్ ఈ స్కాలర్‌షిప్‌ను అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జైపూర్ సంస్థానానికి చెందిన కిషన్ రాథోడ్, న్యాయవాది వజ్జిపర్తి శ్రీనివాస్, బిజెపి నాయకులు మూల వెంకట్రావు, క్రాంతి డిస్ట్రిబ్యూటర్స్ అధినేత వెంకట్ రెడ్డి, సైన్స్ కాలేజీ అధ్యాపకులు పాల్గొన్నారు.

# కీర్తి చక్ర అవార్డు గ్రహీత రామ్ గోపాల్ నాయుడుకు ఘన సన్మానం



**సంతబొమ్మాళి, జూన్ 28, మేజర్‌న్యూస్:** అత్యంత ధైర్య సాహసాలతో శత్రువులను తుద ముట్టించి భారతదేశ రక్షణ రంగంలో తనకొంటూ గుర్తింపు తెచ్చుకుని కీర్తి చక్ర అవార్డు పొందిన మల్ల రామ్ గోపాల్ నాయుడు రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచారని శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయకర్త తమ్మినేని సీతారాం వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్,వైఎస్ఆర్సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ “పేరాడ తిలక్” అన్నారు. భారతదేశ రక్షణ రంగంలో పనిచేస్తూ శత్రువులను తుదముట్టించిన సంతబొమ్మాళి మండలం నగిరి పెంట గ్రామానికి చెందిన మెజర్ మల్ల రామ్ గోపాల్ నాయుడు కు భారత ప్రభుత్వం ప్రకటించిన కీర్తి చక్ర అవార్డును రాష్ట్రపతి చేతులమీదుగా అందుకున్న సందర్భంగా శనివారం నగిరి పెంట గ్రామంలో రామ్ గోపాల్ నాయుడును ఘనంగా సన్మానించారు.వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ “పేరాడ తిలక్” ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో యువత రామ్ గోపాల్ నాయుడు ను ఆదర్శంగా తీసుకొని దేశ రక్షణ రంగంలో విశేష సేవలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రామ్ గోపాల్ నాయుడును, కుటుంబ సభ్యులను తమ్మినేని సీతారాం, ధర్మాన కృష్ణ దాస్, పేరాడ తిలక్ లతో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు దువ్వాడ వాణి, పాల వసంత రెడ్డి, దుబ్బ వెంకటరావు, ఎంపీపీలు మేరుగ అప్పారావు, నడుపూరు శ్రీరామమూర్తి, వైయస్సార్సీపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి యర్ర చక్రవర్తి, వైఎస్ఆర్సిపి నాయకులు కెల్లి జగన్నాయకులు, సుగ్గు రామిరెడ్డి,సంపతిరావు హేమసుందర్రాజు,ఎన్ని మన్మధరావు, నక్క భీమారావు, పొందల రామకృష్ణ, కోత సతీష్, మార్పు నాగభూషణరావు, నక్కిట్ల నరేష్, సిమ్మ సోమేశ్, సూరడ వెంకటేష్, సూరాడ రాజారావు, మల్ల రాజు, రాములమ్మ,కొన్న శ్రీరాములు, వాడాల దుర్గారావు, సీతారాం,పోలాకి మోహనరావు చిన్ని జోగారావుయాదవ్, కనితి నారాయణమూర్తి, సర్లాన బైరాగి, అంబోడి విష్ణు, బొంగి హనుమంతరావు, బగాది దివాకర్, జనార్దన్ రెడ్డి అంగ మల్లేసు, అట్టాడ అప్పన్న,ఉప్పాడ లోకనాథం పలువురు సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

## - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల ముత్యాలు




**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 28, మేజర్‌న్యూస్:** దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సంఘాల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల ముత్యాలు అన్నారు. శనివారం స్థానిక విజయా రెసిడెన్సీ హాలులో మత్స్యకారుల జిల్లా సమావేశం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న మత్స్యకారులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని అన్నారు. మత్స్యకారుల సమస్యలు పరిష్కారానికి అంతా ఐక్యతగా పోరాడాలని పిలుపునిచ్చారు. మత్స్యకారుల సంక్షేమానికి మంజూరైన కేంద్ర నిధులను తక్షణమే వినియోగించాలని డిమాండ్ చేశారు. మత్స్యకారుల భరోసా లో రేషన్ కార్డులో ఒకరికే పథకం అమలు చేస్తున్నారని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి అందరికీ లబ్ది చేకూరేలా పోరాడాల్సి ఉందని అన్నారు. మత్స్యకార జీవనభృతిని రెట్టింపు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మత్స్యకారుల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. జిల్లా అధ్యక్షుడు గురునాధరావు మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలో ఉపాధి కోల్పోయిన కుటుంబాలలో యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు నడికుదుటి అర్జున్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మత్స్యకార సంఘాలను ఏర్పాటు చేసుకుని తమ సమస్యల్ని రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకురావాలని అన్నారు. సంఘాలు ఐక్యతగా ఉన్నపుడే మన సమస్యలను పరిష్కరించుకోగలమని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యకార సంఘ నాయకులు సిరసపల్లి ఆదిబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.